VISALAANDHRA, VIJAYAWADA Phone 637ు

ఉదయం

* * Regd No. H. 203

విశాలాంధ్ర

702367

సంపుటి 16, సంచిక 121] విజయవాడ 24—7—1966 ఆదివారం [8 పేజీలు 15 పై.



అనుభవజ్ఞులయిన పనివారలతో యింటిని మరపించే
రుచి, శుచి గలిగిన మిలిటరీ భోజన హోటల్
హోటల్ నవయుగ
— మిలిటరీ భోజన విశ్రాంతి భవనము —
బస్ స్టాండు వద్ద :: ఏలూరురోడ్ :: విజయవాడ-2
స్పెషల్ క్లాస్ మాప్రత్యేకత
ప్రొపయిటరు : పి. రామారావు

హైద్రాబాద్ లాఠీఛార్జిపై ప్రభుత్వం తలపెట్టిన విచారణ వట్టి బూటకం

ముఖ్యమంత్రికి శ్రీ రాజశేఖరరెడ్డి లేఖ

(విశాలాంధ్ర విలేకరి)

హైద్రాబాద్, జూలై 23

జూలై 6 న అమెరికా వ్యతిరేక ప్రదర్శన హైద్రాబాద్‌లో జరిగిన సందర్భంగా పోలీసులు వివక్షితారహితంగా లాఠీఛార్జి చేసిన సంఘటనపై విచారణ జరుపుతామని ప్రకటించి, ప్రభుత్వం ఆచరిస్తున్న కపట నాటకాన్ని విమర్శిస్తూ ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ యస్. రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రికి ఒక లేఖ వ్రాశారు.

శ్రీ రాజశేఖరరెడ్డి ఆ లేఖను నేడిక్కడ పత్రికలకు విడుదల చేశారు. ఆ లేఖలో శ్రీ రాజశేఖరరెడ్డి ఇలా పేర్కొన్నారు:

"జూలై 8 న జరిగిన లాఠీఛార్జిపై ప్రభుత్వం విచారణకు ఏర్పాటు చేసింది. జూలై 26 న లెంకల కార్యదర్శి ఎదుట హాజరు కావలసిందిగా కోరుతూ రాష్ట్ర హోం మంత్రిత్వశాఖ సహాయ కార్యదర్శి నాకు ఒక వర్తమానం పంపారు.

ఈ విచారణ ఒక తంతుగం మాత్రమేనని, లాఠీఛార్జికి గురైన వారిని మరింత అవమాన పరచేందుకే ఈ విచారణ అనేది తేటతెల్లమౌతోంది. హోంమంత్రిత్వశాఖ అధికారి ముందు నన్ను హాజరు కావలసిందిగా పంపే వర్తమానంలో నైతం, ప్రదర్శకులను ముందుకు రానీయకుండా అరికట్టే నిరాదర్శంగా కొద్దిపాటి తోపులాట మాత్రం జరిగిందనే పోలీసులకు కథనాన్ని తిరిగి వల్లించవలసిన అవసరంఉందని హోంశాఖ సహాయ కార్యదర్శి భావించారు.

పోలీసులకు ప్రచారంలోపెట్టిన ఈ వన్నె అబద్ధాన్ని విచారణకు పూర్వమే వాస్తవమని పరిగణిస్తున్నప్పుడు, దీన్ని కప్పిపుచ్చేందుకు తప్పితే, విచారణ ఏర్పాటు చేయడంలో మరో కారణం కన్పించటంలేదు.

కనుక ఈ విచారణ తతంగంపట్ల తీవ్ర నిరసన తెల్పుతూ, ఈ విచారణలో భాగస్వామిని కావటానికి నిరాకరిస్తున్నాను.

వియత్నాం సమస్యపై నోరుమెదపవద్దని భారత ప్రభుత్వానికి స్వతంత్రపార్టీ సలహా

మద్రాసు, జూలై 23

వియత్నాం నుండి అమెరికా సేనలు వైదొలగితే, 'కమ్యూనిస్టుపార్టీ దురాక్రమణ' పెచ్చు పెరిగే ప్రమాదం కలదని గట్టేలు మెయికూ స్వతంత్రపార్టీ కేంద్ర పార్లమెంటరీ బోర్డు నే దిక్కుత ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

ఈ పరిస్థితి దృష్ట్యా ఇటీవల భారత ప్రభుత్వం చేసిన తాజా ప్రతిపాదనలు, తెలియజెప్పుచు నూచనలని ఈ తీర్మానంలో ఆరోపించారు.

"దక్షిణ వియత్నాంను కమ్యూనిస్టులు, వారి మిత్రులు, దయాదాక్షిణ్యాలకు వదలి అమెరికా తన సేనలను ఉపసంహరించుకుంటే, అనివార్య స్వాతంత్ర్యానికి, భారత దేశ స్వాతంత్ర్యానికి భంగం వాటిల్లి గలదంటూ" వియత్నాం స్వాతంత్ర్య పోరాటాన్ని నిందిస్తూ, అమెరికా సామ్రాజ్యవాదాన్ని బలపరుస్తూ స్వతంత్రపార్టీ నాయకులు తీర్మానాన్ని చేశారు.

ప్రస్తుత పరిస్థితుల్లో, అగ్రరాజ్యాలకు వారివారి అంతర్జాతీయ, సైనిక విధానాలలో సలహాలు ఇస్తూవారని భారత ప్రభుత్వానికి హితబోధచేస్తూ తీర్మానించారు.

కాశ్మీర్‌లో మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ నుండి రాజీనామాలు

కమ్యూనిస్టు పార్టీలో చేరిక

జమ్ము, జూలై 23

కాశ్మీర్‌లో మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీకి అనుబంధంగా ఉన్న డెమొక్రటిక్ కాన్ఫరెన్సుకు చెందిన మరో 70 మంది కార్యకర్తలు భారత కమ్యూనిస్టుపార్టీలో చేరారు. గత నెలలో 125 మంది మార్క్సిస్టులు భారతకమ్యూనిస్టుపార్టీలో చేరారు.

కమ్యూనిస్టు పార్టీ కన్వీనర్ శ్రీ హరి శర్మ దోగ్రా ఈ విషయమై పత్రికలవారికి తెలుపుతూ డెమొక్రటిక్ కాన్ఫరెన్సుకు చెందిన నాయకులు అనుసరిస్తున్న అవకాశవాద రాజకీయాలు ఆ పార్టీ కార్యకర్తలలో నిస్పృహలు కల్గిస్తున్నదని అందుచేతనే వారు ఈ సంస్థను వదలివేస్తున్నారనీ అన్నారు. డెమొక్రటిక్ కాన్ఫరెన్సు నాయకులు అబ్దుల్లా అనుయాయులలోను పాక్ అనుకూల వాదులతోను చేతులు కలుపుతున్నారని. కానిఅదే సమయంలో అనేక యేళ్లుగా తమను సామ్రాజ్యవాద ఏజంట్లుగా పిలుస్తున్నారనీ అన్నారు.

సర్వ సైన్యాధ్యక్షుని యింటి ఎదుట 10 వేల మంది ఉద్యోగుల ప్రదర్శన

సాయుధ దళాల కేంద్ర కార్యాలయ ఉద్యోగుల తగ్గింపు ప్రతిపాదనకు నిరసనగా

న్యూఢిల్లీ, జూలై 22

సాయుధ దళాల కేంద్ర కార్యాలయ పౌర ఉద్యోగుల సిబ్బందిలో 10 శాతం ఉద్యోగులను తగ్గించాలన్న నిర్ణయానికి వ్యతిరేకంగా 8 వేలమంది, సాయుధ దళాల కేంద్ర కార్యాలయాల పౌర ఉద్యోగులు సర్వ సైన్యాధ్యక్షుడు జనరల్ పి పి. కుమార మంగళం నివాసగృహం ముందు నేటి వాల్రి ప్రదర్శన జరిపారు.

ఈ నిర్ణయం వచ్చే అగస్టు నెల మొదటి తేదీ నుండి అమలులోకి వస్తుంది. ఈ విషయంపై ఉద్యోగుల సమస్యలు యింతకు పూర్వం నివేదించిన మెమొరాండాకి జనరల్ కుమారమంగళం నుండి మౌనంతో జవాబు రాలేదని. సాయుధదళాల కేంద్ర కార్యాలయ ఉద్యోగుల సమస్యల అధ్యక్షుడు శ్రీ టి. కె. నాగ్ చౌధురి అన్నారు.

ఈ సాయంత్రం జరిగిన ఉద్యోగుల సమస్యల సమావేశంలో ఈ ప్రదర్శన జరపాలని నిశ్చయించారు.

ఉద్యోగుల తగ్గింపు ప్రక్రియను వ్యతిరేకిస్తున్నామని సర్వసైన్యాధ్యక్షులకు తమ మెమొరాండాలని జవాబు యిచ్చారనీ. యిది చాలా సంక్షిప్తంగా వుందనీ, ప్రక్రియను వ్యతిరేకిస్తూ అంటే యేమిటో ఆయన వివరించలేదని శ్రీ చౌధురీ అన్నారు

అత్యవసర కాలంలో, ఉద్యోగులు మెరుగైన ప్రతిఫలం నాశించకుండా పని చేశారనీ, చౌధురీ అన్నారు.

సైన్యంలో కొత్త స్థానాలను సృష్టించడమూ వున్నారనీ, కేంద్ర కార్యాలయ ఉద్యోగ కోసం యేమని చేయకుండలేదని ఆయన అన్నారు.

ఉద్యోగులను తగ్గించాలన్న నిర్ణయం 'పక్ష పక్షమైన' నిర్ణయమనీ, ఏవిధంగా గమనించడంగాని నిష్పక్షం చేశారని. కాదు కొత్తగా, సర్వ సైన్యాధ్యక్షులకివ్వబడిన మెమొరాండంలో తెలియజేశారు.

అఖిల భారత రేపు కార్మికుల విజయం

సమ్మె నోటీసు ఉపసంహరణ

బొంబాయి, జూలై 22

బోనసుకు బదులుగా, ఉచిత వేతనాన్ని సాధించడం ద్వారా రేపు కార్మికులు చరిత్రాత్మకమైన జయాన్ని సాధించారని అఖిల భారత రేపు కార్మికుల సమాఖ్య కార్యదర్శి డా॥ కాంతి పడేల్ నేడిక్కడ చెప్పారు.

శ్రీ కాంతి పడేల్ నేడిక్కడ ప్రకటనయిస్తూ కేంద్ర మంత్రులను, సమాఖ్య నాయకులను పర్వ ఢిల్లీలో జరిగిన చర్చలలో, విద్య అల వెన్సు యివ్వాలన్న డిమాండ్ పరిష్కరించబడినదనీ, ఆయన అన్నారు. ఉద్యోగ పరిమాణ సమస్యలు గూడా సమీపిస్తే బదులాయి అయన అన్నారు.

అగ్నిగుండాలు రాగి గనులను అమెరికాకు ధారాదత్త యత్నం

న్యూఢిల్లీ, జూలై 22

ఆంధ్రలో అగ్నిగుండాల పద్ధతిలోపెట్టిన రాగి గనుల త్రవ్వకం పథకాన్ని అమెరికాకు ధారాదత్తం చేయడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది

ఈ పథకంలో నూటికి 51 వంతులు వాటాలు యిచ్చి, కొన్నేండ్లపాటు పూర్తిగా యాజమాన్యాన్ని అప్పగిస్తే, ఈ పథకానికి సహాయం చేయడానికి ఒక అమెరికా కంపెనీ సంసిద్ధత ప్రకటించిందని కేంద్ర గనుల లోహాలశాఖ

(మిగతా 2 వ పేజీలో)

పంజాబ్ లో 327 మంది దొంగ వ్యాపారుల అరెస్టు

చండీఘర్, జూలై 22

పంజాబ్ రాష్ట్రంలో ఇంతవరకు పోలీసులు మొత్తం 327 మంది దొంగ వ్యాపారులను, అక్రమ లాభార్జనపరులను, దొంగ నిల్వదారులను, కల్తీవ్యాపారులను అరెస్టు చేశారు.

దొంగ వ్యాపారులపై యింకా పోలీసులు దాడులు జరుపుతూ అరెస్టులు చేస్తూ నే వున్నారు.

లక్నోలో విద్యార్థులతో పోలీసుల సంఘర్షణ

లక్నో, జూలై 23

సమ్మెచేస్తున్న రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల కోర్కెలను బలపర్చుతూ లక్నో యూనివర్శిటీ విద్యార్థులు నేడు సమ్మె చేశారు. విద్యార్థులకు, పోలీసులకు నేడు మూడుసార్లు ఘర్షణలు జరిగాయి.

గత తొమ్మిది రోజులుగా ఉత్తర జిల్లా జిల్లాగా బయలుదేరి వీధులలోకి ప్రదర్శనలో రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు సాగి వస్తున్న నిరవధిక సమ్మెను బలపర్చుతూ లక్నో యూనివర్శిటీ విద్యార్థులు నేడు సమ్మె చేయాలంటే పరిస్థితి మరింత తీవ్రస్థాయికి చేరింది.

విద్యార్థులను పోలీసులను నేటికిమధ్యాహ్నం మూడుసార్లు ఘర్షణలు జరిగాయి.

ప్రభుత్వపు రోడ్డు రవాణా బస్సులపై విద్యార్థులు రాళ్ళు రువ్వుతున్నారని ఆయిన బస్సులను నష్టం కల్గించారని పోలీసులు ఆరోపిస్తున్నారు.

యూనివర్శిటీ ఆవరణనుంచి విద్యార్థులు ప్రభుత్వోద్యోగుల కోర్కెలను బలపర్చుతూ నినాదాలు చేస్తూ వచ్చారు. అప్పుడు 144 వ సెక్షన్‌ను వారు లక్ష్యపెట్టలేదు.

విద్యార్థులు జిల్లా మెజిస్ట్రేట్ గృహం ముందు పెద్ద సమూహంగా ఏర్పడ్డారు. ప్రజలుకూడా విద్యార్థులతో కలిశారు. సాయుధ పోలీసులు విద్యార్థి సమూహాన్ని చెదరగొట్టారు కొంతమంది విద్యార్థులను అరెస్టు చేశారు.

ఆ ప్రాంతంలోని షాపులన్నీ మూసివేయబడివున్నాయి. సాయుధ పోలీసులు వీధులలో హడావిడిగా గస్తీ తిరుగుతున్నారు.

ఉత్తరప్రదేశ్ ఉద్యోగులపట్ల సర్వత్రా సంఘీభావం

సానుభూతి సమ్మెకు విద్యార్థుల నిర్ణయం

లక్నో, జూలై 23

నేటికి తొమ్మిదిరోజులుగా సాగుతున్న ఉత్తరప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల సమ్మెను బలపరుస్తూ రాష్ట్ర విద్యార్థులు, ఉపాధ్యాయుల సంస్థలు సానుభూతిదర్శను పాటించటానికి నిశ్చయించాయి ఈ సందర్భంగా, రేపు సార్వత్రిక సమ్మెను జరపడానికి లక్నో విశ్వవిద్యాలయ విద్యార్థులు నిశ్చయించారు.

లక్నో విశ్వవిద్యాలయ విద్యార్థుల సమావేశం నిన్న జరిగింది. రేపు హర్తాల్ జరుపవలసిందిగా, వ్యాపార సంస్థలను, సినిమా ప్రదర్శనలను విద్యార్థులు విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య జూలై 25 లోపల యేదైనా ఒప్పందం కుదరక పోయినట్లయితే రాష్ట్రంలోని అన్ని విద్యా సంస్థలలోని విద్యార్థులు ఒకరోజు సమ్మె జరుపగలరని ఉత్తరప్రదేశ్ విద్యార్థుల కార్యాచరణ సంఘ అధ్యక్షుడు శ్రీ సత్యదేవ్ త్రిపాఠి నేడు ప్రకటించారు. జూలై 25 లోపల రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల సమస్యపై ఒప్పందం కుదరకపోతే యే పద్ధతులు తీసుకోవాలో నిశ్చయించడానికి జూలై 24 న రాష్ట్ర ఉపాధ్యాయుల కార్యాచరణ సంఘం లక్నోలో సమావేశమవుతుందని ఉత్తర ప్రదేశ్ విశ్వవిద్యాలయ కళాశాలల ఉపాధ్యాయ సమాఖ్య ప్రధాన కార్యదర్శి డా॥ ఆర్. కె. అవస్తి నేడిక్కడ తెలిపారు.

ఈ సమస్యను తప్పించడానికి ఉత్తర

(మిగతా 7 వ పేజీలో)

"ఏం గురూయ్. ఇలా వచ్చావ్?"

"దిత్తం! రాబోయేవి ఎలక్షన్ రోజులు గదా. తమరు కాస్త దయ చేసి పార్టీ టిక్కెట్టిస్తే, తమరిపేరు నిలబెట్టుకోటానికో కాలేజీ, అస్పత్రో కట్టించి, వీధికో విగ్రహం నిలబెట్టించి....."

"కాంగ్రెసు విధానాలకే కట్టుబడి వుంటాను"

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీకి ప్రధానమంత్రి శ్రీమతి గాంధీ హామీ

న్యూఢిల్లీ, జూలై 2

కాంగ్రెస్ ప్రకటించిన విధానాలకనుగుణంగా ప్రభుత్వం కట్టుబడి వుంటుందని. ఆ విధానాలనుంచి దూరం కావడం గాని, వాటిని సవరించడం గాని జరగదని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు కాంగ్రెస్ పార్లమెంటరీకి హామీ నిచ్చారు.

రూపాయి విలువ తగ్గింపువంటి చర్యలు తప్పనిసరియైనవని, ఈ చర్యలపై తీవ్ర ఏమర్పులు రాగలవని ప్రభుత్వానికి తెలుసునని, అయినా విదేశీ దురాక్రమణ, అనావృష్టి, విదేశీ సహాయం తగ్గింపువంటి వాటివల్ల ఆర్థికరంగంలో ఏర్పడిన చిక్కుల దృష్ట్యా ఈ చర్యలు తప్పనిసరి అయినవని ఆమె సమర్థించుకొన్నారు.

పనం అటుఇటూ మొగ్గుతూంటా, కష్టాలను ఎదుర్కొంటారని. పన కార్యమేక పనం నిలబడడానికి గట్టి ప్రయత్నం చేయాలనీ ఆమె అన్నారు.

పనలను ఎదుర్కొంటున్న కష్టాలు సంక్లిష్టమైనవని. అయినప్పటికీ అవి అధిగమించ రానంత పెద్ద కష్టాలేమీ కావని ఆమె అన్నారు

నేటి కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ సమావేశంలో ప్రసంగిస్తూ ఆమె తాను వారిలో సంప్రతిస్తూ సలహాలివ్వగలనని మాత్రం తెలిపారు.

నిన్నటి కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో సభ్యులు చేసిన నిర్మాణాత్మక సూచనలను తాను సమగ్రంగా పరిశీలిస్తానని ఆమె అన్నారు.

అంతకుముందు 10 నిముషాలసేపు జరిగిన పార్టీ కార్యవర్గ సమావేశంలో శ్రీమతి గాంధీ ప్రసంగిస్తూ భారతదేశం స్వశక్తిపై ఆధారపడి, ఆర్థికాభివృద్ధి సాధించాలనీ శ్రీ హనీ. సి. మజూర్. శ్రీ రఘుమాలని గారు చేసిన సూచనలతో తాను ఏకీభవిస్తున్నానని తెలిపారు. ప్రసంగంలో భారతదేశ ప్రయోజనాలకి అనుగుణంగా పనిచేయడం మాత్రమే మార్గమని ఆమె అన్నారు.

సోవియట్ సహాయం

నాల్గవ పంచవర్ష ప్రణాళికకు సోవియట్ ప్రభుత్వం రు.330 కోట్లు సహాయం చేస్తుందని ఆమె వెల్లడించారు.

కేంద్ర ప్రభుత్వంపై అవిశ్వాసతీర్మానం

శ్రీ హిరేన్ ముఖర్జీ తీర్మానానికి ప్రథమస్థానం

న్యూఢిల్లీ, జూలై 22

కేంద్ర మంత్రి వర్గంపై పార్లమెంటులో కమ్యూనిస్టు పక్ష నాయకులు శ్రీ హీరేన్ ముఖర్జీ ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానానికి ప్రథమస్థానం లభించినట్లు తెలుస్తున్నది.

రూపాయి విలువ తగ్గింపును నిరసనగానూ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక చర్యలను నిరసనగా ఇంధనధరల ప్రభుత్వంపై అవిశ్వాసం ప్రకటించడానికి ఈతీర్మానం ఉద్దేశించింది.

పార్లమెంటులోని వివిధ ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానాల ప్రతిపాదనలను నోటీసులిచ్చాయి.

స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ మసానీ ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానానికి ద్వితీయ స్థానం లభించింది.

శ్రీ హిరేన్ ముఖర్జీ ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానం చర్చకు రావోయేముందు నానే ప్రభుత్వం దేశ ఆర్థిక పరిస్థితి గురించి ఒక తీర్మానాన్ని సభలో ప్రతిపాదించడానికి ప్రయత్నిస్తున్నట్లుతెలియజేయబడుతున్నది

వాతావరణ సూచన

25 వ తేదీ సాయంత్రం వరకు వాతావరణ సూచన: కోస్తా ఆంధ్ర ప్రాంతంలోను, తెలంగాణాలోను, నెలకొని ఉరుములతో వానలు ప్రదేశంపల్ల ఒక మోస్తరు వర్షాలు గాని లేక భారీవర్షాలుగాని పడవచ్చు.

రాయలసీమ జిల్లాలలో ఒక మోస్తరు వర్షాలుగాని, లేక ఉరుములతో కూడిన జల్లులు గాని సంభవం.

అవిశ్వాస తీర్మానంపై స్వతంత్రపార్టీ వెనుకంజ

రూపాయి విలువ తగ్గింపుపై చర్చ చాలునని మసానీ

మద్రాసు, జూలై 32

కేంద్ర మంత్రివర్గంపై కమ్యూనిస్టుపార్టీ ప్రతిపాదించనున్న అవిశ్వాస తీర్మానాన్ని బలపరచకూడదని, అదే సమయంలో తాము నోటీసు ఇచ్చిన అవిశ్వాస తీర్మానాన్ని ఉపసంహరించుకోవాలని, స్వతంత్రపార్టీ నిర్ణయించుకున్నది

ఇక్కడ రెండురోజులుగా జరుగుతున్న స్వతంత్రపార్టీ కేంద్ర పార్లమెంటరీబోర్డు సమావేశంలో ఈ నిర్ణయాన్ని తైకొన్నారు.

కమ్యూనిస్టుపార్టీ ప్రతిపాదించే అవిశ్వాస తీర్మానంపై జరిగే ఓటింగ్‌లో స్వతంత్రపార్టీ సభ్యులు వాకౌటవుతారు ఈ సమావేశంలో నిర్ణయించారు.

ఈ నిర్ణయాన్ని పత్రికా విలేకరులకు వివరిస్తూ, దేశంలోని ఆర్థిక పరిస్థితిపై ఒక తీర్మానాన్ని ప్రభుత్వమే ప్రతిపాదిస్తూ రూపాయి విలువ తగ్గింపు, దాని పరిణామాలపై చర్చకు అవకాశం కల్గించనందువల్లా. ఎన్నికలలో కాంగ్రెసును ఓడించాలన్నది స్వతంత్రపార్టీ లక్ష్యమై ఉన్నందున, ఎవరో ప్రమేయపెట్టే అవిశ్వాస తీర్మానాన్నైనా బలపరచటం అప్రస్తుతం అని స్వతంత్రపార్టీ భావిస్తున్నదని. పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ మసానీ చెప్పారు.

దేశ ఆర్థిక పరిస్థితిపై ఆర్థిక మంత్రి ప్రతిపాదించనున్న తీర్మానానికి, రూపాయి విలువ తగ్గింపు, దాని పరిణామాలపై తమపాత్రి వైఖరిని వివరిస్తూ, సవరణను ప్రతిపాదించగలమని శ్రీ మసానీ చెప్పారు. ప్రస్తుత సంక్షోభం నుండి దేశాన్ని రక్షించేందుకు తమ పార్టీ సభ్యులు నిర్మాణాత్మకమైన చర్యలను సూచించగలరని ఆయన అన్నారు.

అధికార తీర్మానంపై జరిగే చర్చలో, అన్ని పార్టీల సభ్యులు తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వెల్లడించే అవకాశం కల్గిస్తామని. ఆ చర్చ సంతృప్తికరంగా ఉండగలదని తన వాదన అభిప్రాయపడుతున్నట్లు ఆయన చెప్పారు.

ఆయన ఇంకా ఇలా తమ నిర్ణయాన్ని సమర్థించుకొన్నారు.

"రూపాయి విలువ తగ్గింపుపై నిజమైన చర్చ జరగాలని మా పార్టీ కోరుతున్నది. ప్రభుత్వంవల్ల పొల్యానం, లేక అవమానం అనే ప్రశ్నలు మంచి చర్చ జరుగుతూ పాడుచేస్తాయి.

నాటు వైద్యులు చేస్తున్న శస్త్ర చికిత్స

స్వతంత్రపార్టీ దృక్పథంలో రూపాయి విలువ తగ్గింపు అనేది శస్త్ర చికిత్స. మా అభ్యంతరమల్లా ఇది నాటు వైద్యులు చేస్తున్న శస్త్ర చికిత్స అని మాత్రమే అన్నారు శ్రీ మసానీ.

అవసరం వుంటే రూపాయి విలువను తగ్గించటంలో తప్పులేదు. అయితే ఆ పని నిపుణులతో చేయాలి. ఒక 'పెద్ద ప్రభుత్వం' తన కరెన్సీ విలువను తగ్గిస్తే, అప్పుడు దేశానికి నష్టం అని అయన అన్నారు.

అమాయక ప్రజలపై అమెరికా అగ్ని వర్షం

ఉత్తర వియత్నామ్‌పై జాన్సన్ ముఠా ఘాతుక చర్యలు

సింగపూర్, జూలై 23

హనోయి నగర పరిసరాలపై అమెరికా జరుపుతున్న విమానదాడులలో రసాయనిక బాంబులను ఉపయోగించిందని, మానవ హత్యాకాండకు అమెరికన్ సామ్రాజ్యవాదులు పాల్పడుతున్నారని ఉత్తర వియత్నామ్ విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రకటించింది.

జనసమ్మర్దం హెచ్చుగల ప్రాంతాలపైనా, ఇరిగేషన్ ప్రాజెక్టులపైనా, ఫ్యాక్టరీలపైనా అమెరికా విమానాలు దాడులు చేస్తున్నదని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ఇటీవల అమెరికా జరుపుతున్న విమాన దాడులు ప్రధానంగా నగరాలు, ఎర్రకాలువ, జనసమ్మర్దంగల ప్రాంతాలు, పొలాలు, అనుపత్రాలు, ఆనకట్టలు, ఫ్యాక్టరీలు మున్నగువాటిని నాశనం చేయడానికి ఉద్దేశించబడినవని ఆ ప్రకటనలో పేర్కొనబడింది.

గత అయిదురోజులలోను అమెరికన్లు 100 పాఠశాలలను, 30 వంతెనలను, 230 పగోడాలను నాశనం చేశారు.

యుద్ధాన్ని మొత్తం ఇంతోటైనా రాజ్యాలన్నింటికీ విస్తరింప చేయాలన్న కుట్రను అమెరికనులు పన్నారు. ఫామోసాలోని సైనిక స్థావరాలను అమెరికా బలపరచరం చేయాలంటున్నది. మొత్తం ఆగ్నేయాసియా యుద్ధపుశ్చాలలలో ముందెత్తడానికి అమెరికన్ సామ్రాజ్యవాదులు ప్రయత్నిస్తున్నారని కూడా ఈ ప్రకటనలో హెచ్చరించారు.

సోషలిస్టు రాజ్యాలు, శాంతి ప్రియదేశాలన్నీ కలసి, అమెరికన్ సామ్రాజ్యవాదుల దురాక్రమణ దుర్మార్గపు ముఠా కుతంత్రాలను ఖండించాలని ఈ ప్రకటనలో విజ్ఞప్తిచేశారు.





మన రాజకీయాలు

రూపాయి విలువే కాదు, జాతివిలువే తగ్గించిన ప్రధాని

శ్రీమతి ఇందిరాగాంధీ భారత ప్రధాన మంత్రి పదవి స్వీకరించి నేటికి సరిగ్గా అయిదు నెలలు. ఈ కాలంలో తానేమీ సాధించాను, లేక సాధించలేక పోయాను అని ఆమె పునరాలోచించుకో గలదో లేదో తెలియదు. అది ఆమెకు సంబంధించిన వ్యక్తిగత విషయం. కాని ప్రజలు మాత్రం తప్పక ఆలోచించి తీరవలసినదనే ఆలోచిస్తున్నారు.

ఇందిరాగాంధీ ప్రభుత్వంచేసిన ప్రమాదకర నిర్ణయాలలో అతి ముఖ్యమైనది రూపాయి విలువతగ్గింపు. ఈనిర్ణయంఫలితంగా కేవలం రూపాయి విలువమాత్రమేకాదు, భారత ప్రభుత్వంవిలువే తగ్గిపోయింది. భారతదేశ గౌరవ ప్రతిష్టలకు, ఆర్థిక వ్యవస్థమూల సూత్రాలకు శిరచ్ఛేదనం జరిగింది.

ఈ నిర్ణయంవల్ల ఏర్పడుతున్న దుష్ఫలితాల సంగతి అటా ఉంచి ఆసలీ నిర్ణయం జరిగిన పద్ధతి అత్యంత ఆందోళనకరం. రెండు నెలలక్రితం ఆలోక్ మెహతా అమెరికాకు వెళ్ళినప్పుడే "మాట"యిచ్చి, బహుశా ఆ మాటనుతోటి సహచరులందరికీకూడా చెప్పక, ఆకస్మాత్తుగా పార్లమెంటు వాయిదా పడిన మీదట అర్ధరాత్రి వేళ చేసిన నిర్ణయమిది. కనుకనే ఇదొక కుట్ర.

రూపాయి విలువ తగ్గింపువలన మన ఎగుమతులు పెరుగుతాయని, ఏవేవో దానవలను ప్రభుత్వవర్గాలు మొదట్లో చేశాయి. ఇప్పుడా వాదనలను, వారి అనుచరులు నైతం నమ్మటం లేదు. రూపాయి విలువ తగ్గింపు తర్వాత నూడుకోట్ల మేరకు ఎగుమతులు తగ్గిపోయాయని, కేంద్రప్రభుత్వ వాణిజ్య శాఖవారే వెల్లడించారు.

"రూపాయి విలువను తగ్గించకపోతే మేము సహాయం చేసేదిలేదని అమెరికా చెప్పింది. అమెరికా సహాయం లేకపోతే మనకు గడవదు. కనుక రూపాయివిలువ తగ్గించాము" అని ఆలోక్ మెహతా ఉన్న సంగతికాస్తా కాంగ్రెసు కార్యవర్గ సమావేశంలో వెల్లడించారు. అమెరికా ఆదేశం మేరకే ఈ నిర్ణయం జరిగిందనే వాస్తవం రూఢిఅయింది.

ఇంకా ఏమైనా అనుమానాలు ఉన్నవారికి మాజీ ఆర్థికమంత్రి టి. టి. కె. వెల్లడించిన విషయాలు కనువిప్పు. తాను ఆర్థికమంత్రిగా ఉండగా రెండుసార్లు అమెరికా ఈ కోర్కె వెలిబుచ్చిందని, రెండుసార్లు తాను నిరాకరించానని ఆయన అన్నారు. ఆ కొందరోనే టి. టి. కెను తొలగించ వలసిందిగా అమెరికన్లు పట్టుపట్టడం, అందుకు మాజీ ప్రధాని కాస్త లొంగిపోయి టి. టి. కె. రాజీనామాను ఆమోదించటం విదితమే.

కాంగ్రెసు కార్యవర్గ సమావేశంలో, రూపాయి విలువ తగ్గింపువల్ల గట్టి విమర్శలు వచ్చాయి. దాంతో ఆ నిర్ణయాన్ని సమర్థించే వర్గాలు ఇరకాటంలో పడ్డాయి. ఈ నిర్ణయాన్ని మొదట్లో సమర్థించిన వర్గాలు ఇప్పుడు కొత్తరకం వాదనలు చేస్తున్నాయి. టైమ్స్ ఆఫ్ ఇండియా పత్రిక జూలై 22 సంపాదకీయంలో ఇలా వ్రాసింది.

అమెరికా దాస్యత్వం అనివార్యమనే ధోరణి

"అమెరికాకు లొంగిపోయి ఈ పనిచేశాము అని ప్రభుత్వం బహిరంగంగా ప్రకటనలు చేయాలని టి. టి. కె, ఉద్దేశమా? విషయమేమంటే, అట్టిలొంగుబాటు ప్రస్తుత ఆర్థికపరిస్థితి దృష్ట్యా అనివార్యం. కనుక గప్‌చిప్‌గా ఊరుకోవటం శ్రేయస్కరం. పత్తిడికి లొంగిపోవటం దేశానికి అప్రతిష్ట అనుకుంటే, లొంగిపోక తప్పదని గుర్తించలేకపోవటం అప్రతిష్ఠాకరం కాదా?"

గుత్తవర్గాలు, వారికి ప్రాతినిధ్యం వహించేవారు ఏ ఉద్దేశంతో రూపాయివిలువ తగ్గింపు నిర్ణయాన్నిబలపరచారో, వైయాఖ్యలనుబట్టి తెలుస్తున్నది. అమెరికా పంచన చేరకతోటే, చేరానికి కుష్ఠుత్తు లేదని వారి ధోరణి. ఆ జంగేడేలో సుఖ్యం దప్పనగా జరగాల్సింపోయి, ఈ అల్లరేమిటి? అని వారికి బాధగా వుంది.

ఒక తెలుగు దినపత్రిక ఇలావ్రాసింది:

"రూపాయి తగ్గింపు అమెరికాకు దాస్యం బోనా కాదా అనే సమస్య శుద్ధ అప్రస్తుతం... మూర్ఛ సూచించినట్లు వేతనస్తంభనం ఇప్పుడు కర్తవ్యం".

గుత్తవర్గాలకు ప్రాతినిధ్యం వహించే మరొక ఇంగ్లీషు దినపత్రిక ఇలా వ్రాసింది.

"ఇక ఇప్పుడు వేతనాలను స్తంభింప చేయాలి, ధరలను స్తంభింప చేయటంకంటె ఇది తెలిక. ఏమంటే, ఒక్క కార్మికుల 'సహకారం' ఉంటే చాలు ఇది జరిగిపోతుంది. ధరలను స్తంభింప చేయాలంటే ఉత్పత్తిదారులు, కార్మికులు, వినిమయదారులు, మొత్తం జనాభా సహకారం ఉంటే గాని సాధ్యం కాదు."

కార్మిక మధ్యతరగతి ప్రజల వేతనాలపై దాడికి సన్నాహం

పై వ్యాఖ్యలో 'సహకారం' అనే మాటకు అర్థం 'హోని'.

కార్మిక, మధ్యతరగతిప్రజలు ఏమైతేనేమి? ధరలు పెరిగి, జీవితాలు గడవక నానాయాతనలు పడితేనేమి? ముందు వారి వేతనాలు స్తంభింప చేయండి. ధరలను స్తంభింప చేయటమంటే, గుత్తవర్గాల లాభాలకు పరిమితి విధించటం, కనుక ఆ పని మాత్రం చేయవద్దు.

నూటికి నూరుపాళ్ళు స్వార్థంతప్ప మరొక ఆలోచనలేని పెట్టుబడిదారీ వర్గాలు చెప్పే సలహా ఇది.

ఈ వర్గాలే, రూపాయి విలువ నిర్ణయాన్ని మొదటినుండీ సమర్థిస్తూవచ్చాయి. ఇవుడా పని అయింది కనుక వేతనాల శిరచ్ఛేదనం తటవాయి. పార్లమెంటు ఆమోదిస్తే వేతనాలను స్తంభింపచేయటానికి తనకేమీఅభ్యంతరంలేదని ఆర్థిక మంత్రి శరీన్ చౌదురి కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ సమావేశంలో ప్రకటించారు.

ప్రతిపక్ష పార్టీలు వ్యతిరేకిస్తాయేమో అనే ఒక్క భయం తప్ప కాంగ్రెసు ప్రభుత్వానికి మరొక సంకోచమేమీలేదు. కార్మిక, మధ్యతరగతి, తదితర ప్రజానీకంపై ఇలా దాడిసాగించటానికి, ధరలు మోపటానికి కర్రీలేని పెట్టుబడిదారీ దోపిడీ పద్ధతులను చేపట్టటానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. తంతటమే కాదు: ఆ విషయాన్ని ప్రభుత్వ బాధ్యులు బాహాటంగా చెప్పగల్గటం.

అదే నేటి పరిస్థితులలోని ప్రత్యేకత. గత ఆరునెలల ఇందిరా గాంధి పరిపాలన ఫలితంగా, పాలకవర్గాలలోవచ్చిన 'మార్పు'.

రూపాయి విలువ తగ్గింపు అమెరికా దాస్యత్వానికి మొదటిమెట్టు మాత్రమేనని, ఇంకా అనేక లొంగుదబాటులకు ప్రభుత్వం సిద్ధపడుతుందని, నెలరోజులుండీ దేశంలోని ప్రజాతంత్ర వాదులు హెచ్చరిస్తున్నారు. అవే హెచ్చరికలు నేడు నిజమౌతున్నాయి.

నాలుగోప్రణాళిక రూపకేళలు ఇంతవరకు వెల్లడికాలేదు. అసలు ప్రణాళిక, జనరల్ ఎన్నికలు ముగిసే వరకు రుతయాడు కాక పోవచ్చునని ఒకవార్త. కాదు కూడదు, అప్పుడు ఆలుపడు ప్రణాళికను తుదిరూపం ఇవ్వితీరవలసి ఇందిరాఅంటి గండేరప్రకటన ఇంకా చేస్తూనే ఉన్నారు.

ప్రణాళిక మొత్తం వ్యయాలు సంగతి ఎలాగున్నా ప్రధానమంత్రి కేటాయింపులను తగ్గించే సూచనన స్పష్టంగా కనిపిస్తున్నది. అర్థం 'హోని'.

ప్రభుత్వ రంగం కుదింపు

నాలుగో ప్రణాళికలో ప్రభుత్వరంగానికి 16730 కోట్ల రూపాయలు కేటాయించాలని మొదటి అంచనా. రూపాయి విలువ తగ్గిన ఫలితంగా పైఅంకెవల్ల సాధించవలసిన భౌతిక లక్ష్యాలు నెరవేరాలంటే ఈ కేటాయింపులను దాదాపు 50 శాతం పెంచవలసి ఉంటుంది. కాని ప్రభుత్వం చేస్తున్నదేమిటి? 16730 కోట్లను 16100 కోట్లకు తగ్గించాలనే ఆలోచిస్తున్నది. ఆవరణలో దాదాపు వేయికోట్ల మేరకు ప్రభుత్వంరంగాన్ని కుదించటం జరుగుతుందన్నమాట.

అమెరికాప్రభుత్వం మొదటినుండీ ఈ సూచన చేస్తున్న విషయం విదితమే.

పి. యల్. 480 ధాన్యం అమ్మకంద్వారా భారతప్రభుత్వం సంపాదించే నిధులను, కేవలం వ్యవసాయాభివృద్ధికి మాత్రమే వినియోగించాలనే సరికొత్త షరతు ఇటీవలనే వెల్లడైంది. అమెరికా వ్యవసాయ మంత్రి ఫ్రీమన్ ఢిల్లీ నుండి బొంబాయి వెళ్ళి అక్కడనుండి తన మిత్రులు సుబ్రహ్మణ్యానికి ఈ విషయం టైపుపెట్టాడు. ఇక ముందు గోధుమ దిగుమతుల ఖరీదును డాలర్లలోనే చెల్లించాలనే షరతు మరొకటి. పి.ఎల్. 480 నిధుల ద్వారా మనదేశంలో అమెరికా రాయబార కార్యాలయంలో పోగుపడే ధనంతో ఇండో-అమెరికన్ నిధి స్థాపన విషయం ఇదివరకే వెల్లడైంది.

ఈ మొత్తం వ్యవహారంద్వారా బోధపడేదేమిటి? అమెరికా ఆహార దిగుమతుల ద్వారా అటు అమెరికా రాయబారకార్యాలయానికిగాని, ఇటు భారత ప్రభుత్వానికిగాని దక్కబోవే ప్రతిరూపాయి, అమెరికా ఇష్ట ప్రకారం ఖర్చు కావాలి. ఇక ముందు ఆ సలు రూపాయిలలో గాక డాలర్లలోనే డబ్బు చెల్లించాలి. వియత్నాం యుద్ధం ఫలితంగా అమెరికా డాలర్ నిమ్న విపరీతంగా హరించుకు పోతున్నాయి అని పూర్వకుకనేందుకే ఈ యత్నం.

ఆస్ట్రేలియాలో తన కుబంధ హస్తాలలో ఇరికించాలనే వ్యవహారశైలలో ఒక మరొక పద్ధతేముంది" అని టైమ్సు ఆఫ్ ఇండియావంటి గుత్తవర్గ ప్రతినిధులు అంటున్నారు.

ఆర్థిక రంగంలో ఈ దాస్యత్వం పరితం విదేశాంగ విధానంపై స్పష్టంగా ప్రతిబింబిస్తున్నది.

ఉత్తర వియత్నాంలో అమెరికా రోజుకు వెయ్యిసార్లు దాడిచేస్తున్నది. 700 పైచిలుకు విమానాలు ఇందులో పాల్గొంటున్నాయి. రెండో ప్రపంచయుద్ధంలో, మిత్రపందులినేనలు పశ్చిమజర్మనీపై జరిపిన మొత్తం బాంబుదాడులకంటె కూడా పెద్దమొత్తున నేడు వియత్నాంపై అమెరికా దాడులు జరుగుతున్నాయి.

బహ ఇందిరాగాంధి అహుతుకాన్నిఖండించటం లేదు.

మాస్కో యాత్రలతో పాప పరిహారం చేసుకునే యత్నం

మాస్కోయాత్రకు వెళ్ళేముందు విమానాశ్రయంలో ఆమెకి అని విజ్ఞప్తి మాత్రం చేసింది. ఆ విజ్ఞప్తి ఎవరికి? అమెరికాకే. బహ అమెరికా పేరు చెప్పటానికి సైతం ఆమె మనకాడింది.

అమెరికాకు ఎక్కడ కోపంవస్తుందోఅని ఇంత ముభావంగా మాట్లాడిన ఇందిరాగాంధి, జెనీవా సభను జరపండి అని బ్రిటన్ సోవియట్‌ను స్పష్టంగా కోరింది. దాదాపు డిమాండ్ చేసింది.

మాస్కో నుండి వచ్చిన తర్వాత కొన్ని వాస్తవాలు బహుశా ఇందిరాగాంధికి తెలిసివచ్చి ఉండవచ్చు. కనుకనే "వాయు దాడులు ఆగిపోనిదే అసలు ఎవరూ మాట్లాడటానికిసూడా సిద్ధంగాలేదు" అని అంగీకరించక తప్పలేదు.

అమెరికా పట్ల ప్రభుత్వం ప్రదర్శించిన లొంగుబాటువల్ల ఏర్పడిన అప్రతిష్టను పోగొట్టు కోటానికై కేంద్ర మంత్రులు వరుసగా మాస్కో యాత్ర సాగించారు. అశోకమెహతా, సుబ్రహ్మణ్యం, పనగాయుషా, ఇందిరాగాంధీల మాస్కోయాత్రలు ముగిశాయి. ఇప్పుడు, స్వయంగా కాంగ్రెసు అధ్యక్షుడు కామరాజ్ బయలుదేరారు.

భారత ప్రభుత్వాన్ని అలీన పంథాలో నిలబెట్టటానికి. స్వతంత్ర ఆర్థిక వ్యవస్థా మార్గంలో ఉంచటానికి. చేయగలిగిన సహాయం అంతా సోవియట్ చేస్తున్నది. ఇక ముందు కూడా చేస్తుంది. రూపాయి విలువ తగ్గింపు అమెరికా పత్తిడి మేరకు జరిగిన నిర్ణయమని తెలిసికూడా, భారత ప్రభుత్వం కోబుడోటానికి తోడ్పడుతామని అనే సదుద్దేశంతో, తాము కొనుగోలు చేసే సదుకుల ధరలను పెంచవానికి సోవియట్ అంగీకరించింది. ఇతర కూర్పు యూరప్ సోషలిస్టు దేశాలు అలాగే చేశాయి.

కాగా యీ ఔదార్యాన్ని తప్పు స్వార్థ ప్రయోజనాలకు వినియోగించ కుండా మన ప్రభుత్వం యోచిస్తున్నది.

ఆ ప్రయత్నాన్ని దేశంలోని ప్రజాతంత్ర శక్తులు సాగనివ్వరాదు. సాగనివ్వబోరు.

ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపట్ల నిరసనగా విపక్షరాష్ట్రాలలో సాగుతున్న పోరాటాలే అందుకుహామీ.

విస్తరిస్తున్న పోరాటాలు

ఉత్తరప్రదేశ్ ప్రభుత్వోద్యోగులు

— బలరామమూర్తి

సెనేట్ నిర్ణయంపై రాబర్ట్ కెన్నెడీ విమర్శ

అమెరికా ఆర్థిక సహాయ కార్యక్రమాల కోతపై

వాషింగ్టన్, జూలై 22

విదేశ సహాయ కార్యక్రమాలకు కోత పెడుతూ అమెరికా సెనేట్ చేసిన నిర్ణయం లోగడ అధ్యక్షుడు కెన్నెడీ, ఇప్పుడు జాన్సన్ జరుగుదేశాలకు యిచ్చిన హామీలకు విరుద్ధముగా ఉందని సెనేటర్ రాబర్ట్ కెన్నెడీ విమర్శించారు.

అమెరికా మొత్తం జాతీయ ఆదాయం 200 బిలియన్ డాలర్లకు హెచ్చిందనీ, కాని ఆర్థిక సహాయం మాత్రం 1961 స్థాయిలోనే ఉందని రాబర్ట్ కెన్నెడీ అన్నారు.

అయితే అదే సమయంలో అమెరికా సైనిక వ్యయం 57 కోట్ల 61 లక్షల డాలరు బిలియన్‌లు ఆమోదించ బడిందనీ ఇందులో 20 వ వంతుకైన విదేశీ ఆర్థిక సహాయంగా అమెరికా యివ్వగల్గిన స్థితిలో ఉందనీ, ఈ సహాయంకూడా షరతులు, నిబంధనలు లేకుండా యివ్వటం సాధ్యమేననీ రాబర్ట్ కెన్నెడీ అన్నారు.

స్యూయార్క్ టైమ్సు నిరసన

రాబర్ట్ కెన్నెడీ విమర్శించినట్లుగానే న్యూయార్క్ టైమ్సు పత్రిక గూడా అమెరికా సెనేట్‌ను విమర్శించింది. విదేశీ సహాయంలో కోత చాలా నిర్దక్షిణ్య ధోరణితో కూడుకొని ఉన్నదని ఈ పత్రిక సంపాదకీయంలో తెలిపింది.

అమెరికాకంటే తక్కువ సంపన్నంతమైన అస్ట్రేలియా, బ్రిటన్, కెనడాలో వర్తిలేకుండా అభివృద్ధి చర్యలు యిస్తూంటే, అమెరికా సెనేట్ వర్తి రేట్లను రెట్టింపు చేసి దసి, చర్యలు చెల్లింపు రాలవ్యవధిని సగానికి తగ్గింప దలచిందనీ న్యూయార్క్ టైమ్సు విమర్శించింది.

తన అధ్యక్షతను గల విదేశ వ్యవహారాల కమిటీలోనే మెజారిటీ నిర్ణయంతో రూపొందించబడిన ఈ తగ్గింపు బిల్లు పట్ల భిన్నాభిప్రాయాన్ని ప్రకటిస్తూ తనకు గల బాధ్యతను పుల్‌బ్రైట్ వదులుకున్నట్లు న్యూయార్క్ టైమ్సు తెలిపింది.

రస్క్ కపటనాటకం

వియత్నామ్ యుద్ధాన్ని నివారించడానికి 1954 జెనీవా సభను జరపడానికి సోవియట్ అంగీకరించాలంటూ అమెరికా విదేశాంగశాఖ కార్యదర్శి డీన్‌రస్క్ నేడు అన్నారు.

వియత్నాం శాంతియుత పరిష్కారానికి చర్చలు జరిపే నిమిత్తం జెనీవాసభ ఒక్కటే సరియైన యంత్రాంగమని రస్క్ అన్నారు.

సంధానాలకు ప్రాతిపదికగా దక్షిణ వియత్నామ్ తమను లొంగిపోవాలని ఎదిరిపక్షం షరతులు పెడుతున్నంతవరకు వియత్నామ్‌లో శాంతి ఏర్పడదని రస్క్ అన్నారు.

అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సంస్థ

అమెరికా బైడీలను యుద్ధనేరస్తులుగా ఉత్తర వియత్నామ్ విచారించనున్న విషయమై తాము ఆ దేశంతో సంప్రతింపులు జరుపుతున్నామని అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సంస్థ నేడు ప్రకటించింది. ఈ కమిటీలో ఉన్న 17 మంది సభ్యులు స్విస్ జాతీయులే.

కమిటీ అధ్యక్షుడు శామ్యూల్ గోల్డ్

అమెరికాలో నీగ్రో ప్రజలపై హత్యాకాండ

క్లీవ్‌లాండ్, న్యూయార్క్ నగరాలలో తెల్లజాతి దురహంకార చర్యలు

క్లీవ్‌లెండ్, ఓహియో, జూలై 22

క్లీవ్‌లెండ్‌లో నేడు 54 సంవత్సరాల వయస్సు గల్గిన నీగ్రో సుశామ్యుల్ ఎస్ చెస్టర్‌ను తెల్లజాతి దురహంకారులు ఒక కారులోంచి పెడుతూ కాల్చివేశారు.

నీగ్రోలు నివసించే పురికి గూడెములకు మూడు మైళ్ళలో ఈ దారుణమైన సంఘటన జరిగింది.

ఇక్కడ నీగ్రోలపై హత్యాకాండ మూడు రోజులుగా సాగించబడుతున్నది. అల్లర్లను అణచడానికి పోలీసులకు సహాయం కేటుతో 2 వేలమంది కేంద్ర ప్రభుత్వ రక్షక భటులు నీగ్రోలపై తెల్లజాతి హంతకులు జరుపుతున్న హత్యాకాండను చద్దకు యిస్తున్నారు.

నగర న్యాయాధ్యక్షులు జేమ్స్ స్టాంటన్ నగరంలో ముందుగా వేసుకున్న పథకం ప్రకారం ఈ అల్లరి, దహనకాండ, లూటీలు సాగుతున్నాయని ప్రకటించారు.

దీనితో నీగ్రోలపై హత్యాకాండ పరింత విస్తృతం అయింది. ఇప్పటికి ఈ హత్యాకాండలో 30 మంది గాయపడ్డారు.

అనేక నీగ్రో పేదలు అగ్నికి ఆహుతి అవుతున్నాయి. దాంతో ప్రమాదాలవల్లా అనేక నీగ్రో నివాస ప్రాంతాలు ధ్వంసమై పోతున్నాయి.

న్యూయార్క్‌లో

న్యూయార్క్ నగరంలో కూడా తెల్లజాతి వౌర్జన్యకాండ మితిమీరంగా సాగుతోంది. ఇక్కడ 11 ఏళ్ళ నీగ్రోబాలుని సూటిగా

ఈ విషయమై ఒక నిష్పేక్ష యిస్తూ సంఘర్షణలకు సంబంధించిన పత్రికలవారితో తాను సంప్రదింపులు జరుపుతున్నామని తెలియజేశారు. అయితేవివరాలను తెలుపలేదు తమ ప్రయత్నాలను విజక్షణా పూర్వకంగా సాగించడానికి తాము నిశ్చయించామనీ, వియత్నామ్ సంఘర్షణ బాధితులందరి క్షేమం తాము కనుక్కుంటామనీ తెలియజేశారు.

ఫ్రెంచి ప్రతినిధి వ్యాఖ్య

అమెరికా బాంబుదాడులు ఉత్తర వియత్నామ్ ప్రజల మనో నిశ్చయాన్ని భగ్నం చేయలేవని జనరల్ డీగోల్ ప్రత్యేక ప్రతినిధి జీన్ సెయింటినీ ఇటీవల హనోయ్ సందర్శించివచ్చిన అనంతరం పారిస్‌లో అన్నారు. ఈ ప్రతినిధి ఇంటర్వ్యూను ప్రకటించిన పత్రిక "ప్యాసాయిల్" హనోయ్ పట్టణం, అందలి ప్రజలు యుద్ధప్రాతిపదికపై తమ సన్నాహాలను జరుపుకున్నారని తెలిసింది. పైరన్లు మోగగానే రోడ్లుపక్కనగల విమానదాడి రక్షణ స్థావరాలకు క్రమశిక్షణతో వెడుతున్నారనీ, కూలిన వంతెనలను వెడుతు కర్రలతో అతిత్వరలో పునర్నిర్మించు తున్నారనీ తెలిసింది.

డీగోల్ ప్రతినిధి హోచిమిన్‌ను రెండు సార్లు కలుసుకున్నట్లు ఈ పత్రిక తెలియజేసింది.

తిరువూరులో భారీ వర్షం

తిరువూరు, జూలై 22

కృష్ణాజిల్లా తిరువూరులో నిన్న, నేడు ఏడు దుక్కుల వాన పడినింది. ఇంతకు ముందు 14వ తేదీన 5 దుక్కుల వర్షమువడినది. అహుకాలానికి పడినిన యీ వర్షము ప్రజల భీతిని ఉపశమింప జేసింది. చెరువులు చాలావరకు నిండినవి.

ఉత్తర వియత్నాంపై భారత ప్రభుత్వ వైఖరి

అమెరికాకు ఆగ్రహం కల్గిస్తున్నదట

వాషింగ్టన్, జూలై 22

భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి మాస్కో పర్యటన అనంతరం వియత్నామ్ సమస్యపై భారత ప్రభుత్వం ప్రదర్శించుతున్న వైఖరికి అమెరికా అధ్యక్షకార్యాలయం అమెరికావిదేశాంగశాఖ ఆగ్రహానికి గురవుతున్నదట.

గత అధికారంలోకు వెలువడిన భారత సోవియట్ సంయుక్త ప్రకటనలో వియత్నామ్ గురించి వెలిబుచ్చిన అభిప్రాయాలు భాష గురించి అమెరికా అధ్యక్షుడు జాన్సన్ విదేశాంగశాఖ కార్యదర్శి డీన్‌రస్క్ చాలా వ్యథ చెందుతున్నారని ఇక్కడరాజకీయవర్గాలవారు అంటున్నారు. అమెరికాను "దురాక్రమణ పూరిత సామ్రాజ్యవాద అభివృద్ధి నిరోధక శక్తి"గా పరోక్షంగా పేర్కొన్నట్లే అందులో ఉందని ఈ వర్గాలవారు అంటున్నారు.

ఇలువంటి "ప్రవన్నయుద్ధ పరిభాష"కు శ్రీమతి ఇందిరాగాంధి అంగీకరించడంవల్ల అమెరికా ప్రభుత్వం చాలా విస్మయం చెందుతున్నదట. భారత దేశంలో తమ రాయబారి చెస్టర్ బౌల్స్ ద్వారా అమెరికా ప్రభుత్వం యిందుకు తన ఆందోళనను తెలియ పరచిందనీ వియత్నామ్‌పట శ్రీమతి ఇందిరాగాంధి అభిప్రాయాలు మాస్కో వెళ్ళివచ్చినప్పటి నుండి గణనీయంగా పరివర్తన చెందినట్లు అమెరికా భావించుతున్నదని ఈ వర్గాలవారంటున్నారు.

వాషింగ్టన్ పోస్టువంటి పత్రికలు కూడా శ్రీమతి ఇందిరాగాంధీని విమర్శించుతున్నాయని ఈ వర్గాలవారు తెలుపుతున్నారు.

కోటి రూపాయల రైల్వే ఆస్తినష్టం

ఇటీవలి ప్రమాదాలపల్ల సంభవించినట్లు వెల్లడి

న్యూఢిల్లీ, జూలై 23

ఇటీవల జరిగిన రైలు ప్రమాదాలు, విధ్వంసకాండలు, దాదాపు కోటి రూపాయలు నష్టం వాటిల్లిందని రైల్వే శాఖ మంత్రి శ్రీ యస్. కె. పాటిల్ నేడిక్కడ చెప్పారు.

ఈ ప్రమాదాల ఫలితంగా జరిగిన ప్రాణనష్టం తనను తీవ్రాందోళన కలిగించిందన్నారు.

రైల్వేపంచాలు, రైల్వేపరికరాలఉత్పత్తి సంస్థలు, రైల్వే బోర్డు జనరల్ మేనేజర్లు రెండు రోజుల సమావేశానికి నేడిక్కడ శ్రీ పాటిల్ ప్రారంభోత్సవం చేస్తూ ఇటీవల జరిగిన రైలు ప్రమాదాలు తనను కలచివేశాయన్నారు. రైలుప్రమాదాల నివారణకు భద్రతా చర్యలను కట్టుదిట్టంగా అమలు జరపాలని కోరారు.

ఉత్తర వియత్నామ్‌లో మరికొన్ని అమెరికా జెట్ విమానాలు ధ్వంసం

ఇప్పటికి 350 విమానాలు నేలకూలినట్లు అమెరికా అంగీకారం

వైగాన్, జూలై 21

ఉత్తర వియత్నామ్‌లో నేడు మరి రెండు అమెరికా జెట్‌విమానాలు నేలకూల్చబడినాయి. దీనితో ఇప్పటికి 350 జెట్ విమానాలు ధ్వంసమైనాయని అమెరికా వర్గాలు అంగీకరించుకూ తాము అంతకుముందు చెప్పిన అంచనాలను సవరించుకున్నాయి.

హనోయ్‌పై దాడులు చేస్తుండగా భూమి మీదనుండి ప్రయోగించబడిన రాకెట్‌లు తమను కనుపించాయనీ, అమెరికా పైలట్లు తెలియజేస్తున్నారు.

అమెరికా సూచనలు కేవలం మోసమని హనోయ్ ఖండన

హనోయ్, జూలై 22

జెనీవా సభను తిరిగి జరిపి తద్వారా వియత్నామ్ సంఘర్షణను పరిష్కరించాలంటూ అమెరికా ఇటీవలచేసిన సూచనలు కేవలం మోసం అని ఉత్తర వియత్నామ్ నేడు ప్రకటించింది.

ఉత్తర వియత్నామ్‌పై విమానదాడులను ఉపసంహరించి, విస్తృతం చేస్తూ మరోవైపున బేషరతుగా సంధానాలు, శాంతిసంప్రదింపులు జరపాలనడంలో ఈ మోసం వెల్లడి అవుతుందని ఉత్తర వియత్నామ్ విదేశాంగశాఖ ప్రకటించింది.

జనవరి 31 వ తేదీన శాంతి ఒప్పందం అంతమైన తరువాత ఈ ఆరునెలలోను అమెరికా విమానదాడులు కొత్తస్వరూపం దాల్చాయి. వాటి పరిమాణం, సంఖ్య కూడా హెచ్చుతూ వచ్చాయి. రాత్రిదాడులు మరీ ఎక్కువైనాయి, పౌరులపై ప్రయోగించే బాంబులసంఖ్య కూడా పెరిగింది.

పౌరనివాస ప్రాంతాలపై అమెరికా విమానదాడులు కేంద్రీకరించబడుతూ యాదృచ్ఛికం కాదు నగరాలు, పౌర నివాస ప్రాంతాలు ఆనవర్జులు - వీటిపై దాడులు ఎక్కువ సాగించబడుతున్నాయి.

ఉదాహరణకు ఫిబ్రవరి తరువాత విన్హ్ అనే పట్టణంపై 80 సార్లు దాడులుచేశారు.

హనోయ్, హైఫాంగ్ ప్రాంతాల్లోని నూనె గిడ్డంగులపై మొదటిసారి జూన్ 27 న దాడులు చేసినప్పుడుకూడ అమెరికా పాలకులు శాంతి ప్రయత్నాలుగావించేట్లు హామీలు కొనసాగించారు. సంప్రతింపులకు సంసిద్ధమంటూ కబుర్లు చెబుతూవచ్చారు.

వియత్నామ్ సమస్యను బరాసలోకి తెచ్చేతరుకు అమెరికా సాగిస్తున్న ప్రయత్నాలనుకూడా హనోయ్ ఖండించింది.

వియత్నామ్ విషయంలో జోక్యం కల్గించుకోవానికి బరాసకు ఎట్టి హక్కు లేదనీ ఈ విషయమైఅమెరికాచేసే నిర్ణయమైనప్పటికీ అక్రమమనీ ఉత్తర వియత్నామ్ ప్రకటించింది.

ఈ విమానదాడులను ఇంకా హెచ్చించడానికి అమెరికా వీలులు చేసుకొనుమంటున్నదనీ అయితే దేశయుద్ధనిష్పక్షరాజ్యక్రమాన్ని ఉత్తర వియత్నామ్ ప్రజలు అంగీకరిస్తారని తెలిపింది.

శాంతి సంభాషణలకు ఉత్తర వియత్నామ్ నాలు అంశాలను, దక్షిణ వియత్నామ్ ఏడు అంశాల సంప్రదింపులకు అమెరికా సిద్ధం కావాలనీ, అప్పుడే సంధానాలు ప్రారంభం అవుతాయనీ ఉత్తర వియత్నామ్ విదేశాంగశాఖ తెలియజేసింది.

కర్మాగారాన్ని నిరుపయోగం చేసేందుకు ప్రభుత్వ కుట్ర

దుర్గాపూర్: బొగ్గు తవ్వకం యంత్ర

న్యూఢిల్లీ, జూలై 22

గనులు, తత్సంబంధమైన పరిశ్రమలకు పనికివచ్చే యంత్రాలను తయారుచేసే దుర్గాపూర్ ప్రాజెక్టు మేనేజరు శ్రీ ఎ. యస్. లాహిరీ ప్రస్తుతం మాస్కోలో వున్నట్లు పత్రికల వార్తల వలన అర్థం అవుతూంది. దుర్గాపూర్ ప్రాజెక్టులో ఉత్పత్తుల వైవిధ్యాన్ని ఎక్కువచేయడం గురించి ఆయన వెళ్ళినట్లు చెప్తున్నారు. ఆ ప్రాజెక్టు వ్యాపారం 'మందగించింద'ని ఆ బురద నుంచి బయటపడే మార్గం తోచక ఉత్పత్తుల వైవిధ్యం పెంచడం ఒక్కటే పద్ధతిగా శ్రీ లాహిరీ మొదలయినవారు ఆలోచిస్తున్నట్లు చెప్తున్నారు.

ఆ కర్మాగారం పని తీరునూ, అది పుట్టి పెంచబడిన బొగ్గు పరిశ్రమ పరిస్థితినీ చూస్తే, భారత ప్రభుత్వపు పారిశ్రామిక విధానంలో వున్న ముఖ్యమయిన లోపం అర్థమవుతుంది.

రాంచీలోని భారీ ఇంజనీరింగ్ కార్పొరేషనుతో సంబంధం లేకుండా దుర్గాపూర్‌లోని మైనింగ్ అండ్ ఆల్లైడ్ మిషనరీ ప్రాజెక్టును ఒక ప్రత్యేక కార్పొరేషనుగా ఇటీవలనే ఏర్పరచారు. దేశంలోని బొగ్గు గనులకు కావలసిన యంత్రాలను ఈ కర్మాగారం తయారుచేస్తుంది. ఈ ప్రాజెక్టుకు జపాన్‌లో నెహ్రూయే ప్రారంభోత్సవం చేసారు. ఇప్పుడిక్కడ ఆ కర్మాగారం పని తీరును, అది పుట్టి పెంచబడిన బొగ్గు పరిశ్రమ పరిస్థితినీ చూస్తే, భారత ప్రభుత్వపు పారిశ్రామిక విధానంలో వున్న ముఖ్యమయిన లోపం అర్థమవుతుంది.

రాంచీలోని భారీ ఇంజనీరింగ్ కార్పొరేషనులో సంబంధం లేకుండా దుర్గాపూర్‌లోని మైనింగ్ అండ్ ఆల్లైడ్ మిషనరీ ప్రాజెక్టును ఒక ప్రత్యేక కార్పొరేషనుగా ఇటీవలనే ఏర్పరచారు. దేశంలోని బొగ్గు గనులకు కావలసిన యంత్రాలను ఈ కర్మాగారం తయారుచేస్తుంది. ఈ ప్రాజెక్టుకు జపాన్‌లో నెహ్రూయే ప్రారంభోత్సవం చేసారు. ప్రారంభ దశను గమనిస్తూనే ఈ కర్మాగారం పెద్ద గంద్రగోళంలో పడ్డట్లు తెలుస్తూంది. ఉత్పత్తి సామర్థ్యం ఇట్టిదే పుంటి పోతూంది. ఇప్పట్లో దానిని పుపయోగించే దారి కనబడడం లేదు.

మూడోప్రణాళికాంతానికి ఏటా 970లక్షల టన్నుల బొగ్గు పుత్పత్తి చేయాలనే లక్ష్యంగా నిర్ణయించారు. తర్వాత దానిని 900 లక్షల టన్నులకు తగ్గించారు. కాని, మూడోప్రణాళికాంతంనాటికి ఏటా 600 లక్షలకుమించి బొగ్గు అవసరంలేదని లెక్కకట్టింది.

ఆ పరిస్థితులలో బొగ్గు పుత్పత్తిని త్వరితగతి చేయడంకంటా యంత్రాలు అవసరమేనా యని అడగవలసి ఆశ్చర్యం లేదు. అసలు ప్రశ్నకూడా అదే. ఆ ప్రశ్న రాదూ తప్పింది. దాని ఫలితంగా ఎంతో గందరగోళమూ ఏర్పడింది. నాలుగో ప్రణాళిక కాలంలో ఏడాదికి 32 వేల టన్నుల యంత్రాలు

వియత్నాంలో అమెరికా సైనికుల అమానుష హింసాకాండ

అమెరికా పత్రికల నుండి గాంధీ పీస్ ఫౌండేషన్ సేకరించిన యథార్థ గాథలు

బందీలైన వియత్‌కాంగ్ వీరులపై ఫాసిస్టులను తలదన్నే రాక్షసకృత్యాలు

పాఠశాలలపై బాంబులు కురిపించారు. పిల్లల్ని హత్యచేసి నెత్తురు పుడుగుల్లో ముంచి వేశారు. ఆస్పత్రులు నేలమట్టమయ్యాయి. వ్యాధిగ్రస్తుల్ని ఊచకోతకోశారు పురుషుల్ని, స్త్రీలని, పిల్లల్ని వాళ్ళచేతులుకట్టి నోళ్ళల్లోగుడ్డలు దుక్కి ఇంట్లలోంచి బయటకు నెట్టారు. వాళ్ళని చిత్రహింస చేసి చంపారు కమ్యూనిజంపై పోరాటం సాగించుతున్నామనే పేరులో, వియత్నామ్‌లో స్వేచ్ఛా స్వాతంత్ర్యాల పేరిట అమెరికా సైనికులు సాగిస్తున్న తుచ్ఛ యుద్ధం ఇది స్వాతంత్ర్యం. ప్రజాతంత్రాల పేరిట దారీయుద్ధం సాగించడం మరీ హాస్యాస్పదం. గాంధీ శాంతి సంస్థ (గాంధీ పీస్ ఫౌండేషన్) వారు, అమెరికా, సైనికులు సాగించిన భయంకర పలనయుద్ధాన్ని గురించిన వాస్తవ ఘటనలను సేకరించారు అమెరికా పాత్రికేయుల పంపిన వార్తలనుండి. ప్రత్యక్షులనుండి యదార్థఘటనలను వారు ఉటంకించారు. "యుద్ధంయొక్క నూతన స్వరూపం భారతీయ పత్రికలలో దాదాపు ప్రతిబింబించడంలేదు క్రింద ఉదహరించినవి కొద్దిపాటి ఉదాహరణలు మాత్రమే రాని ఇప్పటికైనా మన ప్రజలు నిజాన్ని తెలుసుకోవడం అవసరం." అని ఫౌండేషన్ తెలియచేసింది ఫౌండేషన్ ప్రకటించిన ఆ పత్రాన్ని క్రింద పొందుపరుస్తున్నాం.

"కాని, వారు చీపులు కాదు, మనుష్యులు, అమెరికాసహాయయూ సలహా లేకుండా బతకలేని ఒక సైన్యంచేసిన హింసాకాండ ఫొటోలివి. పాశ్చాత్య ప్రపంచం అనాగరికతలోకి నెమ్మదిగా లోతుగా జారటంత్వరితం కాసాగింది."

1965 మార్చి 23 న లండన్ 'న్యూస్ క్రానికల్' పత్రిక ఇలా వ్యాఖ్యానించింది: "అమానిక పాశవిక ఆయుధాలన్నీ ఉపయోగించబడుతున్నాయి. వియత్‌నాంలో అమెరికా నైతికాచారం ఏ స్వల్పాంశమైన మిగిలిపుంటే అదికూడా బాంబుల రొదలో కలిసి పోయింది."

1965 సెప్టెంబర్ 19 న న్యూయార్క్ టైమ్స్ పత్రికకు సైగాన్‌నుండి పాత్రికేయుడు డాక్ లాంగ్‌గూర్ ఇలా వ్రాశాడు: "వియత్‌కాంగ్ వర్యలకు జవాబేమిటని మెకాంగ్‌డెల్టాలో హెలికాప్టర్ యూనిట్‌లో పనిచేస్తున్న ఒక అమెరికా ఉద్యోగిని నేను ప్రశ్నించాను.

"భయంకల్గించడం అని అతడు సంతోషంగా చెప్పాడు. మనం గ్రామస్థులను భయపెట్టాలి. అపుడు వారు తమ నిజమైన ప్రయోజనాలు మాతోనే ఉన్నాయని గ్రహిస్తారు, భయంకొల్పడం ఒక్కటే అందుకు తగిన సాధనం."

1965 ఏప్రిల్ 25 న "న్యూయార్క్ హెరాల్డ్ ట్రిబ్యూన్"లో బెవెర్లీడీన్ ఇలా వ్రాశారు:

"ప్రభుత్వ సైన్యాలు ఉపయోగించే చిత్రహింసల పద్ధతులలో ఒకటి పాశీకంగా విద్యుచ్ఛక్తితో వంచడం. దానినే ఒక అమెరికాసలహాదారు వేపుడు అని అన్నాడు. ఈ రకమైన చిత్రహింస ప్రయోగించినపుడు ఈ బిలేకరి ప్రత్యక్షంగా చూశాడు. వియత్‌కాంగ్ ఖైదీ బొటన వ్రేళ్ళకు రెండు తీగెలు కట్టారు, ఆ తీగె చివర యుద్ధరంగంలోని జనరేటర్ ఉంది. దానిని వియత్‌నామ్ సైనికులుఉపయోగిస్తారు. దీనితోవిద్యుచ్ఛక్తి ఉత్పన్నమై, ఖైదీకి షాక్ తగులుతుంది. మార్చివేస్తుంది.

"చూస్తూవున్న ఖైదీంచే మాటాడటానికి ఉపయోగించే ఇతర పద్ధతులు పురికొన్ని ఏమంటే ఇతర ఖైదీల వ్రేళ్ళు, చెవులు, గోళ్ళు, మర్మావయవాలను కోయడం, ఒకసారి ప్రభుత్వ సైనిక కార్యాలయంలో అలా కోసిన చెవులనండ వేలాడుతూ ఉంటుంది. ఒక అమెరికా కార్యాలయంలో వియత్‌కాంగ్ సైనికుని చెవిని సారాయి ద్రావకంలో అట్టిపెట్టారు."

మాల్కమ్‌బ్రౌన్ అనే రచయిత 1965లో "యుద్ధ నూతనాకృతి"అనే పుస్తకంలో ఇలా వ్రాశారు:

"బోగట్టా సంపాదించడానికి ప్రశ్నించే టప్పుడు 'డింగ్-ఎ-రింగ్' అనే పద్ధతిని అవలంబిస్తున్నారు. ప్రశ్నించే వ్యక్తికణతనుగాని, మరేదైనా శరీరభాగానికిగాని జనరేటర్ నుండి ఎలక్ట్రాడ్‌లో అనుబంధించుతున్నారు, స్త్రీ ఖైదీల విషయంలో ఎలక్ట్రాడ్‌లను దనుమొనలకు తగిలించుతున్నారు. వీటి ఫలితం భయంకరమూ, దారుణమూ.

కొత్తరకం హింసా పద్ధతులు

"కత్తులతో సరికి వేయబడ్డ చేతులుగల ఖైదీలను చాలామంది పత్రికా విలేకరులు చూశారు. ఖైదీలను ఎడ్లకు బుడ్డకొట్టి సట్లు కొట్టేవారు. గుడ్డివాళ్ళను చేసేవారు అనేక సందర్భాలలో వియత్‌కాంగ్ అనుమానితులను ప్రశ్నించిన తర్వాత సాయుధ సైనికుల శకటానికి కట్టి పరిచేలగుండా ఈడ్చుకుపోయేవారు. ఇది అత్యంత బాధాకరమైన పద్ధతి ప్రతిసారీ ఇది చావుకు దారి తీస్తుంది.

"వియత్నామ్ సైనికులు శత్రువుల తలలు నరకడంలో భాగం పంచుకొంటారు. అనేక మంది సైనికులు, వియత్‌కాంగ్ ఖైదీలను కొట్టడం సరదా. ప్రశ్నించబడే వ్యక్తులు తరచుతనంసంధర్భంలో హింసాకాండవల్ల చనిపోతారు. ఎందువల్లనంటే వియత్నామ్ సైనికులకుభోగట్టా సంపాదించడం ప్రధానంకాదు."

1964 డిసెంబర్ 21 న "నేషన్" అనే పత్రికలో జోనాథన్ కాప్టిన్ ఇలావ్రాశారు:

"యుద్ధరంగంనుండి ఒక ఖైదీని వెనక్కి తీసుకుపోబడున్న హెలికాప్టర్ విమాన చోదకుడు ఇలా తెలియచేశాడు.

"గెరిల్లా అని అనుమానింపబడుతున్న వ్యక్తిని కాళ్ళుచేతులు కట్టివేశారు. వియత్‌నామ్ సైనికోద్యోగి అతని చెవిలో గట్టిగా అరచాడు ఖైదీ ఉలకాలేదు పలకాలేదు. 2900 అడుగుల ఎత్తునవున్నాయం. హుచ్-ఐబి. హెలికాప్టర్ నుండి తనను కట్టివేసిన తాళ్ళతో పెనుగులాడుతున్నఆఖైదీనివియత్‌నామ్ సైనికుడూ ఆఫీసరూ అతణ్ణి క్రిందికి త్రోసివేశారు.

"ఆతర్వాత విమాన ఇంజను కొదలోనే మరో ఖైదీని ఆఫీసర్ ప్రశ్నించడం మొదలు పెట్టాడు. ఆ ఖైదీ కళ్ళు పెద్దవిచేసుకొని అంతకుముందుజరిగే మటనను చూస్తున్నాడు. అతడిచ్చిన సమాధానాలు సంతృప్తికరంగా ఉన్నట్లుంది. అతణ్ణి తన్నినా, హింసించినా ఆ గెరిల్లా బ్రతికేవున్నాడు. అతనిని హెలికాప్టర్ క్రిందికి దిగిన తర్వాత నడిపించుకు తీసుకు వెళ్ళారు.

"దక్షిణ వియత్నామ్‌లోని ఎన్‌లాంగ్‌లో అక్షారకరమైన ఆఫీసర్ కట్టుల్లో 25 ఏండ్ల అమెరికా సైనిక లెఫ్టినెంట్ తాను చూసిన విషయాలను వర్ణించాడు. వియత్నామ్ 7 వ పదాతి దళం, ఖైదీలను పట్టుకొన్న స్పృహజరిగిన ఘటనల్ని అతడు ఇలా వర్ణించాడు:

"వాళ్ళు నల్లుతున్నారు. వారంతా వియత్‌కాంగ్‌కు చెందినవారని అనుమానం. చాలకాలానికి పట్టుబడిన మొదటి సైనికులు వీళ్ళు. వరుసగా వాళ్ళని నిలబెట్టాడు. అందులో మొదటివాణ్ణి కాల్చివేశాడు. తర్వాత రెండవ వాణ్ణి ప్రశ్నించాడు, అతని సమాధానాలు సంతృప్తికరంగా లేవనుకొంటాను. ఎందుకంటే, అతణ్ణి కూడా వాళ్ళు కాల్చివేశారు." ఖైదీల బుగ్గల గుండా తీగెలు

జిమ్మీ బ్రెస్లిన్, 1965 సెప్టెంబరు 21 డేలీ న్యూయార్క్ హెరాల్డ్ ట్రిబ్యూన్‌లో ఇలా వ్రాశాడు:

"పన్నెండు గంటలు హెలికాప్టర్ పట్టింది. గుడారంలో బొట్టా లేకుండా వున్న ఒక నావికాసైనికుడు ఆ హెలికాప్టర్ దానాంగ్ వెళుతుందని చెప్పాడు. గుమ్మంలో ఎరటి జుట్టువున్న యువక మిషిన్ గన్నర్ సి. రేషర్‌టిన్ నుండి బారెలెట్‌ను నడుపుతున్నాడు. తోడలోవున్న తీగెముట్టను కారిలో తన్ని లోపల చేరుకు ఇప్పుడే పేదు సువాంగ్‌ను ఉపహెగించాం ఈ తీగెనుబట్టిమీరదిఊహించుకోవచ్చు" అని అతన్నాడు. ఎలా అని అతనిని ప్రశ్నించాడు. 'సువాంగ్‌లు ఫార్మోజానుండి రప్పించబడ్డ కిరాయి సైనికులు. ఖైదీలను వాళ్ళెప్పుడూ తీగెలుపయోగిస్తారు'-అని అతడన్నాడు. 'మీకీ విషయము తెలియదా? వాళ్ళు వియత్‌కాంగ్ సైనికులను చేతుల్ని బుగ్గల కానించి పట్టుకొంటారు. తర్వాత ఈ తీగెను చేతినుండి బుగ్గలోకి లాగుతారు. ఆ తీగను రెండో బుగ్గనుండి చేరుగుండా బయటికి లాగుతారు. రెండువిధాలను లాకీ చుడతారు. మీ రెప్పుడూ అలాంటి ఖైదీలను చూడలేదా? అలాంటిస్థితిలో హెలికాప్టర్‌లో ఆ వెధవ రెంత నెమ్మదిగా కూర్చుంటారో మీరు చూసితీరాలి" అని అతన్నాడు.

"ఈ హింసాకాండను అనుమానించబడ్డ వియత్‌కాంగ్ సైనికు లందరూ తట్టుకోలేరు. కొందరు త్వరలోనే చనిపోతారు. ఈ సంవత్సర ప్రారంభంలో మధ్య కోస్తా ప్రదేశంలో జరిగిన సైనిక చర్యలలో ప్రభుత్వ సేనలు, ఆ ప్రాంతంలో చాటుమాటుగా తిరుగుతున్న వియత్‌కాంగ్ సైనికులను పట్టుకోలేక పోయాయి. కాని అనేకమంది గ్రామస్థులను పట్టుకొన్నారు. ఒకరుని కంపెనీ కమాండరే ముందుకు తీసుకు వచ్చాడు.

అనుమానితుణ్ణి వియత్‌నామ్ ఆఫీసరు స్పష్టంగా ప్రశ్నించాడు తర్వాతతన సలహాదారువంక తిరిగి 'వాణ్ణి కాల్చివేస్తాను సరేనా' అని అన్నాడు 'కానీ' అని సలహాదారుడన్నాడు ఆఫీసరు నూటిగా ఆ గ్రామస్థుణ్ణి ఎదురుకొమ్మ క్రిందిగా కాల్చాడు. ఆ మనిషి కుప్పలాకూలి చనిపోయాడు. గస్తీదళం ముందుకు కదలి పోయింది.

తర్వాత ఒక పత్రికా విలేకరి ఆ సలహాదారు కాల్చడానికి నీవెందుకు సమ్మతించావని ప్రశ్నించాడు. ఆ సలహాదారు మన్యావస్థనిలాగా పైకి కనపడుతున్నాడు. 'వాళ్ళు ప్రభుత్వ ప్రాంతంలోకి వెళ్ళిపోయి ఉండాల్సింది. ఈ యుద్ధంలో వీళ్ళు మనవైపుకు ఉన్నారా లేదా అనేదే సమస్య. మధ్యేమార్గంలేదు.' అని అతడు అన్నాడు. 1965 నవంబరు 23 వ తేదీన న్యూయార్క్ టైమ్సుమాగజైన్‌లో పిలియం బుటోహీ ఈ వివరాన్ని వ్రాశాడు.

మాల్కంబ్రౌన్ వ్రాసిన "యుద్ధనూతనాకృతి" (1965) అనే పుస్తకంనుండి పరోక్షంతాన్ని ఉటంకించుతున్నాడు.

"హఠాత్తుగా 60 గజాల దూరంనుండి ఒక మనిషి లేచి పరుగెత్తడం ప్రారంభించాడు.

"మా రంగంలోని ప్రతిమెషిన్‌గన్నూ, ఆటోమాటిక్‌గన్నూ, రైఫిల్, పిస్టల్ ఆ మనిషిపైన అగ్నివర్షం కురిపించాడు. అతడు బాలసేపు పరుగెత్తడంచూసి నేనాశ్చర్యపోయాను. చివరకు అతడు నిశ్చలంగా ఒక్క ఆటుపుహూడా అరవకుండా పడిపోయాడు.

పడిపోయిన ఆ మనిషివోపం పంపిన మనతోపాటు నేనుకూడా వెళ్ళాను. బురదలో వెలికిలా పడిపోయాడు. అతని రొమ్ముపైన నాలుగు తుపాకి గుండ్ల రంధ్రాలు దొర్లుకు పోయాయి. అతనింకా బ్రతికే ఉన్నాడు. స్పృహ కూడా ఉంది. కాళ్ళు చేతులు కొట్టుకొంటున్నాడు. తల ముందుకూ వెనక్కీ ఊగుతోంది. అతని పెదవులపై రక్తం కారుతోంది.

"దళం అతనివంకచూసి నవ్వింది. బహుశా దయదలచో, లేక కేవలం క్రూరత్వం వల్లనో ఒకడు బురదలోపడిఉన్న బరువాటి కొయ్యదుర్కను అతని గొంతు పక్కగా నాటాడు తర్వాత దానిని అతని గొంతుపైకి నొక్కి పట్టి రాడకుండా చేయడం మొదలు పెట్టాడు."

బుద్ధిపూర్వకంగాచేసే క్రూర హింసాకాండ

"అయినా అతడు చావలేదు. ఇంకా కదులుతూనే ఉన్నాడు, ఒకడు కొయ్య రెండవ చివరపై ఎక్కితొక్కడం ప్రారంభించాడు. కాని కొయ్య విరిగింది. తర్వాత పరొకడు అతని గొంతుమీద ఎక్కి తొక్కడం ప్రారంభించాడు. కాని అతనిలో ప్రాణం ఇంకా గుటగుట లాడుతూనేవుంది. గట్టి ప్రాణం. చివరకు ఆ మనిషి అంతా సవ్యమే వెనక్కి వెళ్ళిపోయాడు.

"పడుకొనివున్నట్లు భయంచిన ఇద్దరు స్త్రీలు ఒక గుడిసెలోంచి పరుగెత్తుకు వచ్చారు. అందులో ఒకామె అగాయపడిన వ్యక్తిని చూడగానే నోటికి అడ్డంగా చేయిపెట్టుకొంటి తన భర్త అని అతణ్ణి గుర్తించింది. గుడిసెలోకిపరుగెత్తుకెళ్ళి పొంగలోని చుడ్డినీళ్ళతో ఉన్న బొక్కెన తీసుకువచ్చింది. భర్తలను దాటిపై పెట్టుకొని ఆ నీళ్ళతో అతని నాడూండు కడగడం ప్రారంభించింది.

"అప్పుడప్పుడేదో గొణుక్కుంటూ ఆమె తలదాటుకొనేది పదినిమిషాల తర్వాత అతడు చనిపోయాడు ఒక చెయ్యి భర్త కళ్ళమీద కప్పి ఆమె అలాగే కొంతసేపు కూర్చుని పోయింది. నెమ్మదిగా చుట్టు ప్రక్కల నైన్యాలవంక చూసింది. తర్వాత నావంక తిరిగి చూసింది. ఆమె కళ్ళు నాపైననే ఉన్నాయి ఆ కళ్ళల్లో చూపు నన్నింతా అప్పుడప్పుడూ వెన్నాడుతూనే ఉంటోంది."

1965 సెప్టెంబర్ 18 న న్యూయార్క్ జర్నల్-అమెరికన్ అనే పత్రికలో వాల్టర్ రోథర్స్ ఇలా వ్రాశాడు.

"మనకు తెలియని కొత్తరకం అమెరికన్లకాని బయలుదేరింది, ఇప్పటికైనా మనం దానిని తెలుసుకొని ఉండాలి. 18-19 ఏండ్ల వయస్సుల్లో "హైస్కూల్‌డ్రాపౌట్స్"అని పిలవబడు పాషన్ అయింది వీళ్ళ వెన్నుముకల్లో ఉక్కు ఉంది. మల్లయోధులు పరిభాషలోనాకే "హంతక మనోవృత్తి" వుంది. ఈ పిల్లలకు వియత్ కాంగ్‌లను చంపడం సరదా."

రూకవిలువ తగ్గింపువల్ల ఎగుమతులు పెరుగుతాయనడం భ్రమ

అనేక ఆర్థిక నిపుణుల వ్యాఖ్యలే ఇందుకు తార్కాణమని వివరణ

భారత దేశానికి అనర్తకాలలో ఒకటైన ఎగుమతిదిగుమతులలోని వ్యత్యాసాన్ని, రూపాయి విలువ తగ్గింపు పూడ్చుతుందని అత్యంత వక్రపక్షాన్ని రూకవిలువ తగ్గింపును సమర్థించే అభిప్రాయాలు ప్రచారం చేస్తున్నారు.

రూకవిలువ తగ్గింపు దిగుమతులను తగ్గించుతుందనీ, ఎగుమతులను పెంచడానికి సహాయపడుతుందనీ వారి వాదన. వాస్తవానికి దానికి తలక్రిందులుగా పరిస్థితిఉంది.

దిగుమతుల విషయం తీసుకొందాం. రూకవిలువ తగ్గింపు ప్రకటించిన వెంటనే "ప్రథమ దాదితాలో ఉన్న 59 పరిశ్రమలకు దిగుమతుల విషయంలో సడలింపు జరిగింది. ప్రస్తుతం భారతదేశానికి అవసరంగా ఏవి అవసరం లేవో వాటిని నిర్దాక్షిణ్యంగాతగ్గించి వేయడానికి నిర్ణయం తీసుకోవాలికి, దిగుమతుల దాదితాను ఖచ్చితంగా పరిశీలించడానికి, ఎలాంటి ప్రయత్నమూ జరగలేదు.

దిగుమతుల విషయంలో సడలింపు, 31 మొదటి దాదితా ప్రకారిశ్రమలకు అవసరమైన విడిభాగాలు, పారిశ్రామిక ముడి వస్తువులను ఉద్దేశించ బడింది. బదే ఈ వస్తువుల అవసరంలో మొదటి ప్రాధాన్యతను మాత్రం విచారించలేదు

ఈ పరిశ్రమలకు కావాలని చెప్పి దిగుమతి చేసుకుంటున్న వస్తువులు భారత దేశంలో ఉన్నవో లేవో, కొద్ది కాలంలో వాటిని ఉత్పత్తి చేసుకోడం సాధ్యమో కాదో విచారించే ప్రయత్నం ఏమీ చేయలేదు.

ఉదాహరణకు దూది తొళ్ళ మిల్లులు మొదటి దాదితాలో ఉంచారు. ఈ పరిశ్రమ ప్రజలు వినియోగించే బట్టలకు, ఎగుమతులకూ కావలసిన అవసరాలను తీర్చుతుందనే గట్టి గ్యారంటీ ఏదైనా ఉంటే అని మంచిదే.

ఈ దిగుమతుల సడలింపు మూలంగా ఈ పెద్దలు ఇంకా పెద్ద పెట్టున మేలిరకం, అతిమేలిరకం బట్టలను, మేలురకం డిజైన్ల బట్టలను భారతదేశంలోని పైతరగతుల వారి కుపయోగపడేవి మాత్రమే ఉత్పత్తి చేస్తాయి. ఇదే వీరు పరిశ్రమలకు కూడా వర్తించుతుంది.

ప్రధానలోహాల దిగుమతులను ఉక్కు, ఇనుము, నాన్‌ఫెర్రస్ లోహాలను దిగుమతులను భారత పారిశ్రామిక వేత్తలు దేనికోసం ఉపయోగించుతున్నారో పరిశీలించి యుండే బాగుండేది.

ఉదాహరణకు రాగికి బదులు అల్యూమినియం ఉపయోగించడం చాలా త్వరగా జరుగుతోందా? ఉక్కు పెద్ద పెట్టున విలాస ఉపకరణాలకూ వస్త్రపరికరాలకూ ఉపయోగింప బడుతుందా?

పన శాస్త్రజ్ఞులు సలహా ఇచ్చినట్లు పాతవార్త పత్రికలను న్యూస్‌ప్రింటు ఉత్పత్తి చేయడానికి శ్రద్ధ వహించుతున్నారా?

ఆర్గానిక్, ఇనార్గానిక్, హెవీ కెమికల్స్ ఏమైపోతున్నాయి? వాటి చేతలో ఉత్పత్తిచేసే అవకాశాలేమిటి? పిమ్‌కో (అగ్నిపెట్టెల కంపెనీ) అగ్గిపెట్టెలలో విలాసపు రకం ఉత్పత్తి చేయడానికి గంధకాన్నీ ఇతర వస్తువుల్నీ సడలించి చేయవలసిన అవసరం ఉందా?

స్కూటర్లు, మోపెడ్స్, మోటారు సైకిళ్ళు, లేకపోతే భారతదేశం స్తంభించి పోతుందా? ప్రయివేటు కార్లదిగుమతి ప్రస్తుత గడ్డుదినాలలో మొదటి దాదితాలో చేయవలసిన అవసరం ఉందా?

రూకవిలువ తగ్గింపుపై శ్రీ మొహిత్‌సేన్ వ్రాసిన వ్యాసాలలో ఇదిమూడవది. గత రెండువ్యాసాలను విశాలాంధ్రలో ఇదివరలో ప్రచురించాం.

ఇలాంటి ప్రశ్న పరంపర ఇంకా పొడిగించవచ్చు.

ఈ ప్రశ్నలు సహజంగానే తలెత్తుతాయి. "ఎకనామిక్స్

శ్రీ

మొహిత్‌సేన్

టైమ్సు"లో (1965 అక్టోబర్ 8) శ్రీ నరోత్తమ్‌షా చేసిన ప్రకటన ఈ ప్రశ్నలను బలపరచుతుంది. ఆయన ఇలా వ్రాశారు:

"మన దిగుమతులలో సాధ్యమైనంత గరిష్టపు కోత పెట్టామన్న బాగా వ్యాపించియున్న అభిప్రాయం చాలా కీడైనది."

ఆయన దూది దిగుమతుల గురించి ఉదాహరణ లిచ్చారు. 8½ లక్షల బేళ్ళు దూది దిగుమతి చేసుకొంటున్నాం. అందులో 2.7 లక్షల బేళ్ళు ఎగుమతుల కోసం ఉపయోగించేవి అని తెలుస్తున్నాయి. ఆ మిగిలిన 5.8 లక్షల బేళ్ళు దిగుమతి చేసుకోకుండా ఉంటే, భారతదేశం 44 కోట్లరూపాయలను సాలీనా ఆదా చేసుకోగలిగి వుండేవి. (ఈ లెక్కలన్నీ రూకవిలువ తగ్గింపునకు పూర్వపు లెక్కలే.) రాయన్ టైరు దిగుమతులపై ఖర్చుపెట్టే 10.6 కోట్ల విదేశీ మారక ద్రవ్యాన్ని పూర్తిగా తగ్గించడానికి వీలుండేది.

శ్రీ షా ఇలా వ్రాస్తున్నారు:

"ఇంకా అనేక వస్తువులను పూర్తిగానో పాక్షికంగానో దిగుమతి అపివేసినట్లయితే మన దిగుమతుల బిల్లులో రు 50 కోట్ల రూపాయలు అదా చేసుకోడం కొద్ది ప్రయత్నంతో సాధ్యమయేది."

అంటే మొత్తంమీద రు 105 కోట్లన్న మాట. ఆహార దిగుమతులకోసం ఖర్చుపెడుతున్న రు. 300 కోట్లను కూడా (ఇటీవలి నెలలో ఈ సంఖ్య దాగా పెరిగి వుండవచ్చు.) కలుపుకోవాలి.

దిగుమతుల ఖర్చుల గురించి ఆయన అంచనా (ఎకనామిక్ టైమ్స్, 1965 అక్టోబర్ 14) ఇలా ఉంది: మొత్తం రు. 520 కోట్లు సుమారుగా ఉంటుంది. ఇందులో రు. 181 కోట్లు వ్యవసాయ ముడిపదార్థాలకు అవుతుంది. దానిని దేశంలో ఈఉత్పత్తులను 2 శాతం పెంచడంద్వారా తొలగించవచ్చు.

పెట్రోలియం ఉత్పత్తులు

పెట్రోలియంఉత్పత్తులకు రు. 70 కోట్లు, రసాయన పదార్థాలకు రు. 91 కోట్లు ఇనుము ఖర్చుతోంది. వాటిలో త్వరితగతిని ఉత్పత్తి కార్యక్రమాన్ని గనుక ప్రవేశపెడితే వీటి దిగుమతులలో కోత ప్రవేశపెట్టవచ్చు. అలాగే ఇనుము ఉక్కులకు రు. 10 కోట్లు నాన్‌ఫెరస్ లోహాలకు రు. 70 కోట్ల రూపాయల దిగుమతి ఖర్చులను లేకుండా చేసుకోవచ్చు.

ఆ విధంగా రు. 350 కోట్లదాకా దిగుమతులను ఎలాంటి ఇబ్బంది లేకుండానే కోతపెట్టవచ్చు. అందువల్ల స్వశక్తిపై ఆధారపడ్డ ఆర్థికానికి అపారంగా అవకాశం ఏర్పడుతుంది.

స్తోమతు ఉండి కూడా పరిశ్రమలు పనిచేయకుండా ఉంటున్నాయనీ, అందుకు దిగుమతులు అవసరమనీ ఒక వాదన తెస్తున్నారు. కాని "మొత్తంగా ఆర్థిక వ్యవస్థను తీసుకుంటే, పరిశ్రమలు స్తోమతు ఉండికూడ ఊరికే వడియున్న పరిస్థితి ఏమంత గమనించదగినదిగా లేదు." అని డి. కె. రంగ్నేకర్ అన్న మాటలను (ఎకనామిక్ టైమ్స్ 1963 జూన్ 10) భారత ప్రభుత్వం ఖండించలేక పోయింది.

రూకవిలువ తగ్గింపువల్ల దిగుమతుల ఖర్చు పెరిగే ప్రమాదం పుంది. ఇందుకు కొన్ని ఉదాహరణలిస్తే సత్ఫలించనున్న విశాలం యొక్క భీకర స్వరూపం తెలుస్తుంది.

ట్రాంబే ఎరువుల కంపెనీ తాలూకు శ్రీ యస్. కె. ముఖర్జీ తన పరిశ్రమకు ఒక్కదానికే విదేశీ మారకద్రవ్యం 8 కోట్ల రూపాయలు కావాలనీ, నైట్రో పాస్ఫేట్ ఉత్పత్తి

(మిగతా 6 వ పేజీలో)

విశాలాంధ్ర

డాలరు-బాంబులు

రచన: మహబూబ్

హానోయిపై బాంబులహోరు
జనావళికి విడుగుపాటు
డాలరు భక్తుల మౌనం
శ్రామికులకు గుణపాఠం
డాలరులో అణుబాంబులు
అణుబాంబుల డాలర్లూ
అసలువెంట వడ్డీ వలె
ఋణగ్రస్తు కొంప గూల్చు
డాలరు రుధిరపిపాసకు
సరిహద్దులు పగటి కలలు
వాల్‌స్ట్రీట్ గజదొంగలు
ధరణి రంత ట్రస్టీలట!
భ్రాతృదేశ వియత్నాం
పుత్రవరుల రుధిరమహో!
పల్లెల్లో పట్నాల్లో
పునీతమై పారుతూంది
డాలరు గోముఖ వ్యాఘ్రం
ధీమాగా తిరుగుతూంది
ధృతరాష్ట్రుని కౌగిలిలా
ఢిల్లీనే వరించింది
గుర్రుపట్టి నిద్రపోక
గుండెలు బాదుకోక
గుసగుసలాడుకోక
గుసపాలను పుచ్చుకొండి.

వాటర్‌బరీస్ కాంపౌండ్

ఎల్జి లేబిలు

త్రాగి దగ్గును ఎదుర్కొండి





విడవకుండా వచ్చే దగ్గు మీలోని రోగమును ఎదుర్కొనే శక్తిని పోగొట్టుతుంది. దేహమును బలహీనపరచి రోగములు కలిగే అవకాశమును కల్గిస్తుంది. వాటర్‌బరీస్ కాంపౌండ్ మూడు విధములుగా పనిచేస్తుంది: దానిలోని క్రియోసోట్ మరియు గయెకోల్ దగ్గునుండి ఉపశమనము కలిగించును. దానిలో చేరే ఇనుముయొక్క సత్తువ, బలవర్ధక పదార్థములు, మాల్ట్, ప్లీహ సారములు ఆకలిని పుట్టించును, కోల్పోయిన శక్తిని భర్తీచేయును, రోగము మళ్లీ రాకుండా ఉండేలా రోగనిరోధక శక్తిని కలిగించును.

ఏ శీతోష్ణస్థితిలోనైనా రోగనిరోధక శక్తికి ఎల్జి లేబిలుగల వాటర్‌బరీస్ కాంపౌండ్ త్రాగండి.

వాటర్‌బరీస్ కాంపౌండ్‌లోగల క్రియోసోట్ మరియు గయెకోల్ కఫమును విడతీసి ఉమ్మిలో పోయేలాచేయును మరియు కుళ్లటను అడ్డును. అవి ఉపశిరితిత్తులను క్షుద్ర పరచును, దగ్గు, జలుబు, ఉబ్బసపు అసౌఖ్యము, శ్వాసనాళపు అస్వస్థతలను పోగొట్టుటలో సహకరించును మరియు రోగములు మళ్లీ రాకుండా చేయును.

వాటర్‌బరీస్ కాంపౌండ్

దగ్గు, జలుబు, శ్వాసనాళపు అస్వస్థతలు, ఉబ్బసపు అసౌఖ్యములను నివారించుటకు శక్తిని కలిగించును

వార్నర్-హిందుస్తాన్ లిమిటెడ్, బొంబాయి

కరకుడు

—పరిమి హనుమంతరావు

ప్రాణదానంచేసే రక్తసరఫరా పద్ధతి

(గత సంచిక తరువాయి)

శత్రుపరక్షానికి అన్ని టికి మించి ఉపయోగపడే అవకాశం మరొకటుంది అది యుద్ధాల్లో క్షతగాత్రులైన సైనికులకు రక్తం ఎక్కించడం.

యుద్ధంలో గాయపడ్డ సైనికులు ఒక విచిత్రమైన, అపాయకరమైన పరిస్థితిని ఎదుర్కొనాల్సి వుంటుంది. అకస్మాత్తుగా శరీరంలోకి చొచ్చుకొని వచ్చిన 'బుల్లెట్' వల్లగానీ, కత్తిమొనవల్లగానీ కేంద్ర నాడీ మండలానికి విపరీతంగా కలిగిన బాధవల్ల 'షాక్' కలుగుతుంది. పెద్ద గాయాలవల్ల విపరీతంగా రక్తం పోతుంది. 'షాక్' రావడంవల్ల కేంద్ర నాడీ మండలం శరీరావయాలమీద ఆధిపత్యం పోగొట్టుకొంటుంది. దీన్ని 'సర్క్యూలేటరీ కొలాప్స్' అంటారు.

యే కారణంవల్లగానీ రక్త ప్రసరణ మందగించినప్పుడు టిష్యూలు, జీవకణాలు ఆక్సిజనులోపం వల్లను, పోషక పదార్థాల లోపంవల్లను బాధపడుతాయి. అప్పుడు మరణం ఆసన్న మౌతుంది.

కేంద్ర నాడీ మండలం షాక్ తిన్న సమయంలో ఆపరేషన్ చేయడం చాల ప్రమాదకరం. పేషెంట్ అపరేషన్ టేబుల్ మీదనే మరణించవచ్చు. అట్లాంటి సమయంలో రక్త సరఫరా అమోఘంగా పని చేస్తుంది. నినిమారీలు వెనక్కు త్రిప్పినట్లుగా పేషెంటు వదుకున్న బల్ల తలక్రిందుగాచేసి "రక్తసరఫరా" చేయాలి. అప్పుడు రక్తం వెనక్కు నడుస్తుంది. రక్తంలో కీసెం గూడ ఎక్కువౌతుంది. గుండె మామూలు స్థితికి వస్తుంది. పేషెంట్ బ్రతుకుతాడు. అప్పుడు ఆపరేషన్ నిరపాయకరంగా చెయ్యవచ్చు.

అంటేగాకుండా రక్తం నాలుగైదు వారాల వరకు నిలవ వుంచాలంటే "సోడియం సిట్రేట్" మొదలైన వాటిలో నిలువజేయాలని తెలుసుకున్నాం. వీటిని (స్టెబిలైజర్లు) అంటారు లవణ సంబంధమైన ఈ స్టెబిలైజర్లలోగూడ ఒక సాధారణ లోపం వుంది. 'స్టెబిలైజర్లలో' నిలువ వుంచిన రక్తం వాడటంవల్ల 'రక్త సరఫరా' తర్వాత అలర్జైన 'సరఫరా చిక్కులు' కలగడానికి అవకాశం వుంది. అందువల్ల స్టెబిలైజర్లు లేని రక్తాన్ని 'రక్త సరఫరా'కు ఉపయోగించడంపంచిది.

శవాల్లోంచి తీసిన రక్తం నిలువజేయ దానికి ఏ స్టెబిలైజర్లు అవసరం లేకపోవడం ఆశ్చర్యకరం!!

ఈ విషయాన్ని డాక్టర్ 'సప్లండీన్' అనే రష్యన్ లేడీడాక్టరు కనుగొన్నది. శవరక్తం వాడటంవల్ల మామూలు మనిషి రక్తం వాడ్డంవల్ల వచ్చే చిక్కుంపు అరికట్టలు తగ్గించవచ్చునంటే మామూలు ఆరోగ్యం గల వ్యక్తిరక్తం కన్న శవరక్తంవాడటం ఎంతో ఉపయోగకరమ, నిరపాయకరమఅని తేలింది. శవరక్తాన్ని ఏ స్టెబిలైజర్లు లేకుండా మూడు వారాల వరకు నిలువ జేయవచ్చు. ఒకవేళ చనిపోయిన కొద్ది గంటల్లో రక్తం పేరుకొనే స్థితికి వచ్చిన క్రమంగా మామూలు స్థితికి వచ్చేస్తుంది. ఈవిషయం రష్యాలో 1940 కు పూర్వం జరిపిన (శవరక్త సరఫరా) 250 సరఫరాల్లోను, ఆ పిమ్మట పిఱయనంతంగా జరిపిన అనేకవేల సరఫరాల్లోను, రేలింది.

మామూలు రక్తానికి లేని ఈగుణం శవరక్తాని ఎలావచ్చింది? దీనికి ఖచ్చితమైన జవాబు దొరకటంలేదు, అయినా డాక్టరు 'బ్రియుఖొనెంకో' చెప్పిన వివరణే సబబుగా వుంది. రక్తం గడ్డకట్టక పోవడమనేది 'హైపిన్' లోని క్రాంబిన్ అనే దానివల్ల జరుగుతోంది. చనిపోయినతర్వాత కాలేయము, ఏడ్రాశయము, అస్పిరోమము (ఎముకలోని మెత్తని గుజ్జు) ముఖ్యంగా ఊపిరితిత్తులలో నుండి "అంటీ క్రాంబిన్" అనే రసం పూరి రక్తంలోకి ప్రవహిస్తుంది. అందువల్ల క్రాంబిన్ అడుగట్టి పోతుంది, గడ్డకట్టక పోవడమనేది జరగదు. అందువల్లనే శవరక్తం ఏ స్టెబిలైజరు లేకుండానే తాజాగా వుంటుంది.

పై కారణాల వల్ల శవరక్తం ఎంతో ప్రయోజనకారి. అంతమాత్రం చేత బ్రతికున్న వాళ్ళ రక్తం ఉపయోగించడం మానడానికి వీలులేదు. కారణం అన్ని శవాలలోంచి తీసిన రక్తం ఉపయోగపడదు, దీర్ఘవ్యాధులతోగాని, అంటువ్యాధులతోగాని హెమరేజ్ వల్లగానీ మరణించిన వాళ్ళరక్తం "రక్తసరఫరాకు" బాగా ఉపయోగపడదు.

రక్తసరఫరా - దాని ప్రయోజనాలు

'రక్తసరఫరా' అంటే ఏమిటో తెలుసుకున్నాం. అయితే దీనివల్ల ప్రయోజనాలేమిటి? ఏఏ సమయాల్లో ఇది ఉపయోగకరంగా వుంటుంది? అని తెలుసుకుందాం.

'రక్తసరఫరా'నాలుగురకాలనిచేస్తుంది.

1. ప్రత్యామ్నాయం: అంటే బదులుగా పని చేయడం. అంటే శరీరంలోంచి ఏ కారణంవల్లనైన రక్తం అధికంగా బయటికి స్రవించి పోయినప్పుడు ఆ పోయిన రక్తస్థానాన్ని ఆక్రమించి పరిణం సంభవించకుండా చేయడం.

2. రక్తం నిలుపుదల: శరీరంలో కొన్ని రక్తనాళాలకు పుళ్లు పడటంవల్ల ఆ రంధ్రాల నుండి నిరంతరం రక్తం స్రవించి పోతూ వుంటుంది. అప్పుడు ఆపరేషన్ చేసి ఆ రక్తనాళాలే కనుక్కొని, ఆ రంధ్రాలు మూసివేస్తే గాని రక్తస్రావం ఆగిపోదు. "రక్త సరఫరా చేయడం వల్ల ఆపరేషన్ లేకుండానే 'రక్తస్రావం' ఆగిపోతుంది. శరీరంలోకి రక్తాన్ని ఎక్కించినప్పుడు శరీరంలోని రక్తనాళాల్లో పీడనం పెరుగుతుంది. రక్తనాళాలు ఉబ్బడంవల్ల రంధ్రాలు మూసుకొని చిన్నవై రక్తస్రావం ఆగిపోతుంది.

3. ప్రేరకశక్తి రక్తం ప్రేరకశక్తిగా కూడా పనిచేస్తుంది.

ఇది కేవలం రక్తంవల్ల గాకుండా, ప్లాస్మాలోని "ఆల్బుమిన్ ఫ్రాక్షన్స్" వల్ల జరుగుతుంది. రక్తం పేరొకవ్యక్తి శరీరంలోకి ఎక్కించినప్పుడు ప్లాస్మాలోని "అల్బుమిన్" నాడీ మండలంలోని గ్రాహ్యకశక్తులకు ప్రేరకంగా పని చేస్తుంది. అందులో పుట్టుపించే ప్రేరకశక్తి కేంద్ర నాడీ మండలంద్వారా అన్ని జీవకణాలకు అందింపబడుతుంది. అప్పుడు జీవకణాల్లో నూతనమైన మార్పు, ఒకవిధమైన పునర్నిర్మాణం జరుగుతుంది ఇట్టిపు పేర్పేపు వ్యక్తుల "అల్బుమిన్" లో స్వల్పమైన తేడా లుంటాయి శరీరంలోనికి ఎక్కించబడిన రక్తంలోని 'ఆల్మిన్ ఫ్రాక్షన్స్' గ్రహీత రక్తంలోని "ఆల్మిన్ ఫ్రాక్షన్స్" తో పోరాటం సాగిస్తాయి. ఇది ఒక ఉపయోగకరమైన పోరాటం. దీనివల్ల జీవకణాలు ఒక విధమైన 'షాక్'కు లోనవుతాయి. ఈ షాక్ వల్ల దాదాపు చనిపోటి స్థితిలోవున్న ఆల్బుమిన్ ఫ్రాక్షన్స్ జీవకణాలనుండి బయటకు నెట్టివేయబడి, మూత్రపిండాలద్వారా విసర్జింపబడతాయి. ఈ విధంగా రక్తం ఎక్కించడంవల్ల ఒకవ్యక్తి శరీరంలోని జీవకణాలలోని ఉపయోగరహితము, శక్తిలేని పదార్థాలు నెట్టివేయబడి, జీవకణాలు నూతన శక్తిని పుంజుకుంటాయి. పనిషిలో ఉత్సాహాన్ని పెంపొందిస్తాయి. ఇలా రక్తం ఎక్కించడంవల్ల శరీరంలో చాలా కాలంగా మానిపోకుండా బాధపెడుతున్న "పుండ్లు" తొందరగా మానిపోయే అవకాశముంది.

4. విష నిరోధకశక్తి. శరీరంలో టైఫాయిడ్, టైఫస్, స్కార్లెట్ ఫీవర్ మొదలైన విషజ్వరాలవల్ల శరీరంలో ప్రవేశించిన రోగక్రిములు ఒక విధమైన విషాన్ని శరీరంలో పుట్టిస్తాయి. అప్పుడు రక్తం విషమయిత మౌతుంది. రక్తానికి విషాన్ని విరోధించే గుణం వుండటమే గాకుండా శరీరంలో ఒక భాగం నుండి మరొక భాగంలోకి రక్తం తొరకజకుండా నిరోధించగల గుణంవుంది. విష వాయు ప్రయోగంవల్ల విషవాయువు నేరుగా రక్తంలోని హెమోగ్లోబిన్‌లో కలిసిపోతుంది. అందువల్ల 'హెమోగ్లోబిన్' ఆక్సిజనును గ్రహించలేదు. పరిణామ సంభవించే అవకాశం వుంది. అట్టి సమయంలో జరిగే 'రక్త సరఫరా'వల్ల రక్తంలోని విషం బలగుండెకు వస్తుంది. గుండెలోనుంచి నెట్టివేయబడిన పలినరక్తం ఊపిరితిత్తులలో శుభ్రపడి స్వాధీనపర్చి గుండె కొస్తుంది. అప్పుడు ప్రసరణం పూర్తవుతుంది

రసమరుగు నిరలు రేణనాళకులలో కలుపబడి పుర్వై. కేశనాళికలందే వెంట్రుకల వంటి సన్నని రక్తనాళములు. వాటి గోడలు చాల పలుచగా ఒకేపొరతో వుంటాయి. కేశనాళికలని వీటిపేరాయి. కేశనాళికలు రసమరుగ్లోంచి పట్టుకొన్నవి రాను రాను పెద్దవయి చిన్న చిన్న సిరలుగా మారిపోతాయి. ఆ చిన్న సిరలన్నీ పెద్దసిరలలో కలుస్తాయి. ఆ విధంగా రసమరుగు సిరలు ఒకదానికొకటి రక్తనాళాలతో అంటుకొని వున్నాయి. సిరలో రక్తం ఎక్కించినా, రసమరులో రక్తం ఎక్కించినా రక్త ప్రసరణ 23 సెకండ్లలో జరుగుతుంది. కనుక సిరల్లో ఎక్కిస్తే రసమరి చేరడానికి ఎంతకాలం పడుతుందో రసమరిలో ఎక్కిస్తే సిరచేరడానికి అంతేకాలం పడుతుంది. అయితే సిరలోంచి తీసిన రక్తం సిరకే ఎక్కించాలి.

రక్తం ఎక్కించడానికి రసమరి కంటె సిరను ఎన్నుకోవడం మేలు. కారణం రసమరుల గోడలు సిరల గోడలకంటె మందంగా వుంటాయి. సిరల గోడలు సన్నగావుంటాయి అందువల్ల రంధ్రం చేసి సూది నెక్కించడానికి సిరకైతే సులువు. కనుక సిరలు ఎక్కువన్నాయి కనుక సులభంగా కనిపెట్టవచ్చు. పై కారణాల వల్ల రక్తం సిరకు ఎక్కించడమే మంచిది.

రక్తాన్ని నేరుగా గుండెలోకి గూడా ఎక్కించవచ్చు. గుండె పై భాగంలో సరిగ్గా రంధ్రానికి సమీపంగా సూదిని గుచ్చి, రక్తం వున్న గాజు ఆడీకి కలిపితే రక్తం నేరుగా గుండెకే సరఫరా అవుతుంది. అయితే ఇది చాల అపాయకరమైన పద్ధతి. ఎంతో అనుభవజ్ఞులు గూడ భయపడుకూడా చేస్తారు. ప్రాణం పోవడం రావడం వెంకట్టమీద పున్నపుడు ఈ పద్ధతి అనుసరించవచ్చు.

ఒక్క రక్తమే గాకుండా రక్తంలోని ఏయేభాగాలవైనా మనకు అవసరం రక్తంలోకి ఎక్కించవచ్చు. అవసరాన్నబట్టి ఎర్ర కణాల్ని, తెల్లకణాల్ని ప్లాస్మా, మాత్రమేగాని ఎక్కించవచ్చు. కొన్ని ప్రత్యేకమైన మౌలిక పదార్థాల్లో మార్పు లేకపోవడం, తొలగింపడం ద్వారా) అట్లా లేకాలు తొలగించిన జంతువుల 'బ్లడ్ సీరమ్'లో మానవుని రక్తంలోని ఎర్రకణాలు గడ్డ కడతాయో లేవో అని అనేక పరీక్షలు జరిపారు. పరిణాలు ఆశ్చర్యకరంగానే వున్నాయి. అలా గడ్డకట్టుకోవడం జరగకపోవడం విచిత్రం. అయితే ఇవి పరీక్షలు మాత్రమే. నిజంగా మనిషి రక్తంలోకి ఎక్కించి పరీక్షించాలనుకున్నారు బెజెనస్కీ. అయితే ఎవరు ఒప్పుకుంటారు. చివరికొక వ్యక్తి కనిపించాడు. ఆ వ్యక్తికి పరీక్ష చేసి విజయం పొందారు... ఆ వ్యక్తి తనే!

యిలా చాలా పరిశోధనలు జరిపారు. అన్నీ తృప్తికరమైన పరిణామాన్నే యిచ్చాయి.

ప్రొఫెసర్ యుగ్లోవ్, క్వాగిన్ 1958 లో దీనిని గూర్చిన వివరాలు ప్రచురించారు. 5 సంవత్సరాల్లో 500 లకు మించినలాంటి రక్త సరఫరాలు జరిగాయనీ, అన్నిట్లో విశిష్టమైన దుష్ఫలితాలు కలుగకుండా తృప్తికరమైన పరిణామాన్నిచ్చాయని రాశారు. జంతువుల రక్తం ఉపయోగించడం గురించి రష్యాలో యింకా పరిశోధనలు సాగుతుంటే రసమరిలో ఎక్కిస్తే సిరచేరడానికి అంతేకాలం పడుతుంది. అయితే సిరలోంచి తీసిన రక్తం సిరకే ఎక్కించాలి.

రక్తం ఎక్కించడానికి రసమరి కంటె సిరను ఎన్నుకోవడం మేలు. కారణం రసమరుల గోడలు సిరల గోడలకంటె మందంగా వుంటాయి. సిరల గోడలు సన్నగావుంటాయి అందువల్ల రంధ్రం చేసి సూది నెక్కించడానికి సిరకైతే సులువు. కనుక సిరలు ఎక్కువన్నాయి కనుక సులభంగా కనిపెట్టవచ్చు. పై కారణాల వల్ల రక్తం సిరకు ఎక్కించడమే మంచిది.

రక్తాన్ని నేరుగా గుండెలోకి గూడా ఎక్కించవచ్చు. గుండె పై భాగంలో సరిగ్గా రంధ్రానికి సమీపంగా సూదిని గుచ్చి, రక్తం వున్న గాజు ఆడీకి కలిపితే రక్తం నేరుగా గుండెకే సరఫరా అవుతుంది. అయితే ఇది చాల అపాయకరమైన పద్ధతి. ఎంతో అనుభవజ్ఞులు గూడ భయపడుకూడా చేస్తారు. ప్రాణం పోవడం రావడం వెంకట్టమీద పున్నపుడు ఈ పద్ధతి అనుసరించవచ్చు.

ఒక్క రక్తమే గాకుండా రక్తంలోని ఏయేభాగాలవైనా మనకు అవసరం రక్తంలోకి ఎక్కించవచ్చు. అవసరాన్నబట్టి ఎర్ర కణాల్ని, తెల్లకణాల్ని ప్లాస్మా, మాత్రమేగాని ఎక్కించవచ్చు. సీరమ్‌ను పొడిరూపంలో తయారుచేసి అవసరమైనప్పుడు కలుపుకొని వాడుకునేలా లెనిన్‌గ్రాడ్ బ్లడ్ ట్రాన్స్ ఫ్యూషన్ ఇన్‌స్టిట్యూట్‌వారు తయారు చేశారు. ఈ పొడిని అవసరమైనప్పుడు కలుపుకొని వాడుకోవచ్చు.

అంతేగాకుండా రక్తానికిబదులుగా ప్రత్యామ్నాయాలు పనిచేస్తాయి. అవి రింగర్‌లాక్ సొల్యూషన్, నార్మోసొల్యూషన్, నార్మాసల్, ట్యూబోపిసిన్, ట్రాన్స్‌ఫ్యూసిన్, ఇన్‌ఫ్యూసిన్, కొలాయిడల్ ఇన్‌ఫ్యూసిన్, మొదలగునవి, ఇవన్నీ బ్లడ్‌సీరమ్‌లోని ఎలాంటి పనులుచేస్తాయో అవన్నీ చేయగలవు.

పశువులరక్తాన్ని మనుషులకు ఎక్కించవచ్చా...?

రక్త సరఫరా పద్ధతి మీద ఎక్కువ ఆధారపడినకొద్దీ ఎక్కువ రక్తాన్ని నిలువ జేసుకొనివుంచుకోగలగాలి...! ఎంత రక్తమని సేకరించాలి? అందుకని శాస్త్రజ్ఞులు నిరంతరం "రక్త ప్రత్యామ్నాయాల"కోసం పరిశోధనలు జరుపుకొనివున్నారు. ఎంత రక్తం సేకరించినా సాలటంలేదు. బ్లడ్ సీరమ్‌కు మించిన 'ప్రత్యామ్నాయం' లేదు. అయితే యిది రక్తదాతల పద్ధతుల నుండి గ్రహించాల్సిందేగా! రక్తదాతల నుండి గ్రహించినరక్తం కాలపరిమితిగావుంటుంది. అవసరాలకు కావాల్సినంతగావుండదు. కాని, జంతువులరక్తం గూడా "రక్త ప్రత్యామ్నాయం"గా వుపయోగించుకోగలిగితే కొరత అంటూ వుండదు. అయితే మనిషి. ఆవు, గొర్రె, గుఱ్ఱము ఒకే జాతికి చెందినవారావు. ఒక జాతికి చెందినప్పుడు కంపాటిబిలిటీ సాధ్యంకాదు. ఆవు, గొఱ్ఱెల బ్లడ్ సీరమ్ ఉపయోగిస్తే రక్తం గడ్డకట్టుకొనిపోయి మనుషుల మరణించే ప్రమాదం వుంది.

అయితే ప్రఖ్యాత రష్యన్ శాస్త్రజ్ఞుడు లెనెన్‌స్కీ ఒక పద్ధతిని కనిపెట్టాడు, ఆ పద్ధతి ద్వారా జంతువులలోని విభిన్న జాతులలోని రక్తాల మధ్యగల తేడాలు తొలగింప వచ్చు. (కొన్ని ప్రత్యేకమైన పదార్థాలు కలపడంద్వారా) అట్లా తేడాలు తొలగించిన జంతువుల 'బ్లడ్‌సీరమ్'లో మానవుని రక్తంలోని ఎర్రకణాలు గడ్డ కడతాయో లేవో అని అనేక పరీక్షలు జరిపారు. పరిణాలు ఆశ్చర్యకరంగానే వున్నాయి. అలా గడ్డకట్టుకోవడం జరగకపోవడం విచిత్రం. యెలుగు నీటిలో వరసగా పడుచుకున్నట్టుంది రోడ్డు. ఎవరో సినిమా పాట పాడుతున్నారు. ఒక రిక్షా గణగణమని శబ్దం చేసుకుంటూ అతని ప్రక్కనుంచి కదిలిపోయింది. అతను నెమ్మదిగా నడిచి ఒక హోటల్ చేరుకున్నాడు. బాబూరావు. తనూ మొదటిసారిగా హోటల్లోకి వచ్చినవి ఆ హోటల్లోనే. అది గదులు గదులుగా వుంది. ముందు హాల్లో జనం ఎక్కువ మంది లేరు. లోపలికిపోయి ఒక మూలగా కూర్చున్నాడు. సర్వర్ అతని దగ్గరకు వచ్చి "ఏంకావాలిసార్" అని అడిగాడు. అక్కడ తనకు కావలిసినదేదో చెప్పి, అతనెళ్ళిపోగానే సర్వరు తిరిగిచూశాడు. తన పక్కన కుర్చీలో ఒకనల్లని తోలు సంచీ వుంది. అది లావుగావుంది. పైన ఎవరో విడువాడా ఉన్న కాస్త కూడా వుంది. దాన్ని చేతులోకి తీసుకుని ఆ చిరునామా చదివేందుకు ప్రయత్నించాడు పేరయితే చదవ గలిగాడుగాని ఇతర వివరాలేమీ అతని కర్థంకాలేదు. సర్వర్ వస్తున్నాడేమోనని తొంగిచూసి ఆ చూపులకు లేకపోవటంలో ధైర్యంచేసి ఆ సంచీ తెరిచిచూశాడు. అతని కళ్ళు తెరిగినట్లయింది. లోపల పరపరా కట్టలు కట్టలుగా నోట్లున్నాయి. అన్నీపదులూ, పందలూ...చేతులు వణికాయి. దాన్ని వెంటనే ఎక్కడ ఉంచేసి పుచ్చుదామని, సర్వర్ టీ తెచ్చి అతని ముందుంచి వెళ్ళిపోయాడు. అప్పారావు టీ తాగుతూ ఆలోచించాడు. పరపరాకాల ఆలోచనలూ అతన్ని కొట్టికిణాలు వేశాయి. మెదడు వేడెక్కిపోయింది. ఆ సంచి మీదున్న చిరునామా కాస్తతీసి అసలు పారేసి దర్జాంతా తీసుకుని ఎవేనా వెళ్ళిపోతే! అతనిమనసులో పదుక్షణంలో ముందు రంగనాయకి, చంద్రమ్మా, వెంకటాద్రి గిర్రున తిరిగి పోయారు. "ఛ" అనుకున్నాడతను. మళ్ళీ క్షణంలోనే మనసు కలకదీరిన నీటిలా స్వచ్ఛమయింది. వెంటనేలేచి, ఆ సంచి చేతిలోకి తీసుకుని కౌంటరు దగ్గరకువచ్చి, అంతకౌంటరులోవున్న వ్యక్తికిక్కి అందించాడు. అతను కొంచెం ఖాళీగా తెచ్చుకుని "ఆ మనిషిని నేను చూశానండీ. వచ్చేటప్పుడు ఈ సంచితోనే వచ్చాడు, మళ్ళీ వెళ్ళేటప్పుడు గమనించలేదు. ఈ మెట్లమీద నిలబడి స్టేషనుకు రిక్షామాట్లాడు కున్నాడు, ఉంటండి నేనూవస్తాను. రిక్షాలోస్టేషనుకువెళదాం. ఆయనసంచీఆయనకుఅప్పగించుదాం" అన్నాడు ఇవతలికి లేచివస్తూ. అప్పారావుకి చాలసంతోషమైంది. ఆ మనిషిని కనుక్కుని అది ఆయనకు అప్పగించితే తనకు రాబోయే "త్రిల్" ఊహించుకుని అతను హుషారుతో పయనం ప్రారంభించాడు. రిక్షాలో ఇద్దరూ స్టేషనుకి వెళ్లి త్వరత్వరగా ప్లాటుఫారంమీదకు వెళ్ళేసరికి మెయిలు కదిలేందుకు సిద్ధంగా వుంది అప్పటికే అందులోనుంచి దిగి, ఉపకులు పనగులుగా యివతలికి వస్తున్న ఒక ఆయనను చూసింది హోటలు వ్యక్తి సెద్దగా "ఆయగో...ఆయన" అన్నాడు. ఇద్దరూ ఆయన దగ్గరకు పరుగెత్తి తెల్పారు. ఆయన స్పురద్రూపు, బాలిష్ఠదేహి చూసి, వాళ్ళు చెప్పింది వినగానే ఆయన ముఖంలో ప్రశాంతత ఏర్పడింది. ఆయన అప్పారావు వంక అభిమానంతో చూస్తూ నిండిన ఉన్నట్టుంది దండికముకూ ఉంటగా అతన్ని అభినందించాడు. ఆయన అప్పారావును ఎంతగానో ఆదరించాడు, తన వూరికి తీసుకుపోయి పనిలో పెట్టుకున్నాడు.

అంతా విని వెంకట్రాది దాసమరికి వంక చాలా ఆప్యాయంగా చూశాడు. అతని కళ్ళల్లో పొంగి పొరలిన ప్రేమభావం గమనించగానే అప్పారావు గొంతు గద్గదిక మయింది. "బాబా" అన్నాడతను కన్నీళ్ళు కుమ్మరుకుంటూ, మరేమీ మాట్లాడలేక పోయాడు. మిగిలిన విషయాలన్నీ అతని కన్నీరే చెప్పింది, వెంకట్రాది లేచి అతని భుజంమీద చెయ్యివేసి "పద, ఇంటికి పోదాం; మీ అక్క ఇదంతా విని ఎంతగా పొంగి పోతుందో పద, నేనే ఇక్కడికి రిక్షాలో అపుకున్నాను" అన్నాడు.

మళ్ళీమరో బయలుదేరవచ్చాడు. అప్పారావు చేతిలో సంచీతో నడుస్తూ ఎంతో గొప్ప అనుభూతి పొందాడు. ఆ వల్లని నాలి. అక్కడ ఒకచోట నీటి దీపాలు. వాటి కాంతుల మధ్య నడిచిపోతున్న నిజమైన మనుషులు కర్మం

(మిగతా 6 వ పేజీలో)

పద్ధతిని ప్రత్యేకతను గుర్తించి మన ప్రభుత్వంవారా ఇతోధికంగా కృషిసలిపి దేశంమొత్తంమీద నాలిన్ని బ్లడ్‌బేంకుల్ని కేంద్రాలను బ్లడ్‌బాంక్ స్టిట్యూట్స్ నెలకొల్పి, జిల్లాకేంద్రాలలోనేగాకుండా తాలూకా కేంద్రాలలోగూడా బ్లడ్‌బ్యాంక్స్ "నెలకొల్పి" విరివిగా ప్రచారంచేసి దీన్ని మామూలు గ్రామ అందుబాటులోనికి తేవడం ఎంతైనా ప్రశంసనీయంగా వుంటుంది

కడేరం అన్నట్టుగా ఆరోగ్యపూరుడు అత్యావసరమైనప్పుడు "రక్త సరఫరా" ఉపయోగాలుగల "రక్త సరఫరా"

నీరసలబ్రతుకులు

— తలపాని రాధాకృష్ణ

★ ముక్తి ★

(5 వ పేజీ తరువాయి)

రంగనాయకిని గుర్తు చేసుకున్నాడు. ఆమె అభిమానంతో, ప్రేమతో తనవుందు నిలబడి నట్లయింది. ఏడుపు పొంగివస్తుంది, కళ్లనీళ్ళు తుళుకుమంటూనే లోపిన పైపుకి నడవటం ప్రారంభించాడు. వీధి దీపాలు దూర దూరంగా వుంటంవల్ల. వెలుగు నీడలు వరసగా పడుచుకున్నట్టుంది రోడ్డు. ఎవరో సినిమా పాట పాడుతున్నారు. ఒక రిక్షా గణగణమని శబ్దం చేసుకుంటూ అతని ప్రక్కనుంచి కదిలిపోయింది. అతను నెమ్మదిగా నడిచి ఒక హోటల్ చేరుకున్నాడు. బాబూరావు. తనూ మొదటిసారిగా హోటల్లోనున్నవి ఆ హోటల్లోనే. అది గదులు గదులుగా వుంది. ముందు హాల్లో జనం ఎక్కువ మంది లేరు. లోపలికిపోయి ఒక మూలగా కూర్చున్నాడు. సర్వర్ అతని దగ్గరకు వచ్చి "ఏంకావాలిసార్" అని అడిగాడు. అక్కడ తనకు కావలిసినదేదో చెప్పి, అతనెళ్ళిపోగానే సర్వరు తిరిగిచూశాడు. తన పక్కన కుర్చీలో ఒకనల్లని తోలు సంచీ వుంది. అది లావుగావుంది. పైన ఎవరో విడువాడా ఉన్న కాస్త కూడా వుంది. దాన్ని చేతులోకి తీసుకుని ఆ చిరునామా చదివేందుకు ప్రయత్నించాడు పేరయితే చదవ గలిగాడుగాని ఇతర వివరాలేమీ అతని కర్థంకాలేదు. సర్వర్ వస్తున్నాడేమోనని తొంగిచూసి ఆ చూపులకు లేకపోవటంలో ధైర్యంచేసి ఆ సంచీ తెరిచిచూశాడు. అతని కళ్ళు తెరిగినట్లయింది. లోపల పరపరా కట్టలు కట్టలుగా నోట్లున్నాయి. అన్నీపదులూ, పందలూ...చేతులు వణికాయి. దాన్ని వెంటనే ఎక్కడ ఉంచేసి పుచ్చుదామని, సర్వర్ టీ తెచ్చి అతని ముందుంచి వెళ్ళిపోయాడు. అప్పారావు టీ తాగుతూ ఆలోచించాడు. పరపరాకాల ఆలోచనలూ అతన్ని కొట్టికిణాలు వేశాయి. మెదడు వేడెక్కిపోయింది. ఆ సంచి మీదున్న చిరునామా కాస్తతీసి అసలు పారేసి దర్జాంతా తీసుకుని ఎవేనా వెళ్ళిపోతే! అతనిమనసులో పదుక్షణంలో ముందు రంగనాయకి, చంద్రమ్మా, వెంకటాద్రి గిర్రున తిరిగి పోయారు. "ఛ" అనుకున్నాడతను. మళ్ళీ క్షణంలోనే మనసు కలకదీరిన నీటిలా స్వచ్ఛమయింది. వెంటనేలేచి, ఆ సంచి చేతిలోకి తీసుకుని కౌంటరు దగ్గరకువచ్చి, అంతకౌంటరులోవున్న వ్యక్తికిక్కి అందించాడు. అతను కొంచెం ఖాళీగా తెచ్చుకుని "ఆ మనిషిని నేను చూశానండీ. వచ్చేటప్పుడు ఈ సంచితోనే వచ్చాడు, మళ్ళీ వెళ్ళేటప్పుడు గమనించలేదు. ఈ మెట్లమీద నిలబడి స్టేషనుకు రిక్షామాట్లాడు కున్నాడు, ఉంటండి నేనూవస్తాను. రిక్షాలోస్టేషనుకువెళదాం. ఆయనసంచీఆయనకుఅప్పగించుదాం" అన్నాడు ఇవతలికి లేచివస్తూ. అప్పారావుకి చాలసంతోషమైంది. ఆ మనిషిని కనుక్కుని అది ఆయనకు అప్పగించితే తనకు రాబోయే "త్రిల్" ఊహించుకుని అతను హుషారుతో పయనం ప్రారంభించాడు. రిక్షాలో ఇద్దరూ స్టేషనుకి వెళ్లి త్వరత్వరగా ప్లాటుఫారంమీదకు వెళ్ళేసరికి మెయిలు కదిలేందుకు సిద్ధంగా వుంది అప్పటికే అందులోనుంచి దిగి, ఉపకులు పనగులుగా యివతలికి వస్తున్న ఒక ఆయనను చూసింది హోటలు వ్యక్తి సెద్దగా "ఆయగో...ఆయన" అన్నాడు. ఇద్దరూ ఆయన దగ్గరకు పరుగెత్తి తెల్పారు. ఆయన స్పురద్రూపు, బాలిష్ఠదేహి చూసి, వాళ్ళు చెప్పింది వినగానే ఆయన ముఖంలో ప్రశాంతత ఏర్పడింది. ఆయన అప్పారావు వంక అభిమానంతో చూస్తూ నిండిన ఉన్నట్టుంది దండికముకూ ఉంటగా అతన్ని అభినందించాడు. ఆయన అప్పారావును ఎంతగానో ఆదరించాడు, తన వూరికి తీసుకుపోయి పనిలో పెట్టుకున్నాడు.

అంతా విని వెంకట్రాది దాసమరికి వంక చాలా ఆప్యాయంగా చూశాడు. అతని కళ్ళల్లో పొంగి పొరలిన ప్రేమభావం గమనించగానే అప్పారావు గొంతు గద్గదిక మయింది. "బాబా" అన్నాడతను కన్నీళ్ళు కుమ్మరుకుంటూ, మరేమీ మాట్లాడలేక పోయాడు. మిగిలిన విషయాలన్నీ అతని కన్నీరే చెప్పింది, వెంకట్రాది లేచి అతని భుజంమీద చెయ్యివేసి "పద, ఇంటికి పోదాం; మీ అక్క ఇదంతా విని ఎంతగా పొంగి పోతుందో పద, నేనే ఇక్కడికి రిక్షాలో అపుకున్నాను" అన్నాడు.

మళ్ళీమరో బయలుదేరవచ్చాడు. అప్పారావు చేతిలో సంచీతో నడుస్తూ ఎంతో గొప్ప అనుభూతి పొందాడు. ఆ వల్లని నాలి. అక్కడ ఒకచోట నీటి దీపాలు. వాటి కాంతుల మధ్య నడిచిపోతున్న నిజమైన మనుషులు కర్మం

(మిగతా 6 వ పేజీలో)

కవితా సమీక్షణ

(5 వ పేజీ తరువాయి)

రష్యన్ విప్లవకవులు వి. జి. బెలిన్‌స్కీ-అర్జాన్యెర్ పుష్కిన్ కవితపై వ్రాస్తూ యిలా అంటారు.

"పరిణత సూక్ష్మమైన క్లిష్టమైన విద్యా జీవిత చాయలను గ్రహించకుండా కేవలం మైత్రైన సామాన్య జీవిత చాయలను మాత్రం గ్రహించేశాను ఎన్నడూ గొప్పకవి కాలేరు, అతను జాతీయ కవి అని గర్వంగా చెప్పుకొనడానికి ఆస్కారముంటుంది. జాతీయ మహాకవి బదాను పెద్ద మనిషీ కైతుని కూడా అతని ధోరణిలో మార్చాడింపగలుగుతాడు."

గద్య పద్యాల సమ్మేళనంలో కవితకు ఒక అపూర్వ ఓజస్సు సిద్ధించి-వాస్తవికతను చిత్రించడంలో నవశక్తి లభిస్తుంది. గతాను గతికంగా వస్తున్న సంప్రదాయ విచ్ఛేదం వల్లనూ, పొందికగా వస్తున్న కవితా స్వరూపానికి వైరుధ్యం కల్పించడంవల్లనూ ముక్తఛంద స్వరూపానికి భ్రాంత దిగ్భ్రమైన నవ్యత లభిస్తున్నది. ఈ ముక్తఛంద కవితా ప్రక్రియలో కవి తన మనోగత భావాలను ఆవేశాలను-ఆలోచనలను వైట పెడుతున్న స్వగత ధోరణి కొంత యధేచ్ఛగా అలవడ్డుకుంటాయి. పాఠకునితో నేరుగా ఉపన్యాస పద్ధతిలో ఉద్ఘాటిస్తున్న ప్రసంగ ధోరణి కొంత, తన వైయక్తిక సుఖ సంతోషాలను, దుఃఖాలను, హృదయ గత అనందాలను ఆత్మీయుడుగా వెల్లడించే ధోరణి కొంత సమీకరిస్తాయి. కవికిగల వ్యక్తిత్వం లోని జ్ఞానేంద్రియాదులహితులు తమంత తామూగా ఈ కవితా ప్రక్రియలో చోటు చేసుకోగలుగుతాయి.

పడిమంది నడవని బాట వెంబడి నడిచి పోవడం ఎప్పుడూ దుర్గమ మార్గమే. తనంత తానుగా మార్గాన్ని నిర్దేశించుకుంటూ పురోగమించడం ఉత్తమ పద్ధతి. అసలు నడవకుండా ఉండటం అతను పద్ధతి అని పేరే చెప్పనక్కరలేదు.

కేవలమూ తిలక్ కవితలోని వస్తు వైవిధ్యమేకాక అతని కవిత

సాహితీస్రవంతి

సీరియల్

ముక్తి

శ్రీ పెద్దిభొట్ల సుబ్బరామయ్య

పూర్వకథ

9

సాయంకాలపు నీరెండ లేతనీవి ఆకులకు రాగి రంగు పూస్తున్నది. అంత పరకూ నిరంతరంగా వెలిగిన సూర్యబింబం చల్లబడి ప్రభాహీన దూరంగా క్రుంగిపోతున్నది. మరొక వైపున అప్పుడే సన్నని చంద్రరేఖ కనబడుతున్నది. వాకిట చిన్న కాటాపల్లడడిమీద చివర చిన్న పక్షి ఏదో ఎగిరివచ్చి కూచుని రాగాలు తీస్తున్నది.

వెంకటాద్రి మనసులో కలవరపాటును అతి ప్రయత్నం మీద అణచుకుంటూ, చేతులు కట్టుకుని వాకిట్లో అటూ ఇటూ పచార్లు చేస్తున్నాడు. లోపల అంతా హాయి విడిగావుంది.

చంద్రమ్మ ప్రసవవేదన పడుతున్నది. ఆ ప్రశాంత సంధ్యా సమయంలో ఆ పల్లపు ముసికివీటలో ఉన్నవారికి రోడు మరొక జీవి తన లోకంలో వచ్చిపడాలని దాదాపుగా ప్రయత్నం చేస్తున్నది. ఆ ప్రయత్నం పరమ భీకరంగా, చంద్రమ్మను క్షోభపెడుతున్నది. జీవితమంతా గుండెలో మాధుర్యంనింపగల ఆ సంతానం, భూమి మీద పడేటప్పుడు తల్లిని పెట్టే యమయాతన అనుభవించక తప్పటంలేదు.

వెంకటాద్రి వారం రోజుల క్రిందట ఒక నాడు, పేపర్‌మెంటు మీద చిలక జోస్యం చెప్పే వాడి దగ్గరకు వెళ్ళి రెండు ప్రశ్నలు అడిగాడు. అందులో మొదటిది అప్పారావును గూర్చినది. చంద్రమ్మ కళ్ళనీళ్ళు పెట్టుకుని "ఏమైనాడో వెధవ!" అని దిగులుపడుతూ తూర్పోవడం అతడు చూశాడు! చిలక జోస్యం చెప్పేవాడు కన్నింగ్‌గానే అతన్ని ఆ విషయం అడుగుదామనిపించింది. మనసులో ఒకమూల "ఆఁ! ఇవన్నీ నిజం కావచ్చాయా?"అని అనుమానం లేకపోలేదు, అయినా ఉత్కంఠంతో అతన్ని సమీపించి నిలబడ్డాడు. అక్కడ అప్పుడే ఎవరో నిరుద్యోగిగాబోలు మాసిన గుడ్డలతో కూచుని ఉండి జోస్యంచెప్పించుకుంటున్నాడు. అతడు "వుద్యోగం ఎప్పుడు వస్తుంది?" అని ప్రశ్న అడిగితే, నెలరోజులు గడువులో తప్పక వొదుకుతుందని ఫలితం వచ్చింది. అది వినగానే అతని ముఖంలో అంతవరకూ గూడుకట్టుకునివున్న నిరాశా, నిస్పృహలు తొలగి క్షణంపాటు కళకళలాడింది. మాసిన లాల్చీజేబులోనుంచి పదిపైసలు తీసిఇచ్చి, అతడు తేరికపడిన మనస్సుతో నడిచిపోయాడు. వెంకటాద్రికూచున్న, అప్పారావును గురించి మనసులో అనుకుని ప్రశ్నించాడు. చిలక పంజరంలోనుంచి నెమ్మదిగా నడిచివచ్చి, తీపిగా కాగితం కవళ్లమీద అటూ ఇటూ తిరిగి ఒక కవరును ముక్కుతో ఇవతలికి లాగి, కానిని గింజలు పలహారం అందుకుని లోపలికి వెళ్ళిపోయి "క్రిరిక్, క్రిరిక్" మని కూసింది! అతడు దాని నిండుకుని చదివాడు. అందులో సారాంశం ఇది. "నువ్వు తప్పిపోయిన వారిని గూర్చి ఆందోళనపడుతున్నావు. అమ్మా అక్కరలేదు దక్షిణంగా వెళ్ళిన మనిషి తనంతట తానే కన్పిస్తాడు. అతడు బాగున్నాడు. దిగులు అక్కర్లేదు." దీంతో వెంకటాద్రికి నమ్మకం కల్గింది. అతని మనసులో తనకు పుట్టబోయేది మొగపిల్లవాడో అతనికి కనుక్కుందామని కోరిక కల్గింది. మరో ప్రశ్నడిగాడు. ఆ ప్రశ్ననడిగారాలేదు, అకవరులో "నువ్వు ఇల్లుకట్టేందుకుచేసే ప్రయత్నాలు ఇప్పట్లో నేరవేరవు" నిత్తింది. వెంకటాద్రి "నేనడిగింది అదికాదు" అనిఏదోచెప్పబోతుండగా ఆజోస్యం చేప్పేవాడు చెయ్యెత్తి ఆపి "కావలిస్తే మరో ప్రశ్నఅడుగు. మేం చెప్పింది తప్పనరు" అన్నాడు. వెంకటాద్రికి చిరాకు వేసి లేచి తన దోవన తాను వచ్చేశాడు.

ఇప్పుడు అతడు అటూఇటూపచార్లుచేస్తూ "ఎవరయితేనేం? ఆడపిల్లయినా, మొగపిల్ల వాడయినా భగవంతుడిచ్చాక ఒప్పు కోక తప్పుతుందా? ఏమిటో మనసిచ్చిగాని, ఎవరయితేనేమి!" అనుకున్నాడు.

రామకోటి కోతులతో నడిచిపోతూ "ఏమయ్యా! అట్టా పరధ్యానంగా కూచున్నావేం!" అని అడిగాడు.

వెంకటాద్రి ఉలికిపడి "ఏంలేదులే రామకోటి అని బదులు చెప్పాడు.

చిట్టిబాబు పరుగున వచ్చి అతని ఒళ్ళో కూర్చున్నాడు. అతడు కొద్దినేపటి క్రితం బడినుంచి వచ్చీ రాగానే గాలిలాగా విడుగుగా లోపలికి వెళ్ళబోయాడు. అప్పుడు వరాలు అతన్ని పట్టుకుని ఆపి తమ ఇంటికి తీసుకు వెళ్ళింది. చిట్టిబాబు బుద్ధిగా ఆమె వెంట వెళ్ళి, ఆమె పెట్టిన చిట్టిగారెలు రెండుతిని, మంచి నీళ్ళు తాగి ఆడుకోవడానికి వెళ్ళి ఇప్పుడే తిరిగి వస్తున్నాడు.

అతడు వెంకటాద్రి గడ్డాన్ని పట్టుకొని "అమ్మ ఎందుకు ఏడుస్తున్నది?" అని అడిగాడు.

వెంకటాద్రికి నవ్వు వచ్చింది. అతడు చిట్టిబాబుని దాగా దగ్గరకు తీసుకుని" ఏడవటంకాదు చిట్టి బాబూ! నీకో తమ్ముడో, చెల్లాయో వస్తారు" అని చెప్పాడు.

చిట్టిబాబు ముఖం వికసించింది. "మొన్న రమణగారింట్లో వచ్చినలాటి పాపాయేనా?" అని అడిగాడు. వెంకటాద్రి "ఆఁ! అంతే. అటువంటి పాపాయే" అని చెప్పాడు.

రమణ అనే ఆ కుర్రవాడింట్లో అతని అక్కయ్యా నీళ్ళాడింది. అప్పుడు రమణను అంకరూ "నీకు చెల్లాయి పుట్టిందిరోయ్!" అన్నాడు, చిట్టి బాబు, ఆ పాట వినగానే రమణ ముఖం ఎందుకో ఎర్రబడడం వాడు "పోండి" అంటూ నీగుతో కొత్త తరహా నటన చెయ్యటం గమనించాడు. ఆ పిలకందమను వాళ్ళిద్దరు వెళ్ళి చూశారు కూడా. చిట్టిబాబుకు ఆ పిల్ల ఏమీ బాగాలేదు. ఎర్రగా నెత్తుటి గుండ్లలావుంది. పనిపిల్ల, పైగా నెత్తి మీద బట్టుమని రెండు వెంట్రుకలు కూడా లేవు. గుప్పెళ్ళులిగించి ఉరికే ఏడుస్తోంది.

చిట్టిబాబు వెంకటాద్రి ఒళ్ళో నీలుగా నక్కుకుని పడుకుని కళ్ళు మూసుకున్నాడు. వెంకటాద్రి అతని ముఖంలో చూస్తూ కూచున్నాడు. ఎంత ఆలోచించినా దాని కట్టడి చేసుకున్నా ఆ విషయం అతని మనసులో మాటి మాటికి పునరావృతం అవుతూనేవుంది.

ఆ విచిత్ర సన్నివేశంలోని పాత్రలుకూడ అతని మనఫలకం మీద అచ్చుగుద్దినట్టు పడుతూనే ఉన్నాయి.

అది దాదాపు ఎనిమిది ఏళ్ళ క్రిందట సంగతి. తన తండ్రి తాతలు పుట్టి గిట్టిన ఆ పూడు పదిలి. ఆ క్రిందటి సంవత్సరమే యీ నగరం చేరుకున్నాడు. మొదటిరోజున పెళ్ళాం తల్లి వెంటరాగా రైలుదిగిన వెంటనే కళ్ళు నీళ్ళు తిరిగాయి. జీవితంలో యింత పెద్ద మార్పు వస్తుందని అతనెన్నడూ కలలోనైనా అనుకోలేదు. విధి తన జీవితంతో హేలగా, లీలగా, జూదం ఆడుతున్నట్టు తోచింది. ఈ రణగొణ ధ్వనిలో, ఈ నాగరికతలో, అరణ్యంలాంటి యీ నగరంలో, ఎక్కడికి వెళ్ళాలో ఎలా కాలంగడపాలో అతనికి అర్థం కాలేదు.

రైలుదిగి స్టేషనుకు ఎదురుగానున్న రోడ్డు వెంట నడుస్తూ ఉంటే 'సడ్రు, సడ్రు' నదూసుకుపోతున్న రిక్షాలూ, జట్కాలూ, బస్సుల మధ్య అటూ ఇటూ తప్పుపడుతూ క్రూర మృగాల మధ్య బెదిరి పరుగెత్తే లేడి పిల్లల వలె తనూ, తల్లీ, చంద్రమ్మ నడిచారు. "సత్ర మెక్కడైనావుందా?" అనే తన ప్రశ్నకు అయిదారుగురి దగ్గరనుంచి సమాధానంహాజారాలేదు. చివరకు అంతా సరిగా స్థిరపడి కాస్త కాలు బుదుటుకునే సరికి పెద్ద ప్రళ్ళాటకం ఎదుట నిల్చింది. ఏం పని చేస్తే తనకూ, భార్యకూ, తల్లికీ తిండికి గడుస్తుంది? కొద్ది రోజుల వ్యవధిలో ఆ చిక్కుకూడా విడిపోయింది. తర్వాత కొంతకాలం పాటు నెమ్మదిగా స్థిరపడి నిలదొక్కుకున్నాడు. అప్పట్లో జరిగిన సంగతి యిది.

నిద్రమత్తులో వాలిపోతున్న రెప్పలను బలవంతంగా పైకెత్తి చిట్టిబాబు "నాకు నిద్రొస్తున్నది"అన్నాడు. వెంకటాద్రి అతన్ని తన ఒళ్ళో సరిగ్గా పడుకోబెట్టుకొని జోకొడుతూ "పడుకో" అన్నాడు. పడు నిమిషంలో చిట్టిబాబుకు నిద్ర పట్టింది. లోపల ఏమీ అలికిడి వినరావటంలేదు. పరిస్థితి ఎలావుందోఏమో!

అనాడు తాను, అట్టే జన సమ్మర్దం లేని పేటలో, నాలుగురోడ్లు కూడలిలో రిక్షా ఆపుకుని వున్నాడు. వెనకనుంచి తప్పట్లు విని పించగా, వెంటనేలేచి రిక్షా ఆవైపుకు లాక్కుని వెళ్ళాడు, లైటు వెలుగులో, ఆ యింటి వంటలో యిరవైసంవత్సరాలు నిండని ఒక పడుపు పడ్డని విగ్రహంలాంటి అమ్మాయి నిల్చునివుంది. ఆమె సౌందర్యవతి అయినా మొహం ఎందుకో పాలిపోయి నట్టుంది. చెవుల చుట్టూతిప్పలకు ఫ్లాసల్ గుడ్డ చుట్టుకొనివుంది, ఆమె రిక్షాలాగానే వెంకటాద్రిని లోపలికి రమ్మని సైగచేసి ఒక పెట్టె చూపించి, "ఇది రిక్షాలో పెట్టు" అన్నది. తాను తలవూపి ఆపెట్టెను అందుకొని రిక్షాలో ఉంచాడు. తర్వాత ఆయింటికి తాళంవేసి రైట్రార్సి ఆమెకూడావచ్చి రిక్షా ఎక్కింది. ఆమె చుట్టుపరిగా జూనించిన ప్రకారం తాను "రంజు" మని రిక్షాతొక్కడం ప్రారంభించాడు. అది చాల అందమైన రాత్రి. రోడు పక్కదీపాలతో తోడుగా చాల వెందరాళ్ళ పువ్వు పువ్వులా తేల్లని వెన్నెలలో కాన్పి కాంతితో ఆ ప్రదేశం ముంచెత్తుతున్నది. దాదాపు అరమైలు దూరం వెళ్ళిన తర్వాత అమె ఒక పడ్డ మేడ ముందు అతన్ని ఆపి. "ఇప్పుడే వస్తాను. రెండునిముషాల్లో..." అంటూ దిగి ఆ యింట్లోకి వెళ్ళింది. వెంకటాద్రి రిక్షా ఆపుకుని అక్కడే నిలబడ్డాడు. అదే నిలబడటం...ఎంతసేపని చివరకు మొదటి అట వదిలేవేళకు తను తొంచరగా నడుస్తూ ఆ మేడ లోపలికి పోతోతే సింహద్వారం పక్కనే సింహంవంటి పెద్ద కుక్క ఒకటి భయంకరంగా అరుస్తూ మీద పడింది. తాను తప్పుకొని బయటికి వచ్చేసరికి లోపల వరండాలో లైటు వెలిగింది. ఒక నడివయసు వ్యక్తి "ఏమిటమ్మా ఎవరు?" అంటూ బయటికి వచ్చాడు. వెంకటాద్రి అంతా చెప్పగా విని" మా ఇంట్లోకి ఎవరూ రాలేదు. అసలా మనిషి ఎవరో కూడా మాకుతెలీదు. వెళ్ళు-వెళ్ళు"అన్నాడు. మరుక్షణం పంఖలో లైటు తప్పున ఆరిపోయింది. ఆయన లోపలికి వెళ్ళిపోయాడు. వెంకటాద్రి కళ్ళు తిరిగి పడబోయి, తమాయించుకొని. పళ్ళి నెమరివిరి బయటబడేసిన బోటికి రిక్షాను యాచ్చుకు వెళ్ళాడు.

అక్కడ పెద్ద తాళం ప్రత్యక్షమయింది. పక్కవారి నడిగితే 'ఆ యిల్లుకలవాడు ఎప్పుడూ అక్కడ పుండర'నీ, 'అ భాగం మామూలుగా అద్దెకిస్తుంటారనీ', 'సాయం త్రంవరకూ ఎవరో తల్లీ కూతురూ ఉండేవా'నీ 'ఇప్పుడెవరూ లేర'నీ చెప్పారు. వెంకటాద్రికి భయం వేసింది. ఆ పెట్టె పంక చూశాడు. అందులో ఏముందో? గొంతు తడి ఆరిపోయి నిలువెల్లా వణుకు పుట్టుకు వచ్చింది. ఇంతలో అందులోనుంచి "కెవ్వు" మని ఏడ్పు విన్పించింది.

వెంకటాద్రి పులికిస్తడాడు. అవసిపిల్లవాడి ఏడుపు పళ్ళీ యిప్పుడు వినిపిస్తుంది కాదోలు. కాని ఆనాటి పరిస్థితి వేరు. అది తనకుభయం కల్గించింది, ఇప్పుడో! అది తన చెవులకు అమృత తుల్యంగా వినిపిస్తుంది.

ఆ చిట్టిబాబు, తనకేమీ కాని అవసివాడు కాలక్రమేణా తనకు సర్వస్వమయినాడు. ఆ తేలిని తేట లూ, ఆ చుడుకు దనమూ, అవర్ణనీయ్యా. కళ్ళలోని వెలుగూ చూస్తూ ఉంటే, ఎవరో కర్మఫలం తీరని యోగి పని ఆ మనిషిని క్రిందకు దింపుతున్నాడు. మనిషి ఎర్రగా, పొడుగ్గా పుండేవాడేమో, పెద్ద నైజు దుంగలాగున్నాడు. క్రింద పడుకోబెడితే...ఆ తర్వాత అతన్ని పూర్తి పెట్టేటప్పుడు మా వాడాకరు "వెయ్యికాలపొలం సంపాయించాడు... ఎందుకూ: యీ కాస్త స్థలం బారింది చివరకు" అన్నాడు. ఆయనకు పిల్లలులేరనీ, వారసులు కూడ లేరనీ, అంత ఆస్తినీ గవర్నమెంటు తీసేసుకున్నదనీ చెప్పుకున్నారప్పుడు. ఇదంతా ఎందుకు చెప్పానంటే ఈ మి ఎవడికి స్వంతమయ్యా? గాలి. నీళ్ళు. ఆకాశమూ ఏ ఒకడికీ స్వంతం కావనుకో, మాయలో పడి అనుకోవటమే తప్ప..." అన్నాడు.

రత్నం నవ్వి, "సరే, నీదంతా గొడవ:" అన్నాడు. తర్వాత వాళ్ళిద్దరూ త్వరత్వరగా నడిచి వెళ్ళారు.

వెంకటాద్రి ఎదుటకన్ను అదిరింది. రత్నంతో "ఎందుకో ఎదుటకన్ను అదురుతున్నదయ్యా" అన్నాడు.

రత్నం నవ్వి "అంటే ఆడపిల్ల అని దానర్థం. అంతకంటే మరే మీ కాదు" అన్నాడు. ఇద్దరూ ఒక చిన్న హోటల్లోకి వెళ్ళి కూర్చుని "టీ" చెప్పారు.

అంతలో పుడిగాలిలా "బాబా" అంటూ వచ్చాడు అప్పారావు. వెంకటాద్రికి ఆశ్చర్యంతో కొద్ది క్షణాలు నోట మాట రాలేదు. అప్పారావు ఒక బెంచీమీద చేతిసంచీ పుంచి "మొహం కడుక్కు వస్తాను. ఇప్పుడే రైలు దిగి వచ్చాను." అంటూ ప్రక్కకు నడిచి వెళ్ళాడు.

అతను బాష్ బేసిన్ దగ్గర మొహం కడుక్కుంటుండగా, వెంకటాద్రీ, రత్నం ఇద్దరూ అతని వంక చూస్తూ పుండిపోయారు. అతడు మొహం తుడుచుకుంటూ వచ్చి "ఏమిటలా ఆశ్చర్యంగా చూస్తున్నారు?" అంటూ నవ్వి వెంకటాద్రి వంకకు తిరిగి "అక్కా ఎలా పుంది బాబా" అని అడిగాడు.

వెంకటాద్రి తల వూపాడు. ఏమీమాట్లాడ లేదు. రత్నం మాత్రం "నీకు మేనల్లుడో, మేనగోడలో దిగబడతాడు. కొంచెంసేపాగితే" అన్నాడు.

అప్పారావు ఎంతో సంబరపడిపోయాడు. తర్వాత వెంకటాద్రితో "నువ్వేమీ ఆతగవేం బాబా, నీ దెన్నో సంగతులు చెప్పాలి" అన్నాడు.

వెంకటాద్రి నవ్వుతూ"చెప్పు...వింటాను, అన్నాడు.

అప్పారావు "ఆగు. ముందు వస్తు క్లాసు టీ తాగాలి. లేకపోతే హుషారు రాదు" అని సర్వరును పిలిచి "ఒక స్ట్రాంగ్ టీ" అని చెప్పి సావధానంగా బాబూరావు తనతో పెట్టుకున్న లావాదేవీలు రంగనాయకి, తాను కలిసి చేసిన పనులు, ఆమె తన పట్ల అవిమానంతో, ద్వేషంతో, తా నొక్కడే పట్టుబడి తనను విడిపించటమూ అన్నీ వివరంగా చెప్పాడు.

ఆనాడు స్టేషన్లో దిగిం తర్వాత కొత్తగా మళ్ళీ జన్మ ఎత్తినట్లయింది అప్పారావుకు. అతని మనసు తేలిక పడిందిగాని ఏదో అవ్యక్తమయిన దాన అతన్ని వదిలిపోలేదు. ఇంటికి పోదామనీ, అక్కనూ, బావనూ చూద్దామనీ విపరీతమయిన కోరిక అయితే కలిగిందిగాని మనసొప్పలేదు. గేటులో ఒక టిక్కెట్టిచ్చి, బయటకువచ్చి, తన దగ్గరున్న రెండో టిక్కెట్టును చేతిలో పుంచుకొని

(మిగతా 4 వ పేజీలో)

దోమలకు అంజలి!

గత చరిత్ర ఘనతతో
మా జీవితాలతో చెలగాట
మాడుతూన్న ప్రబుద్ధులను
పూజిస్తే మేలని భజనచేశా
ఆల వైకుంఠపురంలో
విదేశీ మధుపు నిషాలో
ఖుషీగా, వెచ్చగా
శృంగార రేఖీ విలాసాల్లో
తేలిపోయే మా రాజులకు

శ్రీ కవులూరి

మా భక్తులఘోష విన్పించదని
అనుభవం చెప్పింది.

*

అధికారం కల్గిన
అదృష్టవంతులు వాళ్ళు
నోరువాయీ ఉన్నవాళ్ళు
రక్షక భటులూ,
చెరసాలలూ
న్యాయస్థానాలూ
వాళ్ళకు రక్షణ

*

అయికని వాళ్ళను
ఏమన్నా ఉసుకోరు మరి.
కనక వారిని ఏమీ అనను!

*

మిమ్మల్ని మించిన జీవులు వాళ్ళు
వాళ్ళకు చెవులూ, కళ్లూఉన్నా
మేం కన్నించం! మా మాటలు
విన్పించవు
మీరు, మీ సంతానం అంటే
వాళ్ళకు మహా యిష్టం!
మురికి కాల్వలనూ,
చెత్తా చెదారాన్నీ పెంచి
మీకు శ్రేయో రాజ్యంగా
రయారు చేస్తున్నారు వాళ్ళు
వాళ్ళను పూజిస్తున్న మాకు
మురికి వాడలను ప్రసాదిస్తున్నారు!
వాళ్ళను మీరు పూజిస్తేకాదు
మీపై యింత ప్రేమఉన్నా
వాళ్ళు మిమ్మ దరిజేరనీరు
అది తెల్సుకోండి మీరు!
మిమ్మల్ని ద్వేషించే నాపై
మీ రెందుకింత ప్రేమ?
ప్రేమతో మీరిచ్చే
ముద్దులకూ, ఇంజక్షన్లకూ
నేను అనర్హుణ్ణి
సంగీత రసహీనుణ్ణి నేను
నాకు వద్దు మీ సంగీతం,
అంద నెత్తురు లేనివాణ్ణి
ఉన్న కాస్త "మలిన" నెత్తురును
పీల్చివేసి మలినం కారండి
ఉన్నమాట చెప్తున్నా
అంతస్తులో మీరూ
నాకూ ఎంతో తేడా
మీతో వలదు నాకు నేస్తం
మిమ్మల్ని ప్రేమించే
మీ అంతస్తుగల రసికులనే
ప్రేమించి తరించండి!
అసమానుల మధ్య నేస్తం
అపాయకరం నాకు,
రక్షణ దుర్గాలు లేవునాకు
నా బతుక్కి తెరలు లేవు
తెలివి మీరిన వాణ్ణికానను
తెలివి మీరసని హామీ
యిమ్మంటే ఎలా యివ్వగలను?
ఆమాట కాలాన్నే అడగండి
మీరైనా నా మొర వింటారన్న
ఆశతో అంజలి ఘటిస్తున్నా
నా బతుకు నన్ను బతక నివ్వండి!
సామాన్యుణ్ణి నేను
నాజోలికి రాకండి!

శ్రీ తిలక్ కవితా సమాలోచన

(గతసంచికతరువాయి)

తిలక్ తాత్కలచింతనలో ఒక ప్రముఖమైన పరిణామం 1940 లోనే కనిపిస్తుంది. అది ప్రధానంగా స్వాత్మకభావవాదం (సబ్జెక్టివ్ ఐడియలిజం) నుంచి వస్తుత్మక భావవాదంలోకి అతని కవితా వ్యాపారం పరివర్తన పొందింది. ఈ సత్యం మనకి ద్వితీయ ప్రపంచ యుద్ధ సమయంలో (1942 ప్రాంతం) వెలువడిన జాగ్నాకార్టా, సైనికుని ఉత్తరం మున్నగు రచనలలో స్పష్టమవుతుంది.

నవత తృతీయ సంచికలో ప్రచురితమైన

శ్రీ సోమసుందర్

శ్రీ దేవగుంట మోహన్‌ప్రసాద్ 'రహస్యంత్రి' అనే కవితను సంపాదక వ్యాఖ్య వ్రాస్తూ శ్రీ సుందర్ యిలా అన్నారు. "ఆధునిక కవితత్వంలో ఉత్తరాల రూపంలో కవిత చాల వచ్చింది. 'దీని ప్రారంభించిందెవరో'నని, అదొక ప్రత్యేక ప్రక్రియగా రూపొందింది." అని.

ఉత్తరాల రూపంలో ఆధునిక కవితను ఒక నిర్దిష్ట స్వరూపమిచ్చి ప్రారంభించిన ఆద్యుడు శ్రీ తిలకే! అదీ ఈ సైనికుని ఉత్తరంతోనే. ఇది మొదటిసారి ప్రతిభతో ప్రచురితమై-తర్వాత కల్పనలో వెలువడింది. ఈ రోజుకి తెలుగులో - మాత్రావృత్త రచనలో ఒకానొక విప్లవం సాధించి ఆ కార్యత్వాన్ని పొందిన శ్రీ శ్రీ యే - కాంపెల్ల జార్జ్‌పరాపుకి... వ్రాసిన అంకితపద్యంతో ప్రారంభమయ్యాడు. తర్వాత నిర్దిష్ట లేఖా స్వరూపమిచ్చిన ఆధునిక కవి శ్రీ తిలకే!

ఏ స్వరూపంగాని (ఫారం) అది ఎంత గొప్పదైనా-ఎన్ని కాలాలనుంచి ఉంటున్నదైనా,దానంతటదే ఉత్తమ కవిత్వం కానేరదు. అది కేవలం సైలెంటుగు మాత్రమే. అనగా వాహనం మాత్రమే. అంటే కవిత్వం మాత్రమే. నిర్దిష్టమైన సర్వలక్షణ సమన్వితమైన సుందర కవితా స్వభావం ఒక అపూర్వ స్వరూపంలో అవతరిస్తుంటే అది సమగ్రకావ్యత్వాన్ని అందుకుంటుంది. స్వభావమే (కంటెంట్) ప్రాణం వంటిది కవితకు. ప్రాణంలేని శరీరం కవచమైనట్లే-శరీరంలేని ప్రాణం దెయ్యమవుతుంది. ఈ రెండూ వాంఛితాలుకావు. నారికేళపు దాహ్యస్వరూపమంతా సడావుగానే వున్నప్పటికీ - లోపలి కొబ్బరి పూర్తిగా అయితే - అట్టి దానిని దెయ్యంతిన్న కొబ్బరికాయ అంటాం. అలాంటి దెయ్యంతిన్న కొబ్బరికాయల నిటీవల కొందరు పట్టుకుంటున్నారు. కవితాత్మసౌష్ఠవం ఎక్కడని ప్రబుద్ధులూ కష్టపడి సృష్టిస్తున్నారు. అవే మహోన్నతయ కావ్యాలని స్వంత డప్పులు మ్రోగించుకుంటున్నారు. డప్పుల మ్రోత ఎప్పుడూ కవిత్వాన్ని ప్రతిఫలించలేదు.

కవి ప్రధానంగా తన జాతి ఆలోచనలనూ అవేశాలనూ - తప్పనిసరిగా ప్రతిబింబించాలి. ప్రతిబింబించి తీరని పరిస్థితి నడేపమైన కవికి సంభవిస్తుంది కూడా: తనదేశానికీ-తనకాలానికీ - మరెవరూ సంబంధం లేని ఒకానొక ప్రాపంచిక విషయాన్ని తీసుకొని-కవితలు అల్లుతున్నప్పుడు నైతం ఈ విషయం తప్పనిసరి అవుతుంది. అతని జాతీయ తాత్త్విక దృక్కోణంమరిచే వస్తువు ఎదట తనకి గౌరవం ఏర్పడుతుంది. అందువల్లనే ఏ కవికృత కావ్యాన్నైనా అ భాషా పాఠకులు చదువుతున్నప్పుడు - అది తన మనోగతమైన అనుభూతి యే నని-అతనికి విశ్వాసం ఏర్పడుతుంది. తమకు చెప్పడం రాక అగిపోవడంతో ఏర్పడిన గొంతులోని, గురగురలేనని తమ జాతి జీవనాడుల సంస్పందన అరవళులలో పున్నదనీ- అధిక సంఖ్యాకులు భావిస్తారు. అంగీకరిస్తారు. విశ్వసిస్తారు. సుప్రసిద్ధ

(మిగతా 4 వ పేజీలో)

అమృతాంజనం వాడి
శీఘ్రంగా నివారణ పొందండి

ప్రాణానికంగా ఉండే బాధను నివారించుకోడానికి ఊరికే మందులు ఎందుకు పుచ్చుకుంటారు? నొప్పిఉన్న చోటుమీద అమృతాంజన్ రాసి అమోఘంగా శీఘ్రంగా నివారణను పొందండి. ఏ ఆపాయం లేకుండా కండరాల నొప్పులకు, తల నొప్పికి, టెణుకులకు ఇంకా కీళ్ల నొప్పులకు అమోఘంగా గుణమిచ్చే అమృతాంజన్ 10 రకాల ఔషధాలు చేరిన మందు. అమృతాంజన్ గుండెజలుబుకే కాక సాధారణ జలుబులకు కూడా మంచి మందు. కొంచెంకొంచెమే ఉపయోగించవలసి ఉంటుంది కాబట్టి ఒక సీసా మీ కుటుంబాని కంతకలిపి నెలల తరబడి వస్తుంది.

అవసరానికి ఎప్పుడూ అమృతాంజన్ ఉంచుకోండి. అమృతాంజన్ 70 ఏళ్ల ప్రసిద్ధినిపొందిన నమ్మకమైన గృహఔషధం.

అమృతాంజన్ నొప్పులు జలుబుల నివారణకు 10 రకాల ఔషధాలు చేరిన మందు.

అమృతాంజన్ లిమిటెడ్
మద్రాసు - బొంబాయి - కలకత్తా - ఢిల్లీ

గొడ్డకాపరి



—పి. యస్. ప్రభాకరరెడ్డి

"కన్నె మనసులు"లో సంధ్యారాణి రామమోహన్,

కన్నె మనసులు

ఇదివరకటికంటే అనుభవం పొందిన, బాగా మెరుగు పరచబడిన నలుగురు ముఖ్య నటీనటులవల్ల, దాలభాగం ఔట్‌డోర్ షూటింగ్ జరిపి నందువల్లఆయా సన్నివేశాలకు ఏర్పడిన సహజత్వంవల్ల ప్రాకృతికమయిన రామణీయకత్వంవల్ల 'కన్నె మనసులు' చిత్రాన్ని వన్నెపరచాయి. దానికి తగినట్లే కథకూడా సాంఘికంగా ఏర్పడియున్న "కులగోత్రాలు" "అంతస్తులు" మొదలయిన వాటిని నర్మగర్భంగానిరసిస్తున్న ధోరణిలో సాగుతుంది.

ఇలా ఘటనలను కూర్చిన కూర్పువల్ల కథ కాయిగాను వినోదప్రదాయిగాను సాగుతూంటే, ఛాయాగ్రాహకత్వం సుందర దృశ్య సముదాయిగా నడచింది. అందుకే దర్శకుడు, కథారచయిత, సంభాషణల కర్త వంటి ఉన్నతస్థాయి సాంకేతికుల స్థాయిలోనే ఛాయాగ్రాహకుడుఅభినందించదగియున్నాడు.

రెండుపాటలు గ్రామీణ యువతుల శృంగార భావాలను కమ్మగా వ్యక్తీకరిస్తు

నిర్మాణం : బాబూమూవీస్
నిర్మాత : సి. సుందరం
కథా కథనం, దర్శకత్వం : ఆదుర్తి సుబ్బారావు
కథ : ముళ్ళపూడి వెంకట్రమణ
పాటలు : దాశరథి, ఆత్రేయ, ఆరుద్ర, కొసరాజు
మాటలు : ఎన్. ఆర్. నంది
సంగీతం : కె. వి. మహాదేవన్
కళ : కోట
నృత్యం : హీరాలాల్. గోపాలకృష్ణ
ఛాయ : పి. ఎల్. రాయి
నేపథ్యగానం : ఘంటసాల. సుశీల, వెంకట్రావు. జమునారాణి, రావి కొండలరావు. రాధాకుమారి, టి. కృష్ణ
విడుదల : శ్రీవిలిస్

నటీనటులు : రామమోహన్,కృష్ణ, సంధ్యారాణి, సుకన్య. గుమ్మడి. సూర్యకాంతం, జయశ్రీ,చలపతిరావు. మల్లాది. సి హెచ్. కృష్ణమూర్తి, జూనియర్ భానుమతి మొదలగువారు.

న్నాయి, ఇలాంటి పాటల రచయితలలో శ్రీ కొసరాజుగారిది కొంచెం పైచేయిలా తోస్తున్నది. ("సుక్కలాంటి సిన్నోడు సోకులేసుకున్నాడు) శ్రీ దాశరథిగారువ్రాసిన "నిత్రంగ వున్నది ఈ చేల ఈగింది నా మనసు ఉయ్యాల" అన్న పాట కూడ ఇట్టిదే.

శ్రీ ఎన్.ఆర్. నంది సంభాషణలు ఎక్కడా నీ అనవసర వాక్యమూ లేకుండా నిండు గుండెనుండోలిన గంభీరంగా, కించిత్తు హాస్య మిశ్రితంగా పసందుగా వున్నాయి.

కథలోని ప్రతి ముఖ్య పాత్ర భిన్న స్వభావాలకు ప్రాతినిధ్యం వహిస్తుంది. ఈ స్వభావాలు ఎలాంటి సమయాలలో ప్రస్ఫుటీకరించుకొంటాయో వివరించేందుకు ఘటనలు, సన్నివేశాలను అల్లుకొనడంలో కథకుని దర్శకునికృషి తీసివేయదగినదేమీకాదు.

ఈ నెల 22 న విడుదలయిన ఈ చిత్రం 20 వ తేదీ ఉదయం విజయవాడ అలంకార్ థియేటరులో పత్రికలవారికి చూపించారు.

* * *

సూర్యుడుపడుతులుగా యింటికొస్తున్న దుర్గ (పుష్పకుమారి) శంకరం (పి. వెంకటేశ్వరరావు)లు అడవిలో దొంగలను చిక్కారు. దొంగల నాయకుడు శివయ్య (గుమ్మడి) వెంనదకన్నా దుర్గ రూపసంపదమీదనే మోజుపడ్డాడు. అడవిదొర గంగాబాయి (సూర్యకాంతం) సాయముతో తీసుకొని. దుర్గను దొంగను అప్పగించింది. ప్రమాదకరాత్తుగా నైనప్పటికీ లాంతరు తగిలి మంటి నంటిన శివయ్య కన్నులు పోవడం. దుర్గ మానిన్యం పొందకపోవడం జరిగింది. ఈ ఘటనలో శివయ్యకు పశ్చాత్తాపం కలిగింది పెనుగులాటలో పడిపోయిన దుర్గ గాజులు కొండింటిని పూజ్యవస్తువులుగా "గాజులమ్మ దేవత"గా పూజిస్తూ వుంటాడు. ఆ తర్వాత వ్యాపారంలో శివయ్య ధనిక డయ్యాడు.

దుర్గశివయ్య బారినుండి తప్పించుకొన్నదే గాని, ఆడబిడ్డ అనుమానం నుండి మాత్రం తప్పించుకోలేక పోయింది. ఆ పరిస్థితుల్లో దుర్గ ఆత్మహత్యకు పూనుకొన్నది. కాని సోములు (చలపతిరావు) అనే రజపుత్రుడు గా కాపాడబడి అతని ఆశ్రయంలో తల దాచుకొనింది. అదే సమయం కృష్ణ (సుకన్య)అక్కడే నిలకడగా పెరిగింది.

దొంగగా శివయ్యకు కలిగిన కొడుకు మోహన్(రామమోహన్) శాంతి నివేతన్ పట్టభద్రుడుగా ఇల్లు చేరాడు. కృష్ణ (సుకన్య) సుందర లావణ్యాలు, మోహన్‌లో నిగూఢమై యున్నశృంగార భావాలను వ్యక్తీకరింప జేస్తాయి.

శంకరం రెండో భార్య కూతురు. ఇంగ్లీషు చదువుతో కొంచెం చిరు బుర్రలాడే కొరకరాని కొయ్య అయిన సంధ్యారాణి (సంధ్యారాణి) కొడుకుకు చేద్దామని శివయ్య అనుకొంటాడు. కాని సంధ్య ప్రవర్తన మోహన్‌కు నచ్చలేదు.

కృష్ణమోహన్‌లు ప్రేమించుకొన్నారు. శివయ్య కూడా దీన్ని కాదనలేదు. సమ్మతించాడు, సంబరపడ్డాడు.

అంతవరకు గతపాటని దుర్గగాజులమ్మ సంబరాల సందర్భంగా "పెదబాబు"గా పిలువబడుతూన్నది. పాతకొంగ శివయ్యేనని తెలుసుకొంటుంది. దాంతో పెండ్లికి అంతరాయం ఏర్పడుతుంది.

కాని అన్నీ త్వరలో సర్దుబాటౌతాయి శివయ్య పశ్చాత్తాపం "నటన"కాదనీ, యదార్థ పుటన అనీ దుర్గకు తెలిసి వస్తుంది. కృష్ణను పెండ్లి చేసుకోవాలనుకొంటూన్న - వసుసమాచారు అయిన-గంగులు (కృష్ణ) మోహన్-కృష్ణల ప్రేమను,మోహన్ నిష్కాపట్యాన్ని గమనించి తాను తప్పుకొని వారిద్దరి వివాహాన్ని ఆమోదించాడు.

అటు సంధ్యా కుమారికి, గంగులుకు ఉభయపక్షాలవారూ వివాహంనిర్ధయిస్తారు.

* * *

మోహన్‌గా రామమోహన్, గంగులుగా కృష్ణ ఎవరి పాత్రను వారు పోటా పోటీగా నటించారు. అలాగే సుకన్య, సంధ్యారాణి.

తదితర పాత్రలను గుమ్మడి, సూర్యకాంతం, చలపతిరావు, పి.వెంకటేశ్వరరావు. మల్లాది, సి హెచ్. కృష్ణమూర్తి మొదలగువారుమాత్ర అలాగే పోషించారు. ముఖ్యంగా పుష్పకుమారి ఈసారి మంచి సహాయనటిగా గుర్తింపుకొచ్చింది. అలాగే నర్తకి జయశ్రీ.

అయితే విరహ వేదన భారమైన గీతానికి ఆలపించిన అనంతరం అంతర్ధానేశ-ఆ యింటిలో తన తెంతయినా చనువు వుంద వచ్చునాక - మోహన్‌వద్దకు కృష్ణ రావడం కొంత యిదనిపించింది

అలాగే పశ్చాత్తాప తప్తుడైయున్న శివయ్యను తిరిగి మంచిలో తప్పని చేయవలసిన అవసరం కనబడలేదు. పైగా పంచుతున్న గుడిపైనుండి అంతనేపు అతనితో ప్రసంగింపజేయడం కూడా ఇట్టిదే.

వయసూ, మనసూ వికసించి పరిపక్వం కావలసిన నవయువతులు శృంగార భావాలను ఎలా అనుభవించుకొంటారో "చాకి రేవు పాట"లో కవి శ్రీ కొసరాజు చెప్పాడు.

"పచ్చులాలకింపగా
పదము నేను పాడుతుంటే
ఓయబ్బో ఎన్ను దెప్పుడన్నాడు
నెప్పు సూడదన్నాడు"

అంతేగాదు! ఆ వల్లవపాణులకు గాజులకు మధ్యగల సంబంధంపై ప్రియు డిలా వ్యాఖ్యానం చెప్పాడని వారు మురిశారు :

"యద్దనపుడి గాజులకు
ముద్దు ముద్దు నేకులకు
ఒద్దికేమో ఉన్నదని
గుద్ది గుద్ది నెప్పాడు"

ఇలా కొసరాజు పల్లెపడుచుల కమ్మని తలంపులను గేయహారంలో కూర్చాడు.

— యశోధర

"సర్వర్ సుందరం"లో ఒకదృశ్యం

సినిమా

కళాత్మకమైన విలువలున్న చిత్రాలను ప్రజలు గుర్తించేలా చిత్ర సమీక్షకులు తోడ్పడాలి

హైద్రాబాద్ సమావేశంలో దర్శక-నిర్మాత శ్రీధర్ విజ్ఞప్తి

ఉత్తమ కళాత్మక విలువలతో ఏ విధమైన "బాక్సాఫీసు సూత్రాలు" అనుసరించకుండా రీ మధ్యనే చిత్రాలు విజయవంతమై ఉన్నతాదర్శాలుగల దర్శకులు, నిర్మాతలు ప్రోత్సహింపబడాలంటే చిత్రసమీక్షకులు అటువంటి చిత్రాలకు విస్తృతమైన సమీక్షలు వ్రాసి ప్రజల దృక్పథంలోనికి తెచ్చి, వారి అభిరుచులను పెంచాలని ప్రఖ్యాత రచయిత-దర్శక-నిర్మాత శ్రీ శ్రీధర్ అభ్యర్థించారు.

హైద్రాబాద్ ఫిలిం క్రిటిక్స్ అసోసియేషన్ వారేర్పాటు చేసిన ఇష్టాగోష్ఠిలో మాట్లాడుతూ ఆయన ప్రస్తుతము చిత్ర పరిశ్రమలో ఉన్న పరిస్థితుల దృష్ట్యా ఏ నిర్మాత గాని ఆదర్శవంతమైన చిత్రాలు మాత్రమే నిర్మించడము సాగిస్తే త్వరలోనే దివాలా తీయగల ప్రమాదమున్నదన్నారు. అందుకని చిత్రనిర్మాతగా తన మనుగడ కోసమయినా అతను మామూలు బాక్సాఫీసు చిత్రాలు మధ్య మధ్య నిర్మించాల్సి వుంటుందన్నారు.

తమ అనుభవాలను గురించి చెప్పుతూ ఆయన తాను "తేనెటీగ" చిత్రాన్ని తమిళంలో మొదటి రంగుల సాంఘిక చిత్రంగా నూటికి తొంభైపాళ్ళు ఔట్‌డోర్స్‌లో కాశ్మీరంలో చిత్రించానని "కళ్ళకోయిల" చిత్రములో వీణనే ఒక పాత్రగా కథాసంవిధానంలో ప్రవేశపెట్టానని "సుమంగళి" చిత్రములో పాత్రల మానసిక సంఘర్షణలను సున్నితంగా చూపెట్టడానికి ప్రయత్నించానని అయినా, ఈ చిత్రాలన్ని తనకు "పేరు"ను మాత్రమే సంపాదించి పెట్టాయని తెలిపారు.

ఇటువంటి చిత్రాలలోని నూతన ప్రయోగాలను కళాత్మక విలువలను పత్రికా సమీక్షలు తమ సమీక్షలలో ఎత్తిచూపి, ప్రజలలో ఆసక్తిని రేకెత్తించి వారు అధిక సంఖ్యలో ఆ చిత్రాలను చూచునట్లు,వాటిని ఆర్థికముగా కూడా విజయవంతము చేయునట్లు బాధ్యతను వహించాలని శ్రీధర్ నొక్కి చెప్పారు.

'మనసే మందిరం'

కృష్ణకాలి ఫిల్మ్స్ వారు శ్రీధర్ దర్శకత్వంలో హైద్రాబాద్‌లో నిర్మిస్తున్న తెలుగు చిత్రానికి "మనసే మందిరం" అని నామకరణంచేశారు. దీనిమాతృకను తమిళంలోను హిందీలోను రజతోత్సవం జరుపుకొన్న 'నెంజిల్ ఒరుఆలయం' 'దిల్ ఏక్ మందిర్'.

తెలుగు చిత్రంలో నాగేశ్వరరావు. సావిత్రి జగయ్య, గుమ్మడి. రేలంగి, చలం. నాగభూషణం, గిరిజ, శాంతకుమారి మొదలైనవారు నటించారు. ఈ చిత్రం షూటింగ్ జూన్ 27 న ప్రారంభమై జూలై 23 వ తేదీతో ముగిసింది.

జయా ప్రొడక్షన్స్

జయా ప్రొడక్షన్స్ వారు అద్భుత సన్నివేశాలతో గగుర్పాటు కలిగించే సంఘటనలతో ఒక మహత్తర జానపద చిత్రాన్ని నిర్మించటానికి పూనుకున్నారు.

దీనిలో కథానాయకుడుగా కాంతారావు, కథానాయికగా రాజశ్రీ నటిస్తారు. రాజనాల, మిక్కిలినేని, బాలకృష్ణ, హేమలత మున్నగువారు మిగిలిన పాత్రలను పోషిస్తారు.

కథ మాటలు శ్రీ కనకమేడల. దర్శకత్వం అమంచర్ల శేషగిరిరావు, సంగీతము : చలపతిరావు. ఛాయ : రామచంద్రరావు. కళ : సోమనాథ్. నృత్యం : కె. ఎస్. రెడ్డి.

చిత్ర పరిశ్రమలో అనేక సంవత్సరాలుగా అనేకశాఖలలో సాంకేతిక నిపుణుడుగా విశేషానుభవము సంపాదించిన యువకుడు డాక్టర్ అప్పారావు నిర్మాణ బాధ్యత వహిస్తారు.

సముద్రం నుంచి బయటపడవచ్చి నగరాలను నాశంచేసి ప్రజలను హడలెత్తించిన వింతమృగం భయంకర సాహసిక పర్యటన ప్రధానాకర్షణగా ఆకాశ్. శబస్సుం, పోల్సన్ సయంపల్లి. హబిబ్, నాజర్ ముస్సుగువారితో బల్వంతరావే దర్శకత్వాన ఇంద్రదనుష్‌వారు నిర్మించిన "గోగోలా"ను జూలై 29 న రామకృష్ణ థియేటరువారు విడుదల చేస్తున్నారు. రాయ్, ప్రాంకు సంగీత దర్శకులు.

హైదరాబాదులో మరో 2 స్టుడియోలు

ప్రముఖ దర్శకనిర్మాత శ్రీ ఎల్. వి. ప్రసాద్‌కు స్టూడియో నిర్మాణానికై రాష్ట్ర ప్రభుత్వం మంజూరుచేసిన అయిదు లక్షల రూపాయల ఋణంతోపాటు ఇప్పుడు జూబిలీ హిల్స్ ప్రాంతములో పది ఎకరాల స్థలాన్ని కేటాయించినట్లు అధికారవర్గాల ద్వారా తెలియచున్నది.

ఈ విషయంలో ఉత్తర్వులు జారీచేయబడినాయని త్వరలోనే శ్రీ ఎల్. వి. ప్రసాద్ తమ స్టూడియో నిర్మాణం ప్రారంభించగలరని తెలియచున్నది.

నిర్మాత శ్రీ అల్లారెడ్డి శంకరరెడ్డి కూడా స్వంత స్టూడియో నిర్మాణానికయి స్థలము కొనుగోలు విషయంలో ఒప్పందం కుదుర్చుకొన్నట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది. ఇరువురి అయిదు లక్షల రూపాయల వ్యయంతో వీరిద్దరు నిర్మిస్తున్న రంగుల జానపదం "రహస్యం" కోసం సదరన్ మూవీస్ స్టూడియో లీజుకు తీసుకొన్న గడువు ఆగస్టు నెలతో పూర్తవుతుండడము వలన శ్రీశంకరరెడ్డి తమ స్టూడియో నిర్మాణం త్వరలో ప్రారంభించవచ్చు.

'చిన్నమ్మ-చిట్టెమ్మ'

గోకుల్ ఆర్ట్స్ థియేటర్ ఏకాంకిక శ్రీ బోనేపూడి కృష్ణమూర్తి నిర్మించనున్న ఈ చిత్రానికి ఎస్. ఎస్. లాల్ దర్శకత్వం వహిస్తారు. కథ : జి. వి. జి., సంభాషణలు : బొల్లిముంత శివరామకృష్ణ, సంగీతం : టి.వి. రాజు, పాటలు : నారాయణరెడ్డి, రాయ : రామచంద్.

అభిభట్టాచార్య, జయమాల, బిమల్‌గుప్త, ఉల్లాస్ మున్నగువారితో ఆదర్శలోక్ వారు నిర్మించిన 'నేతాజి సుభాష్‌చంద్రబోస్' ఆగస్టు మొదటివారంలో శంకర్ పిక్చర్స్ వారి ద్వారా విడుదల కానుంది

'భక్తపోతన'లో రంగారావు వాసంతి, అంజలీదేవి

నెల్లూరులో 'నెప్టా' తృతీయ నాటకపోటీలు

నెల్లూరు ఫిలిమ్ జర్నలిస్టు అసోసియేషను (రిజిస్టర్డు) ఆధ్వర్యాన 1967 జనవరి 5 నుండి 11 వరకు రాష్ట్ర స్థాయిన నాటక, నాటిక, ఏకపాత్రాభినయ పోటీలు నెల్లూరు టౌనుహాలులో జరుపుటకు దాదాపు ఎత్తున ఏర్పాట్లు జరుగుచున్నవి. పోటీలలోని విజేతలకు సినిమా రంగంలోని ప్రముఖులపేరిట బహుమతీ ప్రదానం జరుగుతుంది.

వివరములకు: ది అబ్బయ్య, కార్యదర్శి "నెప్టా" (రిజిస్టర్డు) నాటక కళావరిషత్, 170 ఎం. పి. అగ్రహారం, నెల్లూరు

విజయనగరంలో పోటీలు

విజయనగరంలో వచ్చే నవంబరు నెలలో విజయరామ నాటక కళావరిషత్ అధ్వర్యాన ద్వితీయ నాటక, నాటికల పోటీలు జరపాలని ఈ సంఘ కార్యవర్గ సమావేశం ఇటీవల పరిషత్తు అధ్యక్షులు శ్రీ అప్పలాని అప్పన్న దొరగారి అధ్యక్షతను జరిగి తీర్మానించబడింది. ఈ పోటీలను అఖిలభారత స్థాయిలో జరుపుటకు ఏర్పాట్లు చేయాలనీ సాంస్కృతిక రంగానగల పలువురు ప్రముఖులను ఆహ్వానించి యీ నాటకోత్సవాలను జరపాలనీ ఏర్పాట్లు జరుగుతున్నాయి.

ప్రవేశక్రియలను ఆహుతేతి ఆగస్టు 15. పోటీలలో పాల్గొనే బృత్యాహిక సంస్థలు ప్రధాన కార్యదర్శి శ్రీ యస్. నారాయణరావు (రాప్పు టుటోరియల్ కాలేజి)కు వ్రాసి వీటి నిబంధనావళిని పొందవచ్చును.(వి.వి.)

ఖడ్గతిక్కన

శ్రీ కపిలా ఫిలిమ్‌వారు చరిత్రాత్మకమైన కథాంశంతో ఖడ్గతిక్కన చిత్రనిర్మాణాన్ని ఆగస్టు 15న హైదరాబాదు సారథి స్టూడియోలో ప్రారంభించనున్నారు. తిక్కన పాత్రను శ్రీ ఎ. నాగేశ్వరరావు నిర్వహిస్తారు. తిక్కన భార్య జానమ్మగా జమున, కవి తిక్కనగా జగ్గయ్య, మనుమసిద్ధిగా హరనాథ్, ఖడ్గతిక్కన ముఖ్య సలహాదారు బ్రహ్మరుద్రయ్యగా ప్రభాకరరెడ్డి తిక్కన తల్లిగా హేమలత నటిస్తారు. ఇతర ముఖ్యమైన పాత్రలకు ముగురు ప్రముఖ కళాకారులను అన్వేషిస్తున్నారు. కెమెరా : సి. నాగేశ్వరరావు. కళ : ఏ వి. సుబ్బారావు. సంగీతం:బంద్రం:స్క్రిప్టు:. ఆరుద్రలు.

సాంకేతిక నిపుణుల, కళాకారుల తయారీకి 'ఫిలిం ఇన్‌స్టిట్యూట్‌లు'

దేశంలో చలనచిత్ర నిర్మాణానికవసరమైన సాంకేతిక నిబ్బందినీ, కళాకారులను తయారు చేసేందుకే ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్ ఏర్పడిందని కేంద్ర ప్రభుత్వ రేడియో, సమాచారశాఖ మంత్రి శ్రీ రాజబహదూర్ బొంబాయిలో జూలై 17 న ఉదయం తెలియచేశారు. అయితే తరిపీదు పొందిన నిబ్బంది అవసరానికి మించి ఉండకుండా చూడాలన్నారు. చలనచిత్రకళనే నమ్ముకుని, ఆ కళకు అంకితమయిన యువజనులు. ఉద్యోగం కోసమని అక్కడా ఇక్కడా వెదకి వేసారవలసిన పరిస్థితి ఏర్పడకూడదన్నారు. శిక్షణపొందిన నిబ్బంది ఎందరవసరమౌతారో వారిని సమకూర్చడం ఎలాగ అని, ఒక పద్ధతి ప్రకారం పని జరుపవలసిన ఆగత్యం ఉన్నదన్నారు. చిత్ర పరిశ్రమకు అవసరాలేమిటో సర్వే జరిపించాలన్నారు. ఫిల్మ్ యిన్‌స్టిట్యూట్లలో శిక్షణ పొందుతున్న వారు తయారు చేసిన చలన చిత్రాలను, బొంబాయిలోని 'మెరానామందిర్' హాలులో ప్రదర్శించిన సందర్భంగా ఏర్పాటయినపత్రికా సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ రాజ్‌బహదూర్, ఇలాంటి సర్వే జరిపి, ఉన్న అవసరాలేమిటో తెలుసుకోక పోయినట్లయితే మన చిత్రరంగంచేత ఆకర్షితులైన యువజనులు, ఇబ్బంది పడవలసి రావచ్చున్నారు. ఈ పరిశ్రమకు సంబంధించిన ప్రయోజనాలతో, సహకరించి సమన్వయంతో పనిచేయాలని ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్‌లను కోరారు.

చేతివృత్తుల సాధనకు దోహదం చేసే విధంగా విప్లవాత్మకమయిన పరిణామాలు రావలసి ఉన్నది ఈ నాడు కుల, మత, భాషా విభేదాలవంటిసంకుచిత భావాలకతీతమైన మార్పు ప్రజల మైఖరిలోమన సత్వంలో రావాలి. ఇలాంటి విప్లవాత్మక పరిణామాలను సాధించడంలో, చలన చిత్రకళ, పరిశ్రమ ఎంతగానో తోడ్పడవచ్చు. ఇక్కడ ఇన్‌స్టిట్యూట్‌లో తరిపీదు పొందే వారు ఈ మహత్కార్య సాధన ధ్యేయాన్ని దృష్టిలో ఉంచుకోవాలి అన్నారాయన.

ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్‌లో డిప్లొమా కోర్సులు చేసిన విద్యార్థులు తయారు చేసిన ఆరు చిత్రాలను, ప్రత్యేక ఆహ్వానితుల సమక్షంలో ప్రదర్శించారు. కేంద్ర ప్రభుత్వ రేడియో సమాచారశాఖ ఉపమంత్రి శ్రీమతి నందిని శతపతి. సంయుక్త కార్యదర్శి శ్రీ సి. జి. సావంత్ ఉత్సవానికి హాజరైనారు.

బెక్కెట్

"రాజులతోటి సరసమా పాములతోటి సరసమా రెండూ ఒకటే"నన్న సామెత థామస్ బెక్కెట్‌పట్ల నిజమైనట్లు తోస్తుంది.

ఇంగ్లండ్ రాజుహెన్రీవద్ద సహచరుడుగా పనిచేస్తున్న థామస్‌బెక్కెట్ రాజుకు అత్యంతఆంతరంగికుడుగా మెలగుతుంటాడు. ఆరోజుల్లో పరిపాలనలో మతాధికారులకు ప్రమేయము వుంటున్నందున తనకు అనుకూలయిన వ్యక్తి మతాధికారిగా వుండాలన్న తలంపుతో రాజు థామస్ బెక్కెట్‌ను ఆ పదవిలో నియమిస్తాడు.

మతాధికారిగా నియమింపబడిన బెక్కెట్ రాజు చెప్పినట్లల్లా వినలేదు. కిటుబొమ్మగా వనిచేయలేదు. అందువల్ల రాజు కుట్ర పన్ని వర్షిలోనే మోరంగా బెక్కెట్‌ను అతని అనుచరుని దండింపంతాడు.

థామస్ బెక్కెట్‌గా రిచర్డుబర్టన్, రాజుగా పీటర్ నటించారు. ఇద్దరూ తమ పాత్రలను పోటా పోటీలు పడినట్లు నటించారు.

విజయవాడలో సినిమా వాటల పోటీ

విజయవాడ, జూలై 23

విజయవాడ ఫిలిం ఫాన్స్ అసోసియేషన్ ఈ క్రింది ప్రకటన చేస్తున్నారు :

విజయవాడ ఫిలింఫాన్స్ అసోసియేషన్ అధ్వర్యాన 1966 ఆగస్టు 7 వ తేదీన ఆదివారంనాడు విజయవాడలో తెలుగు సినిమా పాటల పోటీలు జరుగుతాయి. ఆంధ్రదేశంలోని ఏ ప్రాంతపు స్త్రీ, పురుషులైనా దీనిలో పాల్గొనవచ్చు. ప్రవేశ రుసుం రెండు రూపాయలు. వివరాలకు: "విజయవాడ ఫిలింఫాన్స్ అసోసియేషన్. లకింగ్‌పోడుపేట పోస్టు, విజయవాడ - 2 వ ప్రాయాలి.

మళ్ళ బ్రదర్స్‌వారు మన్ మోహన్ దేసాయ్ దర్శకత్వంలో సాధన, శమ్మీకపూర్ నాయికీ నాయకులుగా నిర్మించిన హిందీ చిత్రం బ్రహ్మచారి ఫిలిం వారి ద్వారా ఆగస్టు 11 న విడుదల కానున్నది.

రూకవిలువ తగ్గింపు

(శివ పేజీ తరువాయి)

బడ్డ టన్నుకు రు. 50 లు పెరుగుతుందని అన్నారు.

నాల్గవ ప్రణాళిక చివరకు తగ్గించబడిన లక్ష్యం 108 లక్షల టన్నుల ఉక్కు ఉత్పత్తి. (మొదటఅనుకున్నలక్ష్యం 160లక్షలటన్నులు) ఇప్పుడు రూకవిలువ తగ్గింపువల్ల రు. 125 కోటు అధికంగా అవుతుందని ఉక్కుమంత్రిత్వశాఖ నిపుణులు అంటున్నారు.

(సైన్సియల్ ఎక్స్‌ప్రెస్, 1966జూన్ 11)

ప్రభుత్వరంగంలో కొత్తగా నెలకొల్పే ఆరు ఎరువుల పరిశ్రమలను విదేశీ మారక ద్రవ్యం ఖర్చు రు. 53 కోట్లు . రు. 101 కోట్లనుండి రు. 153 కోటలకు పెరుగుతుంది. (ఎకనామిక్ టైమ్సు. 1966 జూన్ 30)

ప్రయివేటు కంపెనీలు దిగుమతి చేసుకొనే పెట్రోలియంలు రు. 24 కోట్లు అదనంగా విదేశీమారకం ఖర్చవుతుంది. దీనికి తోడుగా తక్కువపక్షం పెట్రోలియమ్ ఉత్పత్తులు దిగుమతి చేసుకొన్నపుడు అదనంగా రు. 26 కోట్లవుతుంది అంటే రూకవిలువ తగ్గింపు వల్ల సాలీనా రు. 50 కోట్ల రూపాయలు ఖర్చవుతుంది. (పేట్రియట్. 1966 జూన్ 6)

* ప్రభుత్వ రుణాల తాలూకు చెల్లింపులు రు. 1500 కోట్లనుండి రు. 2462½ కోట్లకు పెరుగుతుంది. (ఎకనామిక్ టైమ్సు 24-6 66)

* నాల్గవ ప్రణాళిక విదేశీ మారక ద్రవ్యం ఖర్చుతాత్కాలిక అంచనా 60శాతం పెరుగుతుందని (ఇదివరకు అంచనా రు.4000 కోట్లు)ప్రణాళికా సంఘంభావిస్తున్నట్లు పత్రికలన్నీ వ్రాశాయి.

ఎగుమతుల విషయం ఏమిటి? రూకవిలువ తగ్గింపును సమర్థించేవారు విదేశీ మార్కెట్లలో మనకు విలువలేకుండా పోయిందని అంటున్నారు. రూక విలువ తగ్గింపువల్ల కొత్తగా ఎగుమతి సుంకాలు విధించినతర్వాత కూడా, విదేశాలలో మన వస్తువుల కూడ్యమ్యకం పెంపొందించడానికి సహాయపడుతుందని అంటున్నారు, ఇది కూడా వాస్తవ విషయాల ముందు నిలబడే వాదనకాదు.

ఎగుమతి చేసేందుకు అంతగా ఏమీలేదు

1966 జూన్ 11 వ తేదీన "కామర్స్" పత్రిక ఇలా వ్రాసింది :

"దేశంలో ఎగుమతి చేయదగిన అదనపు సరుకులు తగినంతగా లేనిసమయంలో, సాంప్రదాయంగా మనదేశం ఎగుమతిచేసే దేశాల మార్కెట్లు విస్తృతపుచ్చే అవకాశం లేని సమయంలో రూక విలువ తగ్గింపబడింది."

ఆ పత్రిక ఇంకా ఇలా వ్రాసింది.

"వర్తక అవరోధాలను తొలగించడంద్వారా విదేశీయులు ప్రతిఫలం ఎలాంటిదీ కల్గించకుండానే రూపాయి మారకం విలువను కోతపెట్టడం ద్వారా భారతదేశం అత్యంత త్యాగం చేసేటట్లు, ఒత్తిడి తెచ్చారు. తాను చేసిన ఈత్యాగం నుండి పూర్తి లాభాన్ని పొందకుండా ఈ అవరోధాలు భారతదేశాన్ని అడ్డగించుతూ ఉంటే రూక విలువ తగ్గింపువల్ల లాభమేమిటి ?

"ఈస్టర్న్ ఎకనామిస్టు" (1966జూన్17) అభివృద్ధి చెందుతున్న దేశాల వర్తక నిబంధనలను సమర్థించుటలో సహాయపడటానికి "చిత్తశుద్ధితో కూడిన ఉపయోగకరమైన ప్రయత్నం" చేయలేదని, "అభివృద్ధిచెందిన దేశాలను" నిందించింది. (బతే, ఆ పత్రిక వారి పేర్లను బట్టబయలు చేయడానికి ఇష్టపడలేదు.)

"మనలాంటి దేశాలకు తమవున్నదానితోనే జీవించగల ఆర్థిక విధానాలు, కరెన్సీలు లేని అశక్తతకు కారణం—అభివృద్ధి పొందిన దేశాలు చూపే నిర్లక్ష్యవైఖరి, కూర్చుత్వమే" కారణం అని ఆ పత్రిక వ్రాసింది.

"సాంప్రదాయకంగా ఎగుమతి చేసే వస్తువులుగాక ఇతర వస్తువుల ఎగుమతిలో పెరుగుదల త్వరలో సంభవించుతుందని ఆశించరాదు" అని అది పేర్కొంటున్నది. పోతే, సాంప్రదాయకమైన ఎగుమతులుకూడా పెరగడానికి వ్యవధి తీసుకుంటుందని అది తెలియచేసింది. ఇందులో కాలానికి చాలా ప్రాముఖ్యం వుంది.

మన పరిస్థితులలో, రూపాయి విలువ తగ్గింపు తక్షణం ఎగుమతి లాభాలను కల్గించలేదు. అన్ని పరిస్థితులలోకూడా రూకవిలువ తగ్గింపు ప్రభావం కాలక్రమేణా అనుకున్న దానికంటె ముందుగానే తగ్గిపోతుందనేది నిజం.

ఆ విధంగా తక్షణ కాలంలో రూకవిలువ తగ్గింపు మన ఎగుమతులు పెరగడానికి సహాయం చేయదు. దీర్ఘకాలంలో కూడా మన ఎగుమతులకు కూడా సహాయపడదు.

మామూలు పెరుగుదల మాత్రమే

నాల్గవ ప్రణాళికా కాలంలో సాలీనా మన ఎగుమతి ఆదాయాలు సగటున రు 1100 కోట్లు ఉంటాయని, రూక విలువ తగ్గించడానికి పూర్వమే వాణిజ్య మంత్రిత్వశాఖ, ప్లానింగ్ కమిషనూ అంచనావేశాయని, "సైన్సియల్ ఎక్స్‌ప్రెస్" (1966 జూన్ 8) వ్రాసింది.

మన ఎగుమతుల స్వరూప స్వభావాలు కూడా దాదాపు ఎప్పటివలెనే ఉంటాయని కూడా ఆ పత్రిక పేర్కొంది. అంటే సాంప్రదాయక వస్తువుల ఎగుమతి 1965-66లో 73 శాతం నుండి 1970 - 71 లో 70 శాతానికి పడిపోతుందని తెలియచేసింది. టీ, జూట్ ఈ రెండే సాలీనా సగటు ఎగుమతులలో మూడవ వంతు సంపాదిస్తుంటాయి.

రూక విలువ తగ్గింపువల్ల జనాభా అత్యంత అనుకూల ప్రభావం ఈ వస్తువులన్నిటిపైనా కలగవచ్చునేమో అనే విషయాన్ని ఈ పత్రిక పరిశీలించింది. నాల్గవ ప్రణాళికకు నిర్ణయించబడిన లక్ష్యాలకంటె బహుశా ఎక్కువ కాగల ఆదాయాల గురించి అంచనా వేయడానికి ప్రయత్నించింది. చివరకు అది ఈ క్రింది నిర్ధారణకు వచ్చింది ?

"నాల్గవ ప్రణాళిక లక్ష్యంగా ఇదివరకే అనుకున్న పాటికన్నా విదేశమారకద్రవ్యం సంపాదించే మన వస్తువులు చెప్పుకోతగ్గ విధంగా ఎక్కువ లాభాలు తెస్తాయని అనుకోడానికి వీలులేదు."

1966 జూన్ 24 న "ఎకనామిక్ టైమ్స్"లో ఆర్. యస్. చార్లీని ఒక్కొక అంశాన్నే తీసుకొని పరిశీలనచేస్తూ ఈ క్రింది నిర్ణయానికి వచ్చారు.

"రూపాయి విలువ తగ్గింపు ఫలితంగా మొత్తంమీద మనం మంచి పరిస్థితులలోనే కనీసం 5 కోట్ల డాలర్లను మారక ద్రవ్యాదాయాలను (అంటే పూర్వపు మారకపుటేటు ప్రకారం రు. 270 కోట్లు సాలీనా) నష్టపోవలసివస్తుంది."

దీనికి కారణం "ధరల విషయంలో ఉన్న అననుకూలపరిస్థితి అటుంచి. భారతదేశ ఎగుమతులకు ఆటంకం కలించే అంశాలివి; దేశంలో వ్యవసాయ ఉత్పత్తిలో దాదాపు మందకొడితనం, పారిశ్రామిక ఉత్పత్తికోసం ఎగుమతి చేయదగ్గ నూతన వస్తువులను దేశంలోనే ఉపయోగించుకోడం ఎక్కువవడం, భారతదేశం సాంప్రదాయకంగా ఎగుమతి చేసే వస్తువులకు ప్రపంచంలో గిరాకీ యథాస్థితిలోనే ఉండటం మొత్తం ప్రపంచ వర్తకంలో దూది, జూట్, వస్తువుల వ్యాపారం తగ్గిపోవడం, అభివృద్ధి చెందిన దేశాలలోను, అభివృద్ధి చెందుతున్న దేశాలలోను రక్షణ వ్యాపార విధానాలు ఈ విషయాలన్నింటినీ

కష్టజీవుల పొట్ట కొట్టడానికి సన్నద్ధమవుతున్న కాంగ్రెస్

వేతనాలు స్తంభింప చేసేందుకు ఆర్థికమంత్రి సంసిద్ధత

న్యూఢిల్లీ, జూలై 22

వేతనాలు పెరగకుండా నిషేధించాలన్న సూచనను నేడు కాంగ్రెసు పార్లమెంటరీపార్టీలో కొందరు చేశారు. పార్లమెంటు అండదండలు వుంటే, ఆ పని చేయడానికి తాను వెనుకాడనని కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ శచీంద్రచౌధురీ తెలిపారు.

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సమావేశం నేడు ఆరు గంటలపాటు జరిగింది.

ఈ సమావేశంలో వర్తను ప్రారంభించిన కేంద్ర ప్లానింగ్ మంత్రి శ్రీ అశోక్ మెహతా, కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ శచీంద్ర చౌధురీ రూపాయి విలువ తగ్గింపు నిర్ణయాన్ని సమర్థించారు.

కొత్త పరపతి విధానాన్ని రిజర్వుబ్యాంకు ఇప్పుడు తయారు చేస్తున్నదని, నిర్దిష్టమైన ఎగుమతుల విధానాన్నిదానా ప్రభుత్వం త్వరలోనే ప్రకటించగలదని శ్రీ అశోకమెహతా తెలిపారు.

పార్లమెంటు సమావేశానికి ముందుగానే, దేశంలో ఆర్థిక పరిస్థితిని సమీక్షించే పత్రాన్ని సభ్యులకు అందజేస్తామని ఆర్థిక మంత్రి తెలిపారు.

వేతనాలు, ధరలు పెరుగుదలను నిషేధించాలని కొందరు సూచించారు.

వర్తను సమాధాన మిచ్చిన ఆర్థికమంత్రి శ్రీ చౌధురీ, విషయాలను సమగ్రంగా పరిశీలించిన సమ్మతం, ప్రభుత్వం కొన్నినిర్ణయాలు చేయగలదని, అవి కొద్ది కాలంలో ప్రకటింపబడగలవని తెలిపారు.

ఆదాయాలు, ధరలు, వేతనాలు, డివిడెండ్లపంటివి పెరగకుండా నిషేధించాలన్న సూచనను ఆయన ప్రస్తావించి, ప్రభుత్వం ఏ నిర్ణయం చేసినా దానికి వ్యతిరేకంగా ఒత్తిడి రాకతప్పదని, గనుక పార్లమెంటు ఈ సూచనలను బలపర్చితే వాటిని "అతి జాగ్రత్తగా" పరిశీలించడానికి తాను సిద్ధంగా వున్నానని సెలవిచ్చాను.

ప్రభుత్వం ఈ కర్తవ్యం జరపడానికి నిర్ణయించిందని ఆయన అన్నారు.

రూపాయి విలువ తగ్గింపు నిర్ణయంపై సభ్యులు తీవ్రవిమర్శలు చేస్తూనే ఆర్థికాభివృద్ధికి తీసుకోగల్గర్యల గురించి కొన్ని సూచనలు చేశారు.

పార్టీ నిర్ణయాలను అమలు జరపలేని ప్రభుత్వ చేతగాని తనంవల్ల దిగబడ్డ ఓటింపుండి బయట పడటానికి ప్రజాస్వామ్యయుతంగా ఖరాఖండీగా వ్యవహరించాలని శ్రీ కాదిల్కర్ కోరారు.

మనం పొదుపును పాటించి ఆదర్శవంతంగా పనిచేయకపోతే ప్రజలకు ప్రభుత్వంమీద నమ్మకం సడలుతుందని హెచ్చరించారు.

పార్టీల మధ్య తగవులు కారణంగా పరిపాలనా యంత్రాంగం స్తంభించే సూచనలు యిస్తుండేస్వదే కనిపిస్తున్నాయన్నారు.

ఉత్తర ప్రదేశ్‌లో పరిస్థితిని గురించి కాదిల్కర్ ప్రస్తావించి, పరిస్థితుల కనుగుణంగా పార్లమెంటరీపార్టీ వ్యవహరించాలని, పరిపాలించడం చేతగాకపోతే గద్దె దిగమని ప్రభుత్వాన్ని కోరాలని అన్నారు.

రూపాయి విలువ తగ్గింపు నిర్ణయం తెలిపిన నిర్ణయమని పేర్కొంటూ దీనివల్ల దేశార్థిక పరిస్థితి మెరగవటానికి బదులు దిగజారుతున్నదని చెప్పారు.

చైనా, పాకిస్తాన్‌లలో ఘర్షణ జరిగిన రోజులనాటి కంటె యిప్పుడు దేశార్థికవ్యవస్థ సంక్షోభంలో పడటం విచిత్రమని అన్నారు.

ధరల పెరుగుదలను అరికట్టలేక పోతున్నందుకు శ్రీ ఎ.పి.శర్మ ప్రభుత్వాన్ని విమర్శించారు. ధరల్ని అరికట్టకుండా వేతనాలపై ఆంక్షలు పెట్టడం అసమంజసం అవుతుందని శ్రీశర్మ పేర్కొన్నారు.

రూపాయి విలువ తగ్గింపు తర్వాత ఎగుమతులు పెరగలేదేమని శ్రీ రామేశ్వర్ ఠాకూర్ ప్రశ్నించారు.

రూపాయి విలువ తగ్గింపు అనివార్యం చేసిన ప్రభుత్వం

స్వతంత్రపార్టీ పార్లమెంటరీ బోర్డు విమర్శ

మద్రాసు, జూలై 23

రూపాయి విలువ తగ్గింపు అనంతరం, సరకుల వర్తనలను తీసుకోగల సమర్థత ప్రస్తుత ప్రభుత్వానికి లేదని స్వతంత్ర పార్టీ కేంద్ర పార్లమెంటరీబోర్డు నేడిక్కడ అభిప్రాయపడినట్లు తీర్మానంలో పేర్కొన్నారు.

రెండురోజులపాటు జరిగిన స్వతంత్రపార్టీ పార్లమెంటరీబోర్డు సమావేశం నేటి సాయంత్రంతో ముగిసింది.

ప్రభుత్వం అనుసరించిన ద్రవ్యోల్బణ విధానాలపరిశీలనగానూ, అధికపన్నుల విధింపు వల్ల, వనరులను మించిన పెద్ద ప్రణాళికల వల్ల రూపాయి విలువ తగ్గించవలసి వచ్చిందని ఈ తీర్మానంలో పేర్కొన్నారు. తత్ఫలితంగా దేశంలోని అన్ని వర్గాల ప్రజలు అనేక కష్టనష్టాలకు, ముఖ్యంగా అధిక ధరలకు గురికావలసి వచ్చిందని ఈ తీర్మానంలో పేర్కొన్నారు. ఈ సంక్షోభ పరిస్థితులకు పూర్తి బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని, కనుక ఈ ప్రభుత్వానికి ఇంకా ఒక్క రోజుమాత్రం అధికారంలో వుండే యోగ్యతలేదని తీర్మానంలో తెలియజేశారు.

ఈ సమావేశానికి శ్రీ యస్. జి. రంగా అధ్యక్షత వహించారు. శ్రీయుతులు రాజగోపాలాచారి, మసానీ, మంచేకర్ ప్రభృతులు హాజరయ్యారు.

ఎన్నికలు న్యాయంగానూ, స్వేచ్ఛగానూ జరిగేందుకు వీలుగా, ఎన్నికలకుముందు అధికారంనుండి వైదొలగటానికి కాంగ్రెస్ పార్టీ మొండిగా నిరాకరించటాన్ని ఈ సమావేశం తీవ్రంగా ఖండించింది.

అధికారాలను హస్తగతం చేసుకొని వున్న కేంద్రమంత్రులు, ముఖ్యమంత్రులు, ఎన్నికల ప్రయోజనాలకోసం 'స్వచ్ఛంద' పనూళ్ళపేరుతో డబ్బు పనూలు చేయటాన్ని నిషేధిస్తూ ఒక చట్టాన్ని తీసుకరావటం ఎంతైనా అవసరం అని సమావేశం స్పష్టం చేసింది. ఇలాంటి పనూళ్ళు ఒత్తిడి ద్వారాను, పదవుల బలుపు బలిని ఉపయోగించి సాగిస్తున్నారనటంలో ఎట్టి సందేహం లేదని సమావేశం ఆమోదించిన ఒక తీర్మానంలో పేర్కొన్నారు.

ఆగస్టులో అస్సాం బంద్

సంయుక్త ఆందోళన పరిషత్తు నిర్ణయం

గౌహతి, జూలై 22

ఆగస్టు నెలలో అస్సాం బంద్ జరపడానికి అఖిల అస్సాం సంయుక్త ఆందోళనపరిషత్తు నిశ్చయించింది

ఆహార కొరత, అధిక ధరలు, రూపాయి విలువ తగ్గింపునకు వ్యతిరేకంగానూ, రాష్ట్ర ప్రభుత్వ ధన్యం కంట్రోలు ఉత్తర్వులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మా బంద్ కార్యక్రమం కొనసాగింపబడుతుంది.

నేటి పరిషత్ సమావేశానికి శాసన సభ్యులు శ్రీ తారాపాలీ భట్టాచార్జీ అధ్యక్షత వహించారు.

బంద్‌కు ముందు ఆగస్టు 9 వ తేదీన రాష్ట్ర వ్యాపితంగా నిరసన ప్రదర్శనలు నిరాహార దీక్షలు, సత్యాగ్రహాలు జరుగుతాయి ఈ ఆందోళన కార్యక్రమాలన్నీ రాష్ట్రంలో డిప్యూటీ కమిషనర్ల కార్యాలయాల ముందు, సబ్‌డివిజనల్ ఆఫీసర్ల కార్యాలయాల ముందు కొనసాగుతాయి.

స్టేట్ బ్యాంక్ వాటాకు రు. 10 లక్షల డివిడెండు

కలకత్తా, జూలై 22

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కేంద్ర డైరెక్టర్లబోర్డు నేడు హైదరాబాద్‌లో సమావేశమయి వాటాకు 10 రూపాయలు డివిడెండు పంచేందుకు నిర్ణయించింది. దానివల్ల సదు మినహాయింపులకు కూడా. 1966 డిసెంబరు 31 తో అంతమయ్యే సంవత్సరానికి ఇది చెల్లింపబడుతుంది. 1966 జూన్ 30 నాటికి బ్యాంకు కాతాలో నమోదయిన వాటాదార్లకు మాత్రమే దీనిని చెల్లిస్తారు.

ఆగస్టు 9 న "బీహారు బంద్"

పాట్నా, జూలై 22

బీహారులో కాంగ్రెసుప్రభుత్వం అనుసరిస్తూన్న ప్రజావ్యతిరేక, జాతీయ వ్యతిరేక విధానాలకు నిరసనగా ఆగస్టు 9 వ తేదీన "బీహారు బంద్" అత్యంత శాంతియుతంగా జరుగుతుందని తెలుపుతూ బీహారు వామపక్షీయకులు నేడిక్కడ ఒక సంయుక్త ప్రకటన జారీచేశారు.

బీహారు ప్రజలు కాంగ్రెసు ప్రభుత్వంపట్ల తమ నిరసన భావాన్ని ఆరోజున శాంతియుతంగాను, క్రమశిక్షణతోను వ్యక్తం చేస్తారని బీహారురాష్ట్ర సోషలిస్టు పార్టీ అధ్యక్షులు శ్రీ రామానందతివారీ, రాష్ట్ర కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ఇంద్రదాస్ సిన్హా, మార్క్సిస్టు కమ్యూనిస్టు కమిటీ సహాయ కార్యదర్శి గణేశ్ శంకర్ విద్యార్థి సోషలిస్టు యూనిటీ సెంటర్ నాయకులు శ్రీ శంకర్ సింగ్‌తమ సంయుక్త ప్రకటనలో వివరించారు.

శ్రీజయప్రకాశ్ నారాయణ నాయకత్వంలో గల పాట్నా శాంతి దళ్ కూడా ఈ ఉద్యమంలో పాల్గొనడానికి అంగీకరించడాన్నిబట్టి, ఈ ఉద్యమ శాంతి స్వభావాన్ని గురించి చేతన చెప్పనవసరంలేదని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

బీహారు బంద్‌ను అణచడంకోసం పెద్ద ఎత్తున అరెస్టు జరిపే ప్రయత్నాన్ని కాంగ్రెసు పాలకులు విరమించుకోవాలని అందులో విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెసు పాలకులు కనుక దారుణమైన నిర్బంధ విధానానికి ఉపక్రమిస్తే, దానివల్ల రాగల విష పరిణామాలన్నింటికీ వారే బాధ్యత వహించవలసి వుంటుందని ఆ ప్రకటనలో హెచ్చరించారు.

కార్మిక నాయకుల సహకారానికి విల్సన్ విఫల యత్నం

వేతనాలపై ఆంక్షల విషయంలో

లండన్, జూలై 22

ధరలు, వేతనాలపై ఆంక్షల విషయంలో కార్మిక నాయకులు, పారిశ్రామిక యజమానుల సహకారాన్ని సంపాయించడానికి బ్రిటిష్ లేబర్ ప్రధాని, తన సర్వశక్తుల్ని వినియోగించి ప్రయత్నాలు చేస్తున్నారు.

35 లక్షలమంది కార్మికులకు ప్రాతినిధ్యం వహించే ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ నాయకుల్ని వప్పించడం కోసం మంత్రులు నిన్నటినుంచి సంప్రదింపులు మొదలుపెట్టారు. ప్రభుత్వ విధానాన్ని అమలుజరపమని వత్తిడి తెస్తున్నారు.

విల్సన్ ప్రయత్నాలు ఎంతవరకు జయప్రదం అవుతాయో చెప్పలేని స్థితి ఇప్పుడున్నది.

విల్సన్ నిర్ణయంవల్ల యిప్పుడున్న 2½ లక్షలమంది నిరుద్యోగులకు తోడు మరో 5 లక్షలమంది నిరుద్యోగులు తయారవుతారు. దీనివల్ల కార్మిక నాయకులు విల్సన్ వర్తను సమర్థించే సూచనలు కనుపించడం లేదు.

విల్సన్ వర్తలు ప్రధాన భరితమైనవని, ఆదరణ సాధ్యంకానివేనని వామపక్ష వారపత్రిక న్యూస్ క్రానికల్ నిన్న వ్రాసింది.

ఆర్థిక వ్యవహారాల విషయంలో పంచి ప్రఖ్యాతి వున్న "ది ఎకానమిస్ట్" నేడొక సంపాదకీయం వ్రాస్తూ వేతనాలపై ఆంక్షలు పెట్టడం సాధ్యమయినా, ధరలపై పెట్టడం సాధ్యం కాదని స్పష్టం చేసింది.

ప్రభుత్వ నిర్ణయంవల్ల ప్రజల నిజ కొనుగోలు శక్తి పెరిగి ఎక్కువ డబ్బు సాధారణ అవసరాలకు వినియోగించడం జరగుతుందనీ తద్వారా దేశ ఆర్థిక వ్యవస్థ పునాదులకే ప్రమాదం సంభవించుతుందని తెలిపింది.

కొసిగిన్‌తో కామరాజ్ భేటీ

మాస్కో, జూలై 23

కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కామరాజ్ నేడిక్కడ క్రెమ్లిన్‌భవనంలో సోవియట్ ప్రధాని కొసిగిన్‌ను కలుసుకుని ఒక గంటపాటు సమావేశం జరిపారు.

భారత - సోవియట్ సంబంధాలు, అంతర్జాతీయ వ్యవహారాలపై ఉభయుల మధ్య చర్చలు జరిగాయి.

ఈ సంభాషణలు స్నేహపూర్వకత, సామరస్య వాతావరణంలో జరిగాయి.

ఈ సమావేశానికి ముందు శ్రీ కామరాజ్ రెడ్‌స్క్వేర్‌లోని లెనిన్ మసోలియం పైపుష్పగుచ్ఛం ఉంచారు.

"భారతదేశ మహామిత్రుడు లెనిన్ చిరస్మృతికి" అన్న అక్షరాలు ఈ పుష్పగుచ్ఛం రిబ్బనుపై వ్రాయబడ్డాయి

అనంతరం శ్రీ కామరాజ్ క్రెమ్లిన్‌లోని లెనిన్ అధ్యయన మందిరాన్ని, నివసించిన గదులను సందర్శించారు. ఇవి మొత్తం కలిసి నూరు గదులు మాత్రమే.

సాయంత్రం సోవియట్ పార్లమెంటు ఉభయ సభల చైర్మన్లు ఇచ్చిన విందును శ్రీ కామరాజ్ హాజరయ్యారు.

విందు అనంతరం శ్రీ కామరాజ్ ప్రత్యేక హెలికాప్టర్‌పై కజకస్తాన్ ముఖ్య పట్టణమయినటువంటి అల్మా అటాకు వెళ్ళారు. శ్రీ కామరాజ్‌తోపాటు మద్రాసురాష్ట్ర పరిశ్రమలశాఖామంత్రి శ్రీ ఆర్. వెంకట్రామన్ ఉన్నారు.

మాస్కో మున్సిపాలిటీ సందర్శన

మాస్కో, జూలై 23

కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కామరాజ్ నిన్న ఇక్కడ మాస్కో మున్సిపాలిటీని సందర్శించి, మేయర్ ప్రామిస్లోవ్‌తో సమావేశం జరిపారు.

పదిరోజులపాటు సోవియట్‌లో పర్యటించే నిమిత్తం శ్రీ కామరాజ్ నిన్న ఇక్కడికి వచ్చిన సందర్భంలో ఆయనకుఘనస్వాగతం ఇవ్వబడింది.

అటు పిమ్మట మాస్కో మున్సిపాలిటీని సందర్శించారు.

మాస్కో నగర విద్యా, సాంస్కృతిక జీవనం గురించీ, గృహ నిర్మాణ పథకాల గురించి మున్సిపల్ ఛైర్మన్ ప్రామిస్లోవ్ శ్రీ కామరాజ్‌కు వివరించారు.

"మీ సుందర నగరాన్ని సందర్శించి, మీ ప్రజలకు సకల సౌకర్యాలను కల్పించడానికి మీరు చేస్తున్న కృషి తెలుసుకోవడం నాకు అత్యంత ఆనందదాయకంగా వుంది. మీ కృషి నన్ను ముగ్ధుణ్ణి చేసింది" అని శ్రీ కామరాజ్ విజిటర్స్ పుస్తకంలో రాశారు.

రాష్ట్ర మంత్రివర్గంలో మార్పు సంభవమా?

శాఖల మార్పేగాక ఇతర చర్యలు తీసుకునే అధికారం తనకున్నదనిముఖ్యమంత్రిప్రకటన

[విశాలాంధ్ర విలేకరి]

హైదరాబాద్, జూలై 22

నేడు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి పత్రికల వారితో మాట్లాడుతూ తనను వ్యతిరేకిస్తున్న మంత్రులు, తమ శాఖల మార్పులనేగాక అంతకన్న ఎక్కువచర్యలకే గురిగాగలరన్న బెదిరింపును వెలిబుచ్చారు.

ఢిల్లీనుంచితిరిగివచ్చిన ఆంధ్రముఖ్యమంత్రి పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, కేంద్ర మంత్రులు రాష్ట్రాలకువచ్చి, అక్కడున్న కాంగ్రెసు ప్రభుత్వాల మీదికి ప్రజల్ని ఎగతోలడం, రెచ్చగొట్టడమూ ఉచితమేనాయనే ప్రశ్నకు తాను ఢిల్లీలో లేకనెత్తి నట్టు చెప్పారు.

ప్రశ్నలకు సమాధానమిస్తూ లయన ఇల్లా అన్నారు.

"నా మంత్రివర్గం నుంచి ఎవ్వరన్నా రాజీనామా ఇవ్వవలసుంటే మా దాగు. సాధ్యమైనంత త్వరగా ఇచ్చేయ్యడం మంచిది. నాకేమీ అభ్యంతరంలేదు. అయితే ఎవ్వరూ రాజీనామా ఇవ్వాలనుకోవడంలేదని విన్నాను. ఇవ్వవలచుకొనే వారిని ఎవ్వరూ, కాంగ్రెసు అగ్రనాయకత్వంతో సహా కాదనరు.

ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల కమిటీకి ఎన్నికలు స్వేచ్ఛ, న్యాయయుతమయిన ఎన్నికలు జరగవనేభయం వ్యతిరేక వర్గానికి వున్నట్లు వింటున్నాను. అటువంటి భయం అక్కర్లేదు. ప్రదేశ్ కాంగ్రెసు కొనసనస్యుల్ని, పత్రికల వారిని ప్రదేశ్ కాంగ్రెసు ప్రతినిధుల్ని ఎన్నికల సమయంలో పరిశీలనకు నియమిస్తాం. అయితే ఎన్నికలు మాత్రం రహస్య బేలట్ ద్వారా జరుగుతాయి. ఇటువంటి అనుమానాలు వెలిబుచ్చే వెప్పుడో ప్రజలకు తెలుసు.

"ఇంకా ఐక్యత, ఏకగ్రీవతా సాధ్యమే నంటూ వెలిబుచ్చే ఆశల్ని గురించి మనం అడ్డే పట్టించుకోనక్కర్లేదు. వ్యతిరేక ముఠావాదులకు లోబ అహంకారం తమషాగా వుంది. ఒక్క పెద్దమనిషి కూడా లేకున్న మాట ఆంధ్ర ప్రదేశ్‌కే అవమానకరం. ఎన్నికలు జరిగాక ఎన్నుకోబడిన వారు తప్ప మిగతా అందరూ పెద్దవాళ్ళేనని దాని అర్థం. కాంగ్రెసువంటి ప్రజాతంత్ర సంస్థలో ఎన్నికలంటే భయపడ వలసిన పనిలేదు. ఎన్నికలు జరిగితే కాంగ్రెస్ భవిష్యత్తుకు నష్టం కలగదు.

ఇటీవలనే బొంబాయిలో కేంద్ర ఎన్నికల కమిటీకి ఎన్నికలు జరిగాయి. కొద్ది రోజుల క్రితమే ఆంధ్రప్రదేశ్, మైసూర్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీలకు ఎన్నికలు జరిగాయి. అందుచేత ఎన్నికలలో ప్రమాదం ఏమాత్రం లేదు."

తనకు వ్యతిరేకంగా జరుగుతున్న ప్రచారాన్ని గురించి మాట్లాడుతూ ఆయన మరల ఈ విధంగా అన్నారు:

"కొందరు మంత్రులు నాకూ, నా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నారు. దానిని గమనిస్తూనే వున్నాను. మంత్రి వర్గశాఖల మార్పేగాక మరేమన్నా వర్తలవసరమైతే తీసుకొనే అధికారం ముఖ్య మంత్రికి వుంది."

మంత్రివర్గంలో క్రమశిక్షణ నెలకొల్పేందుకు తీసుకోదలచిన చర్యలలో శాఖల మార్పు మొట్టమొదటిదా అన్న ప్రశ్నకు శ్రీ బ్రహ్మానందరెడ్డి సమాధానం ఇవ్వలేదు. తర్వాత ఇల్లా అన్నారు:

"ముఖ్యమంత్రితో అభిప్రాయం కలవని వారు రాజీనామాయిచ్చేయడం మర్యాదగా వుంటుంది."

మరోప్రశ్నకు సమాధానమిస్తూ ఆంధ్రప్రదేశ్ ఎన్నికల కమిటీలో ఛాళీగా వున్న స్థానానికి వచ్చేనెలలో ఎన్నికలు జరుగుతాయనీ, దేదీ తర్వాత ప్రకటించబడుతుందనీ ముఖ్యమంత్రి అన్నారు.

నాగార్జునసాగర్‌వద్ద ఎలక్ట్రిక్, మెన్న ఇన్నుమ్, నల్గొండ ఇన్‌స్పెక్టర్స్ 6 వేల రూపాయల దొంగ మందులను స్వాధీనం చేసుకున్నారు.

విశాఖపట్నంలో రేపు కార్మికులచే బ్రహ్మాండమైన ప్రదర్శన

వేతనాలు 25 శాతం పెంచాలని డిమాండ్

విశాఖపట్నం, జూలై 22

మొన్న సాయంత్రము యిక్కడ పోర్టు ట్రస్టు హైమాస్ కార్యాలయం ఎదుట పార్లమెంటు సభ్యులు శ్రీ యం. వి. భద్రం నాయకత్వాన రేపు కార్మికులు పోనసును వేతనాలలో 25 శాతం పెంపుదలను డిమాండుచేస్తూ బ్రహ్మాండమైన ప్రదర్శన జరిపారు.

దేశవ్యాప్తంగా కోర్కెల దినోత్సవాన్ని జరపవలసిందిగా అఖిలభారత వాటర్‌ఫ్రంటు కార్మికుల ఫెడరేషన్ యిచ్చిన పిలుపు ననుసరించి ఈ ప్రదర్శన జరిగింది.

దేశరక్షణ నిబంధనలను అత్యవసర పరిస్థితిని రద్దు చేయాలని, ట్యూషన్‌ఫీజును తిరిగి యివ్వాలని, వాటర్‌ఫ్రంటు ఫెడరేషన్‌ను గుర్తించాలని, విశాఖపట్టణం, గోవా, కొచ్చిన్, మద్రాసు రేవులలో ఫెడరేషన్ అభ్యర్థులకు పోర్టుట్రస్టు సభ్యత్వం యివ్వాలని రేవు కార్మికులు కోరుచున్నారు.

వియత్నాం ప్రజాపోరాటానికి సంఘీభావం

వియత్నాంలో అమెరికా సామ్రాజ్యవాదులు సాగిస్తున్న యుద్ధ విస్తరణను హైఫాంగ్, హనోయ్ నగరాలపై అమెరికా బాంబువాహనాలను ఖండిస్తూ ప్రదర్శనకు ముందు జరిగిన సర్వసభ్య సమావేశంలో తీర్మానించారు.

ఉత్తర వియత్నాంపై సాగిస్తున్న బాంబు దాడులను నిలుపుదల చేయాలని, అమెరికా సామ్రాజ్యవాదులు ఆసియా గడ్డనుంచి వైదొలగాలని ఆ తీర్మానంలో పేర్కొంటూ వియత్నాం ప్రజా పోరాటానికి తమ సంఘీభావాన్ని వ్యక్తం చేశారు.

సమ్మె జేస్తున్న మావర్ల సిమెంటు కంపెనీ కార్మికులకు తమ సంఘీభావాన్ని వ్యక్తంజేస్తూ, సమ్మె నిలికి రు 25 లను పుంజూరు చేశారు.

ఉత్తరప్రదేశ్ ఉద్యమం

(1వ పేజీ తరువాయి)

ప్రదేశ్ నెరుదరీ ఉపాధ్యాయుల సమాన్య కార్యవర్గం ఆదివారంనాడు లక్నోలో సమావేశమవుతుందని ఆయన అన్నారు.

అకౌంటెంటు జనరల్ కార్యాలయ ఉద్యోగుల నిరశన దీక్ష

రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల సమ్మెకు సానుభూతిగా, అలహాబాద్‌లోవున్న అకౌంటెంటు జనరల్ కార్యాలయ ఉద్యోగులు రేపు నిరాహారదీక్ష పాటించడానికి నిశ్చయించారు.

లక్నోలో సచివాలయ ఉద్యోగులపై పోలీసులుజరిపిన లాఠీచార్జికి నిరసనగా, రేపు నిరాహారదీక్ష జరపనని, అలహాబాదులోని యితర కేంద్ర ప్రభుత్వోద్యోగులకు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల సంస్థల స్థానిక సమన్వయీకరణ సంఘం నేడు నిజ్ఞప్తి చేసింది.

రాష్ట్రప్రభుత్వోద్యోగుల సమ్మెకు సానుభూతిగా లక్నో, ఆగ్రా మున్సిపల్ కార్పొరేషన్ ఉద్యోగులుకూడా నేడు సమ్మె చేశారు.

ఆగ్రాలో రెండు ఆస్పత్రులల్ సమ్మె జరుగుతున్నది. ఇతర వైద్య, ఆరోగ్యశాఖ కార్యాలయాలలో హాజరు పూర్తిగా పడిపోయింది.

ఉత్తరప్రదేశ్ బ్యాంకు ఉద్యోగుల సమ్మెకుమద్దతునిచ్చిన లక్నోశాఖ ఉద్యోగులు, రెండుగంటలపాటు, లాంచన సమ్మె జరిపారు.

అలహాబాద్, ఆగ్రా, బరేల్లీ, నైనిటాల్, మథుర, ఆలిఘర్ తదితర ప్రాంతంలో సమ్మె పూర్తిగా జరుగుతున్నది.

ప్రభుత్వ బస్సులు బంద్

రాష్ట్రంలోని అనేక ప్రాంతాలలో ప్రభుత్వ బస్సులు నిలిపివేయబడినాయి. బస్సులు నిలిపి వేయబడిన కారణంగా, బదరీనాథ్ నుండి కేదార్‌నాథ్ వరకు పోయే యాత్రికులు చేరుకుంటి అగిపోయారు.

దేశవ్యాపిత సమ్మె తప్పదని హెచ్చరిక

లక్నో, జూలై 23

ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం సమ్మె చేస్తున్న ఉద్యోగులపై దమనకాండను విరమించి, వారి సమస్యల పరిష్కారానికి ముందుకు రాకపోతే వారికి అండగా దేశంలో 40 లక్షలమంది ప్రభుత్వోద్యోగులు దేశవ్యాపిత సమ్మె జరపగలరని అఖిలభారత రాష్ట్రప్రభుత్వోద్యోగుల ఫెడరేషన్ కార్యదర్శులు శ్రీ యుతులు రణపీరధిల్లాన్, జోగేశ్వర్‌గోపీ ఒక సంయుక్త ప్రకటన చేశారు.

Life Insurance Corporation of India

(Established by tle Life Insurance Corporation Act 1956.)
Hyderabad Divisional Office.

Notice having been given of the loss of Policy Numbered 12649643 on the Life of Sri Masani Papanna, Clerk, Divisional Engineers Office Telegrapls Kurnool issud by H.I.C. of India, Hyderabad Divisional office Duplicate Policy will be Issud unless Obrlction is lodged with us within One Month from this date.

Hyderabed. (Sd.) B. RAMU,
24—7—66. Divisional Manager

చీరాలలో -ఆపరేటివు స్పిన్నింగ్ మిల్స్ లిమిటెడ్. చీరాల

కావలెను

మా మిల్లులో స్పిన్నింగుకిప్పాయిమెంటులో నైపుణ్యం పని చేయుటకు అనుభవముగల అభ్యర్థులనుండి దరఖాస్తులుకోరబడుచున్నవి. ఇంటర్వ్యూకు పిలువబడిన అభ్యర్థులు ప్రయాణ ఖర్చులను వారే స్వయముగా భరించవలెను. నెల్లు కాదిన అభ్యర్థుల అర్హతనుబట్టి జీతము నిర్ణయించబడును. ఆగస్టు 1 వ తేదీలోపల దరఖాస్తులు పై అడ్రసుకు చేరవలెను.

మేనేజింగు డైరెక్టరు.

విజయవాడ మున్సిపాలిటీ

టెండరు నోటీసు

ఈ క్రింది 4 వెహికల్స్ స్క్రేపుపార్టులతో సహా రిపేరు చేయుటకు సీలువేసిన టెండర్లు నిర్ణీతఫారములో 2-8-66 సాయంత్రం 3 గంటల వరకు కార్పొరేటరీగారికి తీసుకొనబడును. తీసుకోబడిన టెండర్లు అదేరోజు సాయంత్రం 4 గంటలకు తెరవబడును. టెండరుఫారాలు ఒక్కొక్క వెహికిల్‌కు రు. 2/- కట్టి 1-8-66 సాయంత్రం 3 గంటలకుగాని అరోపునాని పొందవచ్చును. ఏకారణము తెలుపకనే ఏదీకాని టెండరునుగాని అన్ని టెండర్లనుగాని ఆమోదించుటకే నిరాకరించు అధికారము కౌన్సిలుకు వున్నది. టెండర్లు పెట్టుకొనువారు వెహికిల్సును లైట్స్టేషనరీగ్యారేజులో నున్న సెంట్రల్ డిపోలో పరిశీలించు కొనవచ్చును.

A. P. K. 5963,
A. P. K. 6839,
A. P. K. 5844,
A. P. K. 5047

(సం.) బి. రమేష్‌బాబు,
కార్యదర్శి.

మాచర్ల సిమెంటు వివాదంలో ప్రభుత్వ జోక్యం అవసరం

నాగార్జునసాగర్ నిర్మాణానికి నష్టకరమైన రామకృష్ణ సిమెంట్స్ మేనేజిమెంటు మొండివైఖరిపై శ్రీ వై. వి. కె. నిశితవిమర్శ

[విశాలాంధ్ర విలేకరి]

హైదరాబాద్, జూలై 22

మాచర్ల సిమెంటు ఫ్యాక్టరీ యజమానుల మొండివైఖరి కారణంగా నాగార్జునసాగర్ నిర్మాణానికి అనేక విధాల నష్టం జరుగుతున్నదని విమర్శిస్తూ రాష్ట్ర రైతు సంఘ ప్రధాన కార్యదర్శి, శాసన మండలి సభ్యులు శ్రీ వై. వి. కృష్ణారావుగారు నేడొక ప్రకటన చేశారు.

మాచర్ల సిమెంటు ఫ్యాక్టరీ కార్మికుల న్యాయమైనవి. సమంజసమైనవి. అనేక సిమెంటు ఫ్యాక్టరీల వారు అమలు జరుపుతున్న వేతన నిర్ణయ సంఘం నిర్ణయాలను అమలు జరపాలని కాంట్రాక్టు కార్మికులను పర్మినెంటు చేయాలని కాంట్రాక్టు పద్ధతి రద్దుకావాలని యీ కార్మికులు కోరుతున్నారు.

ఈ న్యాయమైన కోర్కెలను మొండిగా నిరాకరిస్తున్న మాచర్ల సిమెంటు ఫ్యాక్టరీ యజమానులు గత 40 రోజులుగా సాగిస్తున్న సమ్మెకు కారులని శ్రీ వై. వి. కృష్ణారావు తన ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ సమ్మెవల్ల నాగార్జునసాగర్ నిర్మాణానికి అనేక విధాల నష్టం వాటిల్లుతున్నది. సాగర్ నిర్మాణం సాఫీగా సాగడానికి రోజుకు కనీసం 700 టన్నుల సిమెంటు అవసరం. కాని, ఈ సమ్మె కారణంగా సిమెంటు సరఫరా పూర్తిగా జరగటంలేదు.

మంచిర్యాల కృష్ణా సిమెంట్స్ నుంచి, పాండ్యం సిమెంట్స్ నుంచి ప్రభుత్వం రోజూ 400 టన్నుల సిమెంటును హైదరాబాదు తెప్పించుచున్నది. దీనికి అదనంగా రోజు కి 25 వేల రూపాయలను ప్రభుత్వం ఇచ్చి చేయవలసి వస్తున్నది. పరిణామంగా ప్రాజెక్టు నిర్మాణ వ్యయం పెరిగిపోతుంది.

నాగార్జునసాగర్ ప్రాజెక్టుకున్న జాతీయ ప్రాధాన్యం దృష్ట్యాను, మాచెర్ల సిమెంటు కార్మికులన్యాయమైనకోర్కెల దృష్ట్యాను ప్రభుత్వం వెంటనే ఈ వివాదంలో జోక్యం కల్పించుకొని, దీనిని పరిష్కరించాలని శ్రీ వై. వి. కృష్ణారావు తన ప్రకటనలో డిమాండ్ చేశారు.

జనసంఘ్ దేశవ్యాపిత ఆందోళన

విజయవాడ, జూలై 23

భారతప్రభుత్వం అనుసరిస్తున్న ప్రస్తుత లర్థిక విధానాలు వ్యతిరేకంగా జనసంఘ్ దేశ వ్యాపిత పుష్పమాన్ని నిర్వహించడానికి నిర్ణయించిందని భారతీయ జనసంఘ్ ప్రధానకార్యదర్శి పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ నేడిక్కడ చెప్పారు.

శ్రీ ఉపాధ్యాయ పత్రికలవారితో ప్రసంగిస్తూ, వచ్చే నెలలో వారంలో కనీసం లక్ష మంగిసభలు జరపాలని ఆగస్టు 25 న అన్నిజిల్లాకేంద్రాలలో పెద్దపెద్ద ప్రదర్శనలు జరపాలని నిర్ణయించామని ఆయన అన్నారు.

అప్పటికి ప్రభుత్వ విధానాలలో మార్పు గోచరించకపోతే, శాంతియుత పద్ధతుల ద్వారా ప్రదర్శనలు జరిపి, సామూహిక అరెస్టులకయినా సిద్ధంగా వుండవలసిందిగా వెస్టుండర్ మీటింగు వారంలో పిలుపు ఇవ్వగలమని ఆయన అన్నార

ESTD: 1956 PHONE: 727

విజయా ఇంజనీరింగ్ కాలేజి

స్టేషన్ రోడ్డు - గుంటూరు 1

COURSES OFFERED

1. A. M. I. E. { 1. Student Ship 2. Section A 3. Section B

2. L. C. E., L. M. E., L. E. E.,

3. ఓవర్‌సీర్సు - డ్రాప్స్‌మన్ కోర్సులు

2వ సెక్షన్‌కు 1-8-56 వరకు అప్లికేషన్‌లు తీసుకొనబడును

Note; ఉద్యోగములు గ్యారంటీ

వివరములకు: రూ. 1/- ప్రిన్సిపాల్

రేడియో

సోమవారం — జూలై 25

శక 1888 ★ శ్రావణ 3

విజయవాడ

357.1 మీ. (840 కిలోసై.)

ఉదయం: 6.00 వందేమాతరం, శుభోదయం, ప్రసారవిశేషాలు; 6.10 భక్తిరంజని; 6.40 అం. వా; 6.45 సూక్తిముక్తావళి; 6.50 వాద్యగోష్ఠి; 7.00 తె. వా; 7.15 హైద్రాబాద్ వచ; 7.45 సంగీత శిక్షణ - జూనియర్లకు; 8.00 అం. వా; 8.15 హిం. వా; 8.30 హై. వచ. 9.00 సమాప్తి.

మధ్యాహ్నం: 11.45 హై. రిలే; 12.05 వాద్య సంగీతం; 12.15 దేశభక్తి గేయం; 12.30 కార్మికులకు; 1.00 గోలు వాద్యం; 1.30 అం. వా; 1.40 హిం. వా; 1.50 తె. వా; 2.00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.30 స్థానిక ప్రకటనలు; 5.35 లలిత సంగీతం - పద్యపఠనం; 6.00 అం.వా; 6.05 వాద్యబృందం; 6.15 ప్రాం. వా; 6.25 ప్రస్తుతాంశం; 6.30 వందేమాతరం; 7.00 తె. వా; 7.15 దీక్ష; 7.25 ముఖ్యప్రకటనలు; 7.30 హైద్రాబాద్‌వచ; 7.45 లలిత సంగీతం; 8.00 విశ్వవిద్యాలయాలకు; 8.30 ఈ వారంలో అటల సమీక్ష; 8.55 విరామ సంగీతం; 8.55 ఈ రోజు పార్లమెంటులో; 9.00 అం.వా; 9.15 విమర్శనలు; 9.20 విరామ సంగీతం; 9.30 హై. రిలే; 9.45 స్వర తరంగిణి; 10.30 అం. వా; 11.05 జన గణ మన - ప్రసార సమాప్తి.

హైద్రాబాద్ - (ఎ)

405.4 మీ. (740 కిలోసై.)

ఉదయం: 6.00 వందేమాతరం, కార్యక్రమ వివరణ; 6.10 భక్తిరంజని; 6.40 అం. వా; 6.45 సూక్తిముక్తావళి; 6.50 వాద్యగోష్ఠి; 7.00 తె. వా; 7.15 నందుల శ్రీరామమూర్తి; 7.45 తుమ్రీ; 8.00 అం. వా; 8.15 హిం. వా; 8.30 ఖయాల్; 9.00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11.45 ఉన్నత పాఠశాలలకు; 12.05 ప్రసార సమాప్తి.

12.30 కార్మికులకు; 1.00 హిందీలో కార్యక్రమం; 1.30 అం. వా; 1.40 చిత్ర పటాలు; 1.50 తె. వా; 2.00 వాతావరణ సూచన; 2.10 ఉ. వా; 2.20 మరాఠీ పాటలు; 2.30 ఉన్నత పాఠశాలలకు; 2.50 సమాప్తి.

సాయంత్రం: 5.30 స్థానిక ప్రకటనలు; 5.35 లలిత సంగీతం; 5.50 పద్యపఠనము; 6.00 అం. వా; 6.05 ప్రాం. వా - ఉర్దూ; (హైద్రాబాద్, కడపలు మాత్రమే) 6.15 ప్రాం. వా; 6.25 ప్రస్తుతాంశం; 6.30 వ్యావసాయిక విషయాలు; 7.00 తె. వా; 7.15 దీక్ష; 7.25 ముఖ్య ప్రకటనలు; 7.30 విరామ తరంగిణి - గోష్ఠి; 7.45 చిత్రసీమ; 8.00 వి. రిలే; 8.30 అటల సమీక్ష; 8.40 చిత్రసీమ; 9.00 అం. వా; 8.15 ఉ. వా; 9.30 జానపద గేయాలు; 9.45 వి. వచ; 10.30 అం. వా; 10.35 వాతావరణ సూచన - జన గణ మన.ప్రసార సమాప్తి.

హైద్రాబాద్ - (బి)

కడప

333.3 మీ. (900 కిలోసై.)

సాయంత్రం 5.30 నుండి రా॥ 10.35 వరకు శనివారములు మాత్రము (సా॥ 5.30 నుండి రాత్రి 11.05 వరకు)

విశాఖపట్నం

322.6 మీ. (930 కిలోసై.)

సా॥ 5.30 నుండి రా॥ 9.30 వరకు

39.42 మీ. (3955 కిలోసై.)

[హైద్రాబాద్ మాత్రమే]

ఉదయం: 6.30 హై.ఎ.వచ; 7.45 సమాప్తి.

41.02 మీ (6120 కిలోసై.)

8.00 హై.ఎ వచ 8.30 పాతాల సావిత్రి దేవి; 9.00 ప్రసార సమాప్తి.

42.02 మీ. (7140 కిలోసై.)

[హైద్రాబాద్ మాత్రమే]

మధ్యాహ్నం: 11.45 హై. ఎ. వచ; 12.05 ప్రసార సమాప్తి.

12.30 హై. ఎ. వచ; 1.00 నందుల శ్రీరామమూర్తి; 1.30 హై. ఎ. వచ; 2.10 వాద్యసంగీతం; 2.20 హై. ఎ. వచ; 2.50 ప్రసార సమాప్తి.

60.12 మీ. (4990 కిలోసై.)

సాయంత్రం: 5.30 హై. ఎ. వచ; 7.00 తె.వా; 7.15 హై. ఎ. వచ; 9.15 విమర్శనం; 9.20 విరామసంగీతం; 9.30 హై. ఎ. వచ; 10.35 వాతావరణసూచన - జన గణ మన - ప్రసార సమాప్తి.

మద్రాసు - (బి)

211.3 మీ. (1420 కిలోసై)

ఉదయం: 6.00 వందేమాతరం, మంగళ గానం; 7.00 తె.వా;(193.5మీటర్లపైగూడా;) 7.15 ఇతైక్కోలం; 7.30 సంగీతామృతం; 8.00 అం. వా; 8.15 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నము: 11.55 ప్రాంతీయ శెయిదిగళ్; 1.00 పాశ్చాత్య సంగీతం; 1.30 అం. వా; 1.40 హిం. వా; 1.50 తె. వా. 2.00 ప్రసార సమాప్తి.

(5.30నుండి6.40వరకు 60.98 మీ.పైగూడ)

సాయంత్రం: 5.30 పాశ్చాత్య సంగీతం; 6.00 అం.వా; 6.05 ప్రాంతీయ శెయిదిగళ్, (193.5 మీటర్లపైగూడా) 6.20 వాతావరణ సూచన, స్థానికప్రకటనలు; 6.40 చిదంబరం ఎస్. కృష్ణమూర్తి; 7.00 తె. వా; 7.15 చిత్రగానం; 7.30 గీతమాలిక; 8.0 ఆంగ్లం; 8.15 వాద్య సంగీతం; 8.30 అటల సమీక్ష; 8.45 విరామ సంగీతము; 8.55 ఈ రోజు పార్లమెంటులో; 9.00 అం. వా; 9.15 విమర్శనలు; 9.20 విరామ సంగీతం; 9.30 ఆంధ్రదేశపు జానపద గేయాలు; 9.45 రేడియో నాటక గీతాలు; 10.00 భక్తిరంజని; 10.30 అం.వా; 10.35 వాతావరణసూచన జన గణ మన - ప్రసార సమాప్తి.

కాకినాడ పట్టణ యువజన స్వర్ణకార సంఘం

కాకినాడ, జూలై 20

జూలై 17 వ తారీఖున శ్రీ గోపాల పురపు సత్యనారాయణగారి షాపులో స్వర్ణ వృత్తిని అవలంబిస్తున్న యువజనులు సమావేశమై కాకినాడ పట్టణ యువజన స్వర్ణకార సంఘమును నిశ్చయించుకొన్నారు. దీనికి శ్రీ అసుపోజు సత్యనారాయణమూర్తిగారు అధ్యక్షులు.

స్వర్ణకార వృత్తిని కొనసాగిస్తున్న యువజనుల లాభమును ప్రజల కాపాడగా హామను పెంపొందించుటకు, పట్టణ స్వర్ణకార సమ్మేళన్ యిచ్చు కార్యక్రమములను అందుకొని అమలుపరచుటకు ఏకగ్రీవముగా తీర్మానింపబడినది. (వి. వి.)

త్వరలో

40 సం॥ క్రితమే తెలుగువారి హృదయాలలో చిరస్థాయిగా నిలచిపోయిన

పల్లెటూరి పిల్లవాడు

దేవానంద్, వహీదా నటించిన

పెళ్ళి

శ్రీముక్తా రిలీజ్.

విజయవాడ

నవరంగ్ & లీలామహల్

మీరు స్నేహితులు, బంధువులు వున్నారా?

అయితే మీరు ఒక్క రు. 3/- లకు ఎవర్ సిల్వర్‌పాత్రలు, అలారం క్లాక్, పెరిలిన్ వర్క్ క్లాత్ తప్పక పొందగలరు.

ఒక్క రు. 5/- లకు రేడియో, చేతి గడియారం, టేబిలు ఫాన్, గోడ గడియారం, వీటిలో ఏదో ఒకటి పొందగలుగుతారు.

వివరాలకు వ్రాయండి. లేదా రు. 3/- లు గానీ రు. 5/- లు కాని మనియార్డరు చేయండి.

బాలాజీ ట్రేడ్ లింక్స్, (గవర్నమెంటు రిజిష్టరు)

వెంకటగిరి టౌన్ (పోస్టు) నెల్లూరు జిల్లా (ఆ.ప్ర.)



విశాలాంధ్ర విక్రయ సమితి తరపున ప్రింటర్, పబ్లిషర్ శ్రీ కృష్ణ రాజగోపాలరావు, స్వరాజ్య ప్రెస్ ప్రింటర్స్ - విజయవాడ-1. ప్రధాన సంపాదకుడు పటుకూడ బసవపున్నయ్య